www.peoplesnews.in

# హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 179 బుధవారం, మార్చి 25, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని బిఆర్ఎస్

ఏం తప్పు చేశామని అంతలా విమర్శలు
విద్యార్థులకు అల్పాహారం ఇవ్వడం తప్పా
మహిళలను కోటీశ్రులను చేయాలనుకోవడం తప్పా
బీమా పథకంలో ఆదుకోవాలనుకోవడం సరికాదా
బడ్జెట్ ప్రతులు చించి ఎందుకు పారిపోయారు
గతంలో అసెంబ్లీలో మాట్లాడే పరిస్థితి ఉండేదా
బడ్జెట్‌పై చర్చకు సమాధానంలో బిఆర్ఎస్‌పై భట్టి చురకలు



**హైదరాబాద్,మార్చి 24 :** బడ్జెట్‌లో మేం ఏం తప్పు చేశామని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఇవ్వడాన్ని కూడా ఓర్వలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించడం నేరమా అని నిలదీశారు. కుటుంబంలో పెద్ద మరణిస్తే.. ఆ కుటుంబ పరిస్థితి తలకిందులైపోతుంది. అలాంటి కుటుంబాలకు ఆర్థిక సమస్యలు ఉండకూడదని బీమా కల్పించాం. సంక్షేమ పథకాల గురించి చెబుతుంటే.. వినడానికి బీఆర్ఎస్‌కు సమయం లేదా? క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కావాలని ఉద్యోగులు పదేళ్ల నుంచి అడుగుతూనే ఉన్నారు. గతంలో వారు మాట్లాడేందుకు కూడా భయపడే పరిస్థితి కల్పించారు. గతంలో నేను ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మాట్లాడేందుకు అవకాశం మిగతా2లో...



## జీవన్‌రెడ్డితో ఫలించని పిసిసి చీఫ్ దౌత్యం

పార్టీ వీడొద్దని కోరిన మహేశ్ గౌడ్
నిర్ణయం ఎవరి చేతుల్లోనూ లేదన్న జీవన్ రెడ్డి
తనను పార్టీలో కావాలనే దూరం పెట్టారన్న ఆవేదన
నేడు పార్టీ కార్యకర్తలతో భేటీకి పిలుపు

**జగిత్యాల,మార్చి 24 :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయ ఉద్దండుడు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ అధిష్ఠానంపై తిరుగుబాటు జెండా ఎగురవేసిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యే సంజయ్ కుమా ర్‌ను పార్టీలోకి చేర్చుకోవడం, ఆ తర్వాత జిల్లాలో తనకు ప్రాధా న్యత తగ్గడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 25న పార్టీకి రాజీనామా చేస్తానని మిగతా2లో...



## సీఎం చంద్రబాబుతో సంజయ్ దత్ భేటీ

- అమరావతిలో ఫిలిం సిటీ వ్యవహారాలపై చర్చ

**అమరావతి, 24 :** అమరా వతిలో త్వరలోనే ఏపీలో భారీ సినీ స్టూడి యోలు లేదా అంతర్జాతీయ స్థాయి ఫిలిం సిటీ నిర్మా ణంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం కనిపి స్తోంది. మంగళవారం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సంజయ్ దత్ బృందం నేరుగా వెలగపూడిలోని సచివాలయానికి వెళ్లి ముఖ్యమంత్రిని కలిశారు. గత ఫిబ్రవరిలో ముంబై వేదికగా మంత్రి లోకేశ్‌తో జరిగిన చర్చల కొనసాగింపుగానే ఈ పర్యటన సాగుతున్నట్లు తెలుస్తోంది. సంజయ్ దత్‌తో పాటు బాలీవుడ్‌కు చెందిన ముగ్గురు కీలక ప్రముఖులు మిగతా2లో...

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు


- ప్రధాని మోడీకి ట్రంప్ ఫోన్




2లో

## మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

క్రిష్టియానిటిలో కుల వ్యవస్థ లేదు
క్రిష్టియన్ మతం స్వీకరిస్తే ఎస్సీ,ఎస్టీ హక్కులు ఉండవు
హిందువుల,సిక్కు, బౌద్ధ మత్‌స్థులకే కుల హక్కులు
ఎపి హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ,మార్చి 24 :** మతమార్పిడికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మతం మారిన ఎస్సీలకు ఆ హోదా ఉండదని స్పష్టం చేసింది. క్రిష్టియన్‌లోకి మారిన వారికి ఎస్సీ కింద లభించే వెసలుబాటు ఉండదని తేల్చింది. మతం మారితన తర వాత అట్రాసిటీ చట్టం కింద కేసులపై సుప్రీంకోర్టు మిగతా2లో...



## కోవిడ్ విషాదాలను మరచిన ప్రధాని మోడీ

- మండిపడ్డ విపక్ష నేత రాహుల్

**న్యూఢిల్లీ,మార్చి 24 :** పశ్చిమాసియా ఉద్రి క్తతలను గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటులో మాట్లాడుతూ పరిస్థితి కోవిడ్ తరహాలా మిగతా2లో...

## దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్

వారికి ఆరువేల పెన్షన్ హామీ ఏమయ్యింది
దివ్యాంగులకు మద్దతుగా నేడు ఇందిరాపార్క్ వద్ద ధర్నా
ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,మార్చి 24 :** దాదాపు ఆరున్నర, 7 లక్షల మంది దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ చాలా వాగ్దానాలు ఇచ్చింది. 100 రోజుల్లోనే 6 వేల పెన్షన్ అని చెప్పింది. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ దివ్యాంగులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీనిచ్చింది. బ్యాక్ లాగ్ పోస్టుల విషయంలో, చదువుల విషయంలో కానీ చాలా చాలా వాగ్దానాలు వారి అభయహస్తం మేనిఫెస్టోలో చాలా వివరంగా ఇచ్చారు. అవన్నీ కూడా మా సోదరుల దగ్గర చాలా వివరంగా వారి ఫోన్లలో, వారి మనసుల్లో ముద్రించుకొని పోయి ఉన్నయి. తెల్లారి లేస్తే శారీరకంగా అవస్థలు పడే దివ్యాంగులు కోరుతున్నది ప్రత్యేకంగా కొత్తగా ఏం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి. కాంగ్రెస్ పార్టీగా ఇచ్చిన హామీలు మిగతా2లో...



## త్వరలో 'సాదాబైనామా' పరిష్కారం

కొనుగోలుదారు అఫ్పిడవిట్ ఇస్తే సరిపోతుంది
దరఖాస్తుదారులకు మేలు జరిగేలా జీ.ఓ. 76
శాసన మండలిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**హైదరాబాద్,మార్చి 24 :** రాష్ట్రంలో 2020 నుంచి పెండింగ్ లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను వీలైనంత త్వరితగతిన పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ, ఆనాటి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం సాదబైనామాలకు సంబంధించిన దరఖా స్తులను స్వీకరించిందని, కానీ 2020 ఆర్.ఓ.ఆర్. చట్టంలో పరిష్కారం మార్గం చూపించలేదన్నారు. భూ భారతి చట్టంలో ఈ సమస్యకు పరిష్కారం చూపించడం జరిగిందని, అయితే కొనుగోలుదారు అమ్మకందారు ఇద్దరి నుంచి అఫ్పిడవిట్ తీసుకో వాలన్న నిబంధనను పొందుపరచడంవల్ల క్షేత్రస్థాయిలో సమస్య లు ఎదురవుతున్నాయి. వీటిని దృష్టిలో మిగతా2లో...

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌కు బెదిరింపు మెయిల్

- మోడీ,అమిత్ షా,జైశంకర్‌లను కూడా లేపేస్తామని హెచ్చరిక
- ఢిల్లీ మెట్రో, అసెంబ్లీ లకు బాంబు బెదిరింపులు



2లో

## ఇవి వాహనాలపై 20-శాతం డిస్కౌంట్

- పెద్ద ఎత్తున ఇవి ఛార్జింగ్ సెంటర్లు ఏర్పాటు
- ముందుకు వచ్చిన మహీంద్రా తదితర కంపెనీలు
- రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,మార్చి 24 :** హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నా మని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రయత్నిస్తున్నామని.. అందుకోసం ఈ ప్రయత్నం తీసుకువచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను సైతం తీసుకుని వస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్ మిగతా2లో...

బుధవారం,
మార్చి 25, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వలేదు. డిప్యూటీ సీఎం హోదాలో బడ్జెట్ ప్రవేశ పెడితే.. బడ్జెట్ పత్రాలు చించి సభ నుంచి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ సభ్యులు చెప్పిందే మేం వినాలి.. వినకపోతే మేం వెళ్లిపోతామంటున్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చులకనగా చూడకండి అంటూ భట్టి చురకలంటించారు. రైతు భరోసా పథకాన్ని బీఆర్ఎస్ ఎన్నికల స్కీమ్‌గా మార్చుకుంది. 2018లో ప్రజలు ఓట్లేసేందుకు క్యూలైన్‌లో ఉండగా.. రైతు భరోసా నిధులు జమచేశారు. మేం ఎప్పుడూ ఎన్నికల కోసం రైతు భరోసా నిధులు జమచేయలేదు. రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం. రైతులకు ఉచిత కరెంట్ పథకం పేటెంట్ హక్కు మాదే. వ్యవసాయాన్ని పండగలా చేసిందే కాంగ్రెస్. మా ప్రభుత్వం రాగానే రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసింది. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదన్నదే బీఆర్ఎస్ ఆలోచన అంటూ దుయ్యబట్టారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే మా లక్ష్యం అని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో భట్టి విక్రమార్క ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలను, ఉద్యోగులను నిర్బంధించిన వారు.. ఇప్పుడు ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బ్జడెట్‌ను వినే ఓపిక లేక సభ నుంచి వెళ్ళిపోవడం వారి అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న నాకు జరిగిన అవమానాలు రికార్డుల్లో స్పష్టంగా ఉన్నాయి. ప్రజల సమస్యల కోసం మైక్ అడిగితే ఇవ్వని వారు, నేడు మేము ప్రతి అంశానికి సమాధానం ఇస్తామన్నా వినకుండా పారిపోతున్నారని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, తమ ఆలోచనలన్నీ ప్రజల అవసరాల చుట్టూనే తిరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని భట్టి తెలిపారు. ఏదైనా కారణంతో ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకూడదన్న ఉద్దేశంతో రూ. 1.20 కోట్ల ప్రమాద భీమా కల్పించామని, దీనివల్ల 7.50 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని వివరించారు. గతంలో ఉద్యోగులను హౌస్ అరెస్టులు చేసి, భయం భయంగా బతికించిన బీఆర్ఎస్ నేతలకు ఈ సంక్షేమం ఇష్టం లేకే సభను వీడారని విమర్శించారు.

# దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే అమలు చేయాలని వారు ఇవాళ అసెంబ్లీలోకి రావాలని ప్రయత్నం చేశారు. నేనడిగాను అసెంబ్లీలో లోపలికి రానీయండి.. మా లెసిస్లేచర్ పార్టీ ఆఫీస్‌లో కలుద్దాం. వారు బయట రోడ్డు మీద కలవటం కరెక్టు కాదు. కానీ వీళ్లంతా వస్తే మాకేదో ఇబ్బంది అయితది. వాళ్లను వద్దు అని చెప్పి పాసులు కూడా ఇయ్యకుండా సతాయిస్తే వారిని నడిరోడ్డుమీద కలవా ల్సిన దుస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని కేటీఆర్ మండిపడ్డారు. దివ్యాంగుల గురించి కళ్లబొల్లి కబుర్లు చెప్పి ఓట్లు పొంది గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని మేం ఈ బ్జడెట్ సెషన్‌లో అడుగు తాం.. నిలదీస్తాం. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదు. పక్క రాష్ట్రంలో రూ.6 వేల పెన్షన్ ఇస్తున్నరు. మీరు గద్దెనెక్కిన తర్వాత మూడో బ్జడెట్ ఇది 60 శాతం సమయం అయిపోయిన తర్వాత కూడా ఎందుకు ఇంకా డబ్బులు కేటాయి ంచడం లేదు. నిలదీస్తాం. దీంతోపాటు దివ్యాంగులకు గతంలో మేం డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చి ఆదుకునే ప్రయత్నం చేసినం. ప్రతీ దాంట్లో కోటా పెట్టి వారిని ఆదుకునే ప్రయత్నం చేశాం. భవిష్యత్‌లో ఇంకా ఎక్కువ చేస్తాం. కానీ ఈ ప్రభుత్వం దివ్యా ంగ సోదర సోదరీమణులకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా వదిలి పెట్టమని కేటీఆర్ హెచ్చరించారు. నేడు ఇందిరాపార్క్ దగ్గర వాళ్లు రిలే నిరాహార దీక్షకు పిలుపునిచ్చారు దానికి కూడా మా మద్దతు ఉంటుంది. పార్టీ నాయకులం కూడా హాజరవుతాం.

# మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

(మొదటి పేజీ తరువాయి)

కీలక ఉత్తర్వులు జారీ చేసింది. క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సీ హక్కులు పొందలేరని స్పష్టం చేసింది. హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఆ హక్కులు పొందుతారని పేర్కొంది. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చింతాడ ఆనంద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టి.. మంగలశారం తుది ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్ చింతాడ ఆనంద్ ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్వహించడంపై అక్కల రామిరెడ్డితో పాటు స్థానికులు అభ్యంతరం తెలిపారు. వారిపై అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఆనంద్ కేసు పెట్టారు. ఆ కేసును కొట్టివేయాలంటూ రామిరెడ్డి, స్థానికులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. చింతాడ ఆనంద్ పాస్టర్‌గా పనిచేస్తుండటంతో క్రైస్తవుడవుతారని.. రాజ్యాంగం ప్రకారం షెడ్యూలు కులాలకు సంబంధం ఉండదని రామిరెడ్డి తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. పుట్టుకతో హిందువు అయినా.. క్రైస్తవం స్వీకరించడంతో ఆనంద్ షెడ్యూల్ కులానికి చెందరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు ఆయనకు వర్తించవని, ఫిర్యాదు చట్ట వ్యతిరేకమని.. తమపై పెట్టిన కేసుకు విచారణార్హత లేదని వాదించారు. రామిరెడ్డి తరపు న్యాయవాదుల వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. క్రైస్తవ మతంలో కులవ్యవస్థ లేదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారికే ఎస్సీ హక్కులు పొందే అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా కాకుండా మతం మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చి చెప్పింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని స్పష్టం చేసింది. పాస్టర్ ఆనంద్ దశాబ్దానికి పైగా క్రైస్తవంలో ఉన్నారని.. తిరిగి మారలేదని నిరూపణ అయిందని ధర్మాసనం పేర్కొంది.

# ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌కు బెదిరింపు మెయిల్

**న్యూఢిల్లీ,మార్చి 24 :** దేశంలోని ప్రముఖులను హతమారుస్తామంటూ ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు ఒక బెదిరింపు ఈ మెయిల్ వచ్చింది. దీంతో ఈ అంశంపై భద్రతా సిబ్బంది, అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు చేపట్టారు. మంగళవారం తనకు బెదిరింపు మెయిల్ వచ్చిందని స్పీకర్ విజేందర్ గుప్తా అధికారులకు తెలిపారు. దేశంలోని ప్రముఖులను హతమారుస్తామని పేర్కొం టూ ఆ మెయిల్ వచ్చింది. అందులో ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జై శంకర్, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఢిల్లీ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సందు వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. అలాగే ఢిల్లీ అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్‌లకు కూడా బాంబు బెదిరింపు వచ్చింది. దీనిపై సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది, అధికారులు వెంటనే అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్లలో బాంబ్ స్క్వాడ్‌తో, డిస్పోజబుల్ టీమ్స్‌తో తనిఖీలు చేపట్టారు. అసెంబ్లీ ప్రాంగణం, మెట్రో స్టేషన్ పరిసరాల్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ప్రాంతం మొత్తం హై అలర్ట్ కొనసాగిస్తున్నారు. అయి తే, ఇలాంటి బెదిరింపులు రావడం సహజమే అని, అలాగని వాటిని తేలిగ్గా తీసుకోలేమని, అందుకే భద్రతను కట్టుదిట్టం చేశామని ఢిల్లీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్ట్ అన్నారు. ఈ బెదిరింపులపై తామేమీ భయపడటం లేదని, అసెంబ్లీ సమావేశాలు యథావిధిగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. పరిస్థితి అదుపులోనే ఉందని, భద్రత విషయంలో ఎలాంటి ఆందోళనా అవసరం లేదని బీజేపీ ఎమ్మెల్యేలు అన్నారు. ఇక ఢిల్లీ అసెంబ్లీలో బ్జడెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా సీఎం రేఖా గుప్తా కూడా అసెంబ్లీకి చేరుకున్నారు. బెదిరింపు ఈ మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు అధికారులు ఆరాతీస్తున్నారు.



# లొంగిపోయిన మావోయిస్ట్ నేత పాపారావు

**బీజాపూర్,మార్చి 24 :** మావోయిస్టు అగ్రనేత పాపారావు అలియాస్ సున్నం చంద్రయ్య పోలీసుల ఎదుట లొంగిపోయాడు. 17 మంది అనుచరులతో బీజాపూర్ ఎస్పీ ఎదుట లొంగిపోయాడు. లొంగిపోయిన వారిలో 10 మంది పురుషులు, 8 మంది మహిళలు ఉన్నారు. వారి నుంచి భారీగా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బస్తర్ ప్రాంతానికి చెందిన పాపారావుపై రూ.2 కోట్ల రివార్డు ఉంది. అతడిపై 50 కేసులు ఉన్నాయి. సుక్మా జిల్లా కలెక్టర్ అపహరణ ఉదంతంలో పాపారావు కీలక పాత్ర పోషించాడు. 76 మంది భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలోనూ ఇతడి హస్తం ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

# ఇవి వాహనాలపై 20శాతం డిస్కౌంట్

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రధాన నగరాలు.. తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్లే ఈ విధంగా తయారవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది. ఈ నేపథ్యంలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరు ఢిల్లీ లాగ హైదరాబాద్ కాలుష్యం కావద్దని ఉద్దేశ్యంతో ఈవీ పాలసీ తీసుకొచ్చిందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఈవి పాలసీ తీసుకొచ్చింది..ఈవీ పాలసీ తో జీరో రోడ్ టాక్స్ ,జీరో రిజిస్ట్రేషన్ టాక్స్ మినహాయింపు ఉంటుంది.. దాని ద్వారా దాదాపు వెయ్యి కోట్లు ప్రభుత్వం నష్టపోయిన ఈవీ పాలసీ నీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది..ఈవి పాలసీ వచ్చిన తర్వాత ఎలక్ట్రిక వాహనాల వినియోగం భారీగా పెరిగింది.. అందువల్ల ఇటీవల రవాణా శాఖ సమీక్షా సమావేశం లో ప్రభుత్వం ఉద్యోగులకు ప్రోత్సాహం ఇవ్వాలని తయారీ దారులను కోరడం జరిగింది.ప్రభుత్వ సంస్థలకు , హైర్ లేదా డిపా÷-టం÷-మెంట్ లు కొనుగోలు చేస్తే ఈవీ వాహనాలు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు..ఈవి వాహనాలకు అన్ని ప్రాంతాల్లో ఈవి ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది..కంపెనీ దారులు ప్రభుత్వ ఉద్యోగులకు 10–20 శాతం వారు డిస్కౌంట్ ఇస్తారు.. మహేంద్ర ఎలెక్టిక్స్, ఆథర్ ఎనర్జీ, గ్రావిటన్ మోటార్స్,ఓలా తో పాలు పలు కంపెనీలు ముందుకు వస్తున్నాయి..క్యూర్ ఏరియా లో ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి.. క్యూర్ ఏరియా లో డీజిల్ ఆటో లు కూడా రిట్రైరోఫిట్ గా మార్చి నడపాలని నిర్ణయం తీసుకుంది.. రెడ్కో ద్వారా కూడా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.. ఆర్థిక మంత్రికి శాసన మండలి లో చెప్పడం జరిగింది.. ప్రజా ప్రతినిధులు ఈవి వాహనాలకు లోన్ తీసుకునేలా చెప్పడం జరిగింది.. ముందుగా ఉద్యోగులకు ప్రథమ పౌరుడు సిఎస్ ,ఉద్యోగ సంఘాల నాయకులు ఈవీ వాహనాన్ని బుక్ చేసుకుంటున్నారని మంత్రి తెలిపారు.15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాపేజీ కి పంపిస్తున్నాం.. రవాణా శాఖ లో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం.. తెలంగాణ లో నిన్న వాహన్ పోర్టల్ లోకి చేరాం.. వాహనాన్ని కొనుగోలు చేసినప్పుడు షో రూమ్ లోనే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరాలంటే ఉద్యోగులే వారధిగా ఉంటారని అన్నారు.

# సిఎం చంద్రబాబుతో సంజయ్ దత్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ భేటీలో పాల్గొన్నారు. గౌరవ్ దూబే , కునాల్ పటేల్, అనుజ్ కుమార్ వీరిలో ఉన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఒక భారీ ఫిలిం సిటీ లేదా సినిమా హబ్ అవసరం ఎంతైనా ఉంది. గతంలో లోకేశ్‌తో జరిగిన భేటీలో సంజయ్ దత్ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. ఈ ఫిలిం సిటీని అమరావతి పరిసరాల్లో లేదా విశాఖపట్నంలో ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. సినిమా షూటింగ్‌ల కోసం ఏపీని ఒక గమ్యస్థానంగా మార్చడానికి ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, మౌలిక సదుపాయాలపై సీఎం చంద్రబాబు సంజయ్ దత్ బృందానికి వివరించినట్లు తెలుస్తోంది. ఏపీలో సినిమా ఇండస్ట్రీకి అవసరమైన లొకేషన్లు పుష్కలంగా ఉన్నాయి. సంజయ్ దత్ వంటి అగ్ర నటులు ఇక్కడ స్టూడియోలు లేదా ఫిలిం సిటీలను నిర్మిస్తే స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది. బాలీవుడ్, సౌత్ సినిమాల కలయికతో ఏపీ సినీ హబ్‌గా మారుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# పశ్చిమాసియా ఉద్రిక్తతలు

**న్యూఢిల్లీ,మార్చి 24 :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారంనాడు ఫోన్ చేశారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న పరిస్థితులు, హోర్ముజ్ జలసంధి తెరిపించాల్సిన అవసరంపై ఇరువురు నేతలు చర్చించారు. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వెల్లడించారు. 'అధ్యక్షుడు ట్రంప్ ఇప్పుడే ప్రధాని మోదీతో మాట్లాడారు. హోర్ముజ్ జలసంధిని తెరిపించాల్సిన అవసరంతో పాటు పశ్చిమాసియాలో పరిస్థితిపై ఉభయులూ చర్చించారు' అని సెర్గియో గోర్ ఆ ప్రకటనలో తెలిపారు. రాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై ఐదు రోజులపాటు దాడులు నిలిపివేస్తున్నట్టు ట్రంప్ సోమవారంనాడు సంచలన ప్రకటన చేశారు. రెండ్రోజులుగా ఇరాన్‌తో జరుపుతున్న చర్చలు ఫలప్రదంగా సాగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అయితే అమెరికాతో చర్చలను ఇరాన్ కొట్టివేసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోనులో సంభాషించినట్టు ప్రధానమంత్రి మోదీ ట్వీట్ చేశారు. పశ్చిమాసియాలో పరిస్థితులపై తమ మధ్య ఉపయోగకరమైన చర్చ జరిగిందన్నారు. వీలైనంత త్వరలో ఉద్రికతలు తొలగేందుకు, శాంతి పునరుద్ధరణకు భారత్ మద్దతు ఉంటుందని తాను స్పష్టం చేసినట్టు పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధి తెరవడం, రక్షణ కల్పించడం, అందరికీ అందుబాటులోకి తేవడం యావత్ ప్రపంచానికి అవసరమని పేర్కొన్నారు.

# కోవిడ్ విషాదాలను మరచిన ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

ఉందంటూ పేర్కొనడంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో జరిగిన విషాదాల గురించి ఆయన మరిచిపాయారా? అని ప్రశ్నించారు. పార్లమెంటు వెలుపల మీడియాతో రాహుల్ మంగళవారంనాడు మాట్లాడారు. 'పార్లమెంటులో ఆయన నిన్న సందర్భోచితం కాని మాటలు మాట్లాడారు. కరోనా మహమ్మారితో ప్రస్తుత సందర్భాన్ని పోల్చారు. ఎల్పీజీ, పెట్రోల్ ధరల్లో ఇప్పుడే పెరుగుదల మొదలైంది. ఇంతలోనే పరిస్థితిని కరోనా మహమ్మారి రోజులతో ఆయన పోలుస్తున్నారు. కరోనా విరుచుకుపడిన సమయంలో జరిగిన విషాదాల గురించి ఆయన మరిచిపోయినట్టున్నారు' అని రాహుల్ అన్నారు. దేశ విదేశాంగ విధానంపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, దేశ విదేశాంగ విధానం మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిందని, అంతర్జాతీయంగా ఇదొక హాస్యాస్పద అంశంగా మారిందని అన్నారు. 'మోదీ రాజీపడితే మన విదేశాంగ విధానం కూడా రాజీపడినట్టే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోదీ రాజీకొచ్చినట్టే కనిపిస్తోంది' అని వ్యాఖ్యానించారు. మధ్యఆసియాలో పరిణామాలపై ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న అఖిలపక్ష సమావేశంపై అడిగినప్పుడు, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినా సరిదిద్దుకోలేని నిర్మాణాత్మక తప్పిదం జరిగిందని అన్నారు. అమెరికా ఏది చెబితే అది మోదీ చేస్తారని, రైతులు, దేశ ప్రయోజనాల కోసం పనిచేయరని విమర్శించారు. కేరళలో తనకు ప్రోగ్రాం ఉన్నందున అఖిల పక్ష సమావేశానికి హాజరుకాకపోవచ్చని చెప్పారు.

# జీవన్‌రెడ్డితో ఫలించని పిసిసి చీఫ్ దౌత్యం

(మొదటి పేజీ తరువాయి)


ఆయన ప్రకటించడంతో, కాంగ్రెస్ అధిష్ఠానం దిద్దుబాటు చర్యలు చేపట్టింది.ఈ క్రమంలో, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ జగిత్యాలలోని జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా పార్టీ కండువా కప్పే ప్రయత్నం చేయగా… "జరిగిన అవమానం చాలు.. ఇక ఈ కండువా వద్దు" అంటూ జీవన్ రెడ్డి సున్నితంగా తిరస్కరించడం అంరినీ షాక్ కు గురిచేసింది. మరోవైపు, జీవన్ రెడ్డికి ఒకప్పుడు అత్యంత సన్నిహితుడిగా ఉండి, ఇప్పుడు ఎమ్మెల్యే సంజయ్‌తో కలిసి తిరుగుతున్న డీసీసీ అధ్యక్షుడు నందయ్యను లోపలికి రానివ్వకుండా జీవన్ రెడ్డి అనుచరులు అడ్డుకున్నారు. దీంతో ఆయన అక్కడి నుంచి వెనుదిరగాల్సి వచ్చింది.

# త్వరలో 'సాదాబైనామా' పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుకొని కొనుగోలుదారు నుంచి మాత్రమే అఫిడవిట్ తీసుకోవాలని నిర్ణయించామని, ఈ మేరకు జీ.ఓ. 76 ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 9 లక్షలకు పైగా దరఖాస్తును పెండింగ్ లో ఉన్నాయని, వీటన్నింటికీ పరిష్కారం లభించబోతుందని తెలిపారు.నక్షా లేని 413 గ్రామాలకు గాను 5 గ్రామాలల్లో ప్రయోగాత్మకంగా రీ సర్వే నిర్వహించామని, ఇందులో ప్రతీ సర్వే నెంబర్ కు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ కేటాయించడం జరిగిందని అన్నారు. త్వరలో హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో ప్రతీ జిల్లలో 70 గ్రామాల్లో భూ సర్వే నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. దశల వారిగా భూ సర్వే నిర్వహించి భూధార్ ను ఇస్తామని, రాష్ట్రం లోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని చెలిపారు. ధరణి పోర్టల్ లోని లోసగులను ఆసరాగా చేసుకొని కొంత మంది మీ–సేవ నిర్వాహకులతో కలిసి 3.99 కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేశారని, దీనిపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించామని తెలిపారు. తప్పుచేసిన వారి నుంచి ఆ సొమ్మును రికవరీ చేస్తామని ప్రకటించారు. ఇందులో అధికారుల పాత్ర ఉంటే ఏ స్థాయిలో ఉన్నా కూడా ఉపేక్షించబోమని తెలిపారు. శాసన మండలిలో సభ్యులు తాతా మధుసుదన్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఆనాడు ధరణి పోర్టల్ ను నాలుగు గోడల మధ్య ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా అర్ధరాత్రి తీసుకొచ్చారని, దీని వల్లే కొత్తగా భూ సమస్యలు పుట్టుకొచ్చాయని విమర్శించారు. ధరణి పోర్టల్ లో 40, 41 మాడ్యుల్స్ ఉంటే భూ భారతి పోర్టల్ లో 6 కు కుదించామని, ధరణి పోర్టల్ ను అర్ధరాత్రి ఒక్కరోజు మార్చేది కాదని, దశలవారీగా మార్పులు చేసుకుంటూ వస్తున్నామని, ఈ ఏప్రిల్ చివరి నాటికి పూర్తి స్థాయిలో భూ భారతి పోర్టల్ ను తెస్తామని తెలిపారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం



**హైదరాబాద్,మార్చి 24 :**హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులు, ఉరుములతో వర్షం పడింది. పలు చోట్ల రహదారులపై భారీగా వరద చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి వంతెనపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మణికొండలో వడగళ్ల వాన కురిసింది. యూసుఫ్‌గూడ, శ్రీకృష్ణనగర్‌లో రహదారులను వాన నీరు ముంచెత్తింది. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లిబర్టీ, హిమాయత్ నగర్, లక్డీకాపుల్, కుత్బుల్లాపూర్ తదితర ప్రాంతాల్లో రహదారులపై వాన నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

## రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి



**ప్రజావార్త మార్చ్ 24 నిర్మల్ జిల్లా ప్రతినిధి//**రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా హైదరాబాదులోని తన నివాసంలో సోమవారం రాత్రి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట నిర్మల్ జిల్లా మాజీ జడ్పిటిసిల పోరం అధ్యక్షులు సారంగాపూర్ మాజీ జెడ్పిటిసి సభ్యులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి కూడా వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

## చించోలి బి గ్రామపంచాయతీ నీ సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**ప్రజావార్త మార్చ్ 24 నిర్మల్ జిల్లా ప్రతినిధి//:**నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో చించోలి బి గ్రామపంచాయతీ సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి సకాలంలో ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని మరియు ఇంటి నిర్మాణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు ఇంకా మిగతా వాటిని కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని అన్నారు. వీరి వెంట తహసిల్దార్ సంధ్యారాణి ఎంపీడీవో లక్ష్మీకాంత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.
శారు. ఈ చర్యలు రాత్రిపూట రహదారి భద్రతను మెరుగుపరచడానికి ఉద్దేశించబడ్డాయి.

## రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా. కూచన మల్లయ్య మహర్షి

**అక్షర వేకువ. స్టేట్ బ్యూరో:**జర్నలిస్ట్ సమస్యలే అజెండాగా కొట్లాడుతూ.. ముందుకు పోతున్న జర్నలిస్ట్ సంఘంగా నూతన కమిటీలను నియమిస్తున్నాం అని వ్యవస్థాపక అధ్యక్షులు తంగళ్ళపల్లి అరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కోలా శ్రీనివాస్ అన్నారు.వర్కింగ్ జర్నలిస్టులను ఏక తాటి పైకి తీసుకువచ్చి సమస్య ల పరిష్కారానికి నూతన కమిటీ లు పని చేస్తాయి అని ఇందులో భాగంగా అన్ని విధాలా సమర్థుడైనా వ్యక్తి, సీనియర్ జర్నలిస్ట్ కుచన మల్లయ్య మహర్షి ని డీజే ఎఫ్ వర్కింగ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా ప్రకటించటం జరిగింది...వారు జర్నలిస్ట్ ల సమస్యల పై ఎప్పటికి అప్పుడు స్పందిస్తూ.. సంఘ సభ్యులందరిని ముందుకు తీసుకుపోవాలని కోరుతున్నాం...

## ముఫ్త్ బిజిలి యోజన ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజావార్త బ్యూరో చీఫ్ మంచిర్యాల జిల్లా మార్చి 24:**ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా 1 కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చి విద్యుత్ బిల్లులను తగ్గించడమే లక్ష్యంగా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన ప్రచార వాహనాన్ని రెడ్ కో ఆదిలాబాద్ డి.ఎం. ఎల్. శ్రీనివాస్, టి జి ఎన్ పి డి సి ఎల్ ఎస్.ఈ. రాజన్న ఇతర అధికారులతో కలిసి ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇండ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకుని ప్రతి నెల 360 యూనిట్ల వరకు విద్యుత్ పొందవచ్చని తెలిపారు. దేశవ్యాప్తంగా 1 కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా పథకం అమలు చేయడం జరుగుతుందని, 1 కిలో వాట్ కు 30 వేల రూపాయలు, 2 కిలోవాట్లకు 60 వేల రూపాయల రాయితీ కాగా 18 వేల రూపాయల వరకు ప్రతి కిలోవాట్ కు, జి.హెచ్.ఎస్. /ఆర్.డబ్ల్యూ.ఎ. (సాధారణ సౌకర్యాలు, ఈ.వి. చార్జింగ్) కోసం 500 కిలోవాట్ల వరకు రాయితీ అందుబాటులో ఉంటుందని, 3 కిలోవాట్లు అంతకంటే ఎక్కువ విద్యుత్తుకు 78 వేల రూపాయలు కాగా రాయితీ మొత్తం నేరుగా వినియోగదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. సోలార్ ద్వారా నెలవారి వినియోగం, విద్యుత్ బిల్లులు, కాలుష్యం తగ్గించుకోవచ్చని, మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు సరఫరా చేస్తే నెట్ మీటరింగ్ ద్వారా డిస్కం నుంచి అదనపు ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. గృహ విద్యుత్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు, సోలార్ కు అనుకూలమైన సొంత రూఫ్ టాప్ కలిగి గతంలో సోలార్ రాయితీ పొంది ఉండకూడదని తెలిపారు.జాతీయ పోర్టల్ ద్వారా www.pmsuryaghar.gov.in లో, అధికృత వెండర్ల ఎంపిక, దరఖాస్తు ట్రాకింగ్ చేసుకోవచ్చని, 3 కిలోవాట్ల వరకు సోలార్ వ్యవస్థకు షూరిటీ అవసరంలేని వడ్డీ రుణ సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డి.ఈ. – మంచిర్యాల డి.మల్లేశం, ఎ డి ఈ – కమర్షియల్ జి. మోహన్ రెడ్డి, ఎ డి ఈ – మంచిర్యాల రూరల్ రాజశేఖర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బాలానగర్ డివిజన్ పరిధిలోని 'ప్రజా బాట' కార్యక్రమం ఘనంగా

### -- ట్రాన్స్ ఫార్మర్ శుభ్రతతో పాటు భద్రతా చర్యలు చేపట్టిన అధికారులు





**బాలానగర్ మార్చి 25 ( పీపుల్స్ న్యూస్) :**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రజా పాలన పట్టణ ప్రగతి ప్రణాళిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మంగళవారం బాలానగర్ మండల పరిధిలో ఉత్సాహంగా సాగింది. వినాయక నగర్, గడ్డి చెను ప్రాంతాల్లో అధికారులు ప్రత్యక్షంగా పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుంటూనే పరిష్కార చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సరఫరాకు కీలకమైన ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ట్రాన్స్ ఫార్మర్ చుట్టుపక్కల పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, పొదలు,చెట్లను తొలగించి ప్రదేశాలను శుభ్రంగా మార్చారు. అలాగే ట్రాన్స్ఫార్మర్ యార్డులలో కొత్తగా డిస్ట్రిబ్యూషన్ బాక్స్‌లను ఏర్పాటు చేసి, పరికరాల నిర్వహణ (మెయింటెనెన్స్) పనులను కూడా సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ సతీష్ బాబు మాట్లాడుతూ ప్రతి మంగళవారం నిర్వహించే 'ప్రజా బాట' కార్యక్రమం ద్వారా స్థానిక సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరి స్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారని, ట్రాన్స్ఫార్మర్ల వద్ద శుభ్రతను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ ఇలాంటి చర్యలు తరచూ చేపట్టాలని కోరుతున్నారు.

## ఫతేనగర్ నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు... అభివృద్ధి పనులపై సమీక్ష

### -- మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కుల వెంగళరావు



**బాలానగర్ మార్చి 25 ( పీపుల్స్ న్యూస్) :**
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఫతేనగర్ హెచ్ పీ రోడ్డులోని ప్రసిద్ధి చెందిన నల్ల పోచమ్మ దేవాలయంలో మంగళవారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సీనియర్ నాయకుడు పి.జనార్దన్ రెడ్డి అనుచరుడు, మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కుల వెంగళరావు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న షెడ్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగాలని సూచించారు. మాజీ కౌన్సిలర్ తూము ఎల్లారావు తో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. పురాతన నల్ల పోచమ్మ ఆలయం ఎంతో పవిత్రమైనదని, గతంలో పీజేఆర్ ప్రోత్సాహంతో ఆలయం అభివృద్ధి చెందిందని గొట్టిముక్కుల వెంగళరావు గుర్తుచేశారు. స్థానిక ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ఈ ఆలయం ప్రతీకగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తున్న కౌన్సిలర్‌ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మాజీ జాయింట్ సెక్రటరీ అశోక్ చారి, రాజ్ కుమార్, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు. భక్తుల రద్దీ మధ్య ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు కొనసాగుతుండగా స్థానికుల ఆనందం వ్యక్తమవుతోంది

## శ్రీరామ నవమి మహోత్సవాలకు ఘన ఆహ్వానం - - బండి రమేష్‌కు ప్రత్యేక ఆహ్వాన పత్రిక అందజేత



**బాలానగర్ మార్చి 25 ( పీపుల్స్ న్యూస్)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీ శ్రీ హరి హార క్షేత్ర దేవస్థానంలో ఈ నెల 27న జరగనున్న శ్రీ రామనవమి మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కార్యాలయానికి ఆలయ కమిటీ సభ్యులు, భరత్ నగర్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు కలిసి వెళ్లి, వారికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆ సందర్భంగా బండి రమేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే శ్రీ రామ నవమి పర్వదినాన జరిగే ప్రత్యేక పూజలు, కార్యక్రమాల్లో పాల్గొని దేవస్థానానికి ఆశీస్సులు అందించవలసిందిగా వినమ్రంగా కోరారు. ఈ ఆహ్వానాన్ని బండి రమేష్ సానుకూలంగా స్వీకరించి, కార్యక్రమానికి హాజరవుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మూర్తి, వెంకటపతి రాజు, నాగేంద్రబాబు, బిక్షపతి గౌడ్, అలాగే భరత్ నగర్ వెల్ఫేర్ కమిటీ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, నాగేశ్వరరావు, పి. వెంకటేశు మరియు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. భరత్ నగర్ కాలనీలో జరిగే శ్రీ రామ నవమి మహోత్సవాలు ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించగా, ఈ ఏడాది మరింత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## నీటి సమస్యలను పరిష్కరించాలని జీఎం, డీజీఎంలకు వినతి.






**సనత్ నగర్ , మార్చి 24 (పీపుల్స్ న్యూస్) :** బి కే గుడా డివిజన్ లో ప్రేషర్ వాటర్ సప్లై అరికట్టాలని ఎల్ఐజీ కాలనీ వాసులు మంగళవారం జీఎం, డిజిఎం లను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి సమస్య లను పరిష్కరించాలన్నారు. త్వరగా సమస్య కు పరిష్కారం చూపాలని మనవి చేశారు, ఈ కార్యక్రమంలోఎల్ఐజిహెచ్ కాలనీ అధ్యక్షులు అనంతరెడ్డి, స్థానిక నాయకులు ఆకుల మహేష్, కుశల్, శౌ రెడ్డి, లక్ష్మీనారాయణ, మహేష్, పోతా రాజు, హరి ప్రసాద్ సత్యనారాయణ,జై నాథ్ రావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు

## వేసవి కాలంలో అధికమయ్యే జీర్ణ సమస్యలు.. ఈ పండ్లను తింటే మేలు జరుగుతుంది..

వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు పొట్ట ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. వేడి కారణంగా శరీరం త్వరగా డీహైడ్రేషన్‌కు గురవడం, జీర్ణక్రియ మందగించడం వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీజనల్ పండ్లను ఆహారంలో చేర్చుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా భారతదేశంలో వాతావరణం, ఆహారపు అలవాట్లు, జన్యు లక్షణాల ఆధారంగా ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితి భిన్నంగా ఉండటంతో పొట్ట సమస్యలు మరింత పెరుగుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం దేశంలో ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్, ఆమ్లత్వం (ఆసిడిటీ), మలబద్ధకం వంటి జీర్ణ సంబంధిత సమస్యలు విస్తృతంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఉష్ణమండల ప్రాంతాల్లో నివసించే ప్రజలు హీట్ స్ట్రోక్, డీహైడ్రేషన్, హీట్ స్ట్రెస్ వంటి సమస్యలకు ఎక్కువగా గురవుతున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో గట్ (జీర్ణాశయ) ఆరోగ్యాన్ని కాపాడటానికి సరైన ఆహారపు మార్పులు కీలకంగా మారాయి. ఇలాంటి సమయంలో కొన్ని వేసవి పండ్లు గట్ ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. వేసవికాలంలో ఆహారంలో చేర్చుకోదగిన వివిధ రకాల పండ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.పుచ్చకాయ, బొప్పాయి, మామిడి..వేసవిలో తీసుకోదగిన ముఖ్యమైన పండ్లల్లో పుచ్చకాయ ఒకటి. ఇది నీటితో ఎక్కువగా నిండి ఉంటుంది కనుక శరీరాన్ని త్వరగా చల్లబరుస్తుంది. పుచ్చకాయలోని తెల్లని పొరలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే ఇందులో ఉండే లైకోపీన్, విటమిన్ సి వంటి పోషకాలు శరీరానికి రక్షణ ఇస్తాయి. అలాగే బొప్పాయి కూడా పొట్ట ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులో ఉన్న పెపైన్, కైమోపైన్ అనే ఎంజైములు ప్రోటీన్ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఇది గట్ బ్యాక్టీరియా సమతుల్యతను కాపాడటంలో సహాయపడుతుంది. జీర్ణ సమస్యలతో బాధపడేవారికి బొప్పాయి మంచి ఔషధంగా పని చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. మామిడి కూడా వేసవిలో గట్ ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో ఒకటి. ఇందులో ఉన్న ఫైబర్, పాలీఫినాల్స్ గట్‌లో మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. అయితే మామిడిని పరిమితంగా తీసుకోవడం అవసరం. అధికంగా తీసుకుంటే రక్తంలో చక్కెర పెరగడం, జీర్ణ సమస్యలు రావడం వంటి ప్రమాదాలు ఉన్నాయని వైద్యులు సూచిస్తున్నారు. అరటి, పైనాపిల్..వేసవిలో గట్ ఆరోగ్యానికి అత్యంత ఉపయోగకరంగా ఉండే పండ్లలో అరటి ఒకటి. ఇందులో సమృద్ధిగా ఉండే పొటాషియం, ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. అరటిపండును నిరంతరం తీసుకోవడం వల్ల గట్ బ్యాక్టీరియా సమతుల్యత మెరుగవుతుంది. అలాగే దీర్ఘకాలిక జీర్ణ సమస్యలను తగ్గించడంలోనూ ఇది సహాయపడుతుంది. అదేవిధంగా అనాస( పైనాపిల్) లో ఉండే బ్రోమెలైన్ అనే ఎంజైమ్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కలిగి ఉండి గట్‌లో చెడు బ్యాక్టీరియాను తగ్గిస్తుంది. వేసవిలో తాజా అనాసను తీసుకోవడం ద్వారా శరీరానికి చల్లదనం లభిస్తుంది. ఇటువంటి పండ్లు వేసవిలో పొట్ట ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, వేసవి కాలంలో గట్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సీజనల్ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. సరైన నీరు, పోషకాహారం, తగిన జాగ్రత్తలతో పొట్ట సమస్యలను తగ్గించుకోవచ్చునని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు వేసవిలో శరీరాన్ని కాపాడే ముఖ్యమైన ఆయుధంగా మారుతాయని వైద్యులు సూచిస్తున్నారు.

# ఏప్రిల్ 9లోగా పదవీ విరమణ ప్రయోజనాలు చెల్లించాల్సిందే ప్రభుత్వానికి హైకోర్టు డెడ్‌లైన్

హైదరాబాద్ :పదవీ విరమణ ప్రయోజనాలు ప్రభుత్వ ఉద్యో గులు దాచుకున్న కష్టార్జితమని, ఇదేమీ ప్రభుత్వ సొమ్ము కాదని హైకోర్టు పేర్కొంది. ఈ సొమ్ము అందుకోకుండానే సుమారు 80 మందికి పైగా ప్రాణాలొదిలారని, చెల్లింపులు చేయాలని 6 నుంచి 9 నెలల వరకు గడువు ఇచ్చినా ప్రయో జనం లేకుండా పోతోందని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. చెల్లింపులపై కోర్టు ఒత్తిడి చేయాల్సిన అవసరం లేదని, అది మీ తప్పనిసరి బాధ్యత అని, ఏప్రిల్ 9 వరకు గడువు ఇస్తున్నామని హైకోర్టు పేర్కొంది.ఏప్రిల్ 9లోగా చెల్లించాలంటూ : వివిధ ప్రభుత్వ శాఖల్లో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పింఛన్, జీపీఎఫ్, కమ్యుటేషన్, గ్రాట్యుటీ, ఆర్జిత సెలవు, సరెండర్ సెలవు, గ్రూపు ఇన్సూరెన్స్ వంటి పదవీ ప్రయోజనాలను ఏప్రిల్ 9లోగా చెల్లించాలంటూ ప్రభుత్వానికి హైకోర్టు తేల్చి చెప్పింది. గడువులోగా చెల్లించకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందంటూ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియాను హెచ్చరించింది. పెండింగ్ ఉన్న 2600 మందికీ సొమ్ము చెల్లించాలని, అలా చెల్లించని పక్షంలో



విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. పదవీ విరమణ ప్రయోజనాలను చెల్లించాలం టూ గత ఏడాది ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై దాఖలైన సుమారు 654 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై జస్టిస్ రాజేశ్వరరావు విచారణ చేపట్టారు.కోర్టు ధిక్కరణ పిటిషన్లపై విచారణ : అసెంబ్లీ జరుగుతున్నందున ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి వ్యక్తిగతంగా హాజరుకా లేకపోతున్నారని, హాజరు మినహాయింపునకు అనుమతించాలని ప్రభుత్వ న్యాయవాది న్యాయమూర్తిని కోరారు. దీనిని నిరాకరించిన న్యాయమూర్తి కోర్టు ధిక్కరణ పిటిషన్లపై విచారణ జరుగుతుందని ముందే తెలుసని, హాజరు మినహాయింపు ఇవ్వలేమన్నారు. కావాలంటే రాత్రి దాకా ఉంటామంటూ విచారణను వాయిదా వేశారు. కోర్టు ముగింపు సమయంలో సందీప్‌కుమార్ సుల్తానియా ఆన్‌లైన్‌లో హాజరు కాగా, బకాయిల చెల్లింపుపై న్యాయమూర్తి ఆయనను ప్రశ్నించారు. విశ్రాంత ఉద్యోగులకు అందాల్సిన పదవీ విరమణ ప్రయోజనాల కోసం దాఖలైన పిటిషన్లలో ప్రభుత్వానికి 6 నుంచి 9 నెలల గడువు మంజూరు చేసినా అమలు కాకపోవడంతో కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలయ్యాయన్నారు. నగదు లేనందున : అయినా అమలు చేయకుండా పదే పదే ప్రభుత్వ న్యాయవాది గడువు కోరుతున్నారన్నారు. ఇప్పటికే 80 మందికి పైగా చనిపోయారని, కోర్టు ఉత్తర్వుల అమలుపై ఏం చెబుతారని ప్రశ్నించారు. సందీప్ కుమార్ సుల్తానియా వివరణ ఇస్తూ మొత్తం 3,656 మందికి టోకెన్లు జారీ చేశామని, 1056 మందికి చెల్లింపులు జరిగాయని, మరో 2600 మందికి చెల్లించాల్సి ఉందన్నారు. ఈ నెల 31లోగా చెల్లిస్తామన్నారు. నగదు లేనందున చెల్లించ లేకపోతున్నామనగా న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ వాటన్నింటితో సంబంధం లేదని, ఒక తేదీని చెప్పాలని ఆలోగా చెల్లించాల్సిందేనన్నారు.4 వారాల గడువు కుదరదు – ఏప్రిల్ 9లోగా ఇవ్వాలి : దీనిపై సందీప్ కుమార్ సుల్తానియా సమాధానమిస్తూ 4 వారాల గడువు ఇస్తే వెసులుబాటు ఉంటుందని, లేదంటే కోర్టు ఒత్తిడి చేస్తే ఈ నెల 31లోగా చెల్లిస్తామన్నారు. దీనివల్ల మరో సెక్టార్ చెల్లింపులు నిలిపి వేయాల్సి వస్తుందనగా న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ కోర్టు ఒత్తిడి తీసుకురావడమేమిటని ప్రశ్నించారు. పదవీ విరమణ ప్రయోజనాలు చెల్లించాల్సిన తప్పనిసరి బాధ్యత మీపై ఉందన్నారు. 4 వారాల గడువు కుదరదని, ఏప్రిల్ 9వ తేదీ దాకా గడువు ఇస్తామని, ఆలోగా చెల్లింపులు జరుపుతామన్న హామీని రికార్డు చేస్తున్నామన్నారు. ఒకవేళ చెల్లింపులు చేయకపోతే కోర్టు ధిక్కరణ పిటిషన్లలో ప్రతి విచారణకు హాజరు కావాల్సి ఉంటుందంటూ స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో ఇంధన కొరత లేదు: ఆందోళన చెందవద్దు: సీపీ సజ్జనార్



హైదరాబాద్ :నగరంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ) కొరత ఉందంటూ వస్తున్న వార్తలపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు. నగరంలో ఇంధన నిల్వలు నిండుకున్నాయనేది కేవలం అపోహ మాత్రమేనని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.నగరవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల దగ్గర సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా ఎక్కడా ఆగిపోలేదని సీపీ తెలిపారు. కొరత ఉందన్న ఆందోళనతో పెట్రోల్ బంక్‌ల వద్ద భారీగా క్యూ కట్టవద్దని, అనవసరంగా ఇంధనాన్ని నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించవద్దని ఆయన పౌరులకు విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్ సిటీ పోలీస్ యంత్రాంగం ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని, రవాణా సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను వదంతులను నమ్మవద్దని, వాటిని ఇతరులకు షేర్ చేయవద్దని సీపీ హెచ్చరించారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని సూచించారు.నగరంలో సాధారణ పరిస్థితులు కొనసాగేందుకు ప్రజలందరూ సహకరించాలని సీపీ కోరారు. రద్దీ వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, అత్యవసరమైతే తప్పబంక్‌లవద్దబారులుతీరవద్దని సూచించారు.

# 'మంత్రి పదవి ఇస్తామని గతంలో హైకమాండ్ హామీ.



హైదరాబాద్ :కాంగ్రెస్ హైకమాండ్ తనకు మంత్రి పదవి ఇస్తామని గతంలో హామీ ఇచ్చిందని ఆ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి గుర్తు చేశారు. మీడియాతో చిట్‌చాట్‌లో కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు గతంలో హామీనిచ్చిన అధిష్టానం ఇపుడు ఏం చేస్తుందో తెలియ దన్నారు. నేను మంత్రి పదవి కోసం పాకులాడడం లేదు. ఏ పదవి లేకున్నా రాజగోపాల్ రెడ్డికి ప్రజల్లో తగిన గౌరవం ఉంటుం దన్నారు.నాకు మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంద ని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే నా లాంటి తెలంగాణ ఉద్యమకారుల సేవలు అవసరమ న్నారు. తనకు రేవంత్ రెడ్డితో ఎలాంటి ఇబ్బంది లేదని.. నిన్న ముఖ్యమంత్రితో ప్రత్యేక భేటీ లేదు, ఎదురుపడితే పలకరించుకున్నామని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఇవాళ కేటీఆర్‌తో కూడా సాధారణంగా అన్ని విషయాలపై మాట్లాడానన్నారు.

# విజయవాడకు రెండు గంటల్లో చేరే విధంగా రహదారి నిర్మాణం

హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తరువాత డీపీఆర్ తయారు చేసారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. విజయవాడ రహదారి ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ట్రాఫిక్ రద్దీగా ఉందని, రామోజీ ఫిల్మ్ సిటీ దాటిన తరువాత ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు కావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కోరారు.అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి : శాసన సభ ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై ప్రశ్నించారు. అనేక కళాశాలలు ఉన్నాయని, రోడ్డు దాటాలి అంటే ఇబ్బంది పడుతున్నారని, అనేక మంది ప్రమాదానికి గురవుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. తుక్కుగూడ నుంచి శ్రీశైలం వెళ్లే రహదారిని ఆరు లైన్ల రోడ్డుగా విస్తరించాలని కోరారు. శ్రీశైలం జాతీయ రహదారిపై అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు.



తాండూరు నియోజకవర్గంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అవేదన వ్యక్తం చేశారు. బుద్దారం, నాగులపల్లి రోడ్లు మంజూరు చేయాలని కోరారు.ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని విజ్ఞప్తి : పనామా వద్ద ఫ్లై ఓవర్ మంజూరు చేయించినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తరువాత డీపీఆర్ తయారు చేస్తారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారని గుర్తు చేశారు. మంజూరు అయితే చేయించారని కానీ పనులు ఎప్పటి వరకు ప్రారంభిస్తారనేది మంత్రి సమాధానం చెప్పాలని అడిగారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల వద్ద ట్రాఫిక్ జామ్ అవుతుందని, ప్రభుత్వం చొరవ తీసుకుని మత సంప్రదాయాలకు అనుగుణంగా మరొక్క చోట స్థలాలు కేటాయిస్తే, ట్రాఫిక్ రద్దీ తగ్గించవచ్చని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణలోని రోడ్లను అభివృద్ధి చేయడమే లక్ష్యం : హైదరాబాద్ జంట నగరాల రోడ్లపైనే సభ్యులు మాట్లాడారని, నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు 65 కాలనీలు అక్కడ ఉన్నాయని, దాదాపు 12 లక్షల మంది ఉన్నారని అన్నారు. నాగపూర్ తరహాలో డబుల్ డెక్కర్ రోడ్డు కావాలని నితిన్ గడ్కరీని కోరినట్లు చెప్పారు. డబుల్ డెక్కర్ రోడ్డు ప్రపోజల్స్ పంపడం జరిగిందని మూడు, నాలుగు నెలల్లో మంజూరు చేయించుకుని, ఆరు నెలల్లో పనులు ప్రారంభించేలా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలోని రోడ్లను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఏపీలోని విజయవాడకు రెండు, మూడు గంటల్లో చేరే విధంగా 6 లైన్ రోడ్?తో పాటు డబుల్ డెక్కర్ మంజూరు చేయించుకున్నామని వివరించారు.

# పీజీ మెడికల్ సీట్లపై సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం



హైదరాబాద్, మార్చి 24 : తెలుగు రాష్ట్రాల్లోని పీజీ వైద్య విద్యార్థులకు, ముఖ్యంగా మేనేజ్‌మెంట్ కోటా సీట్ల కోసం ఎదురుచూస్తున్న వారికి సుప్రీంకోర్టు తీర్పు పెద్ద షాక్‌గా మారింది. పీజీ వైద్య సీట్ల భర్తీకి సంబంధించి కౌన్సిలింగ్ గడువును పొడిగించే ప్రసక్తే లేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తెలుగు రాష్ట్రాల్లో మిగిలిపోయిన పీజీ వైద్య సీట్ల భర్తీ కోసం కౌన్సెలింగ్ గడువును పొడిగించాలని దాఖలైన పిటిషన్లను జస్టిస్ పీఎస్. నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. నేషనల్ మెడికల్ కమిషన్ వాదనలతో ఏకీభవిస్తూ కోర్టు ఈ కీలక నిర్ణయం తీసుకుంది.కొన్ని సీట్లు మిగిలిపోవడం సహజమే..ఇప్పటికే ఏడు రౌండ్ల కౌన్సెలింగ్ నిర్వహించామని, ఇంతకంటే ఎక్కువ రౌండ్లు నిర్వహించడం సాధ్యం కాదని న్యాయస్థానం తేల్చిచెప్పింది. కౌన్సెలింగ్ ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగిస్తే విద్యా క్యాలెండర్ దెబ్బతింటుందని, ఇది వైద్య విద్య నాణ్యతపై ప్రభావం చూపుతుందని మిగిలిపోవడం సహజమే..ఇప్పటికే ఏడు రౌండ్ల ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రతి సంవత్సరం కొన్ని సీట్లు మిగిలిపోవడం సహజమేనని, ముఖ్యంగా ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో అధిక ఫీజుల కారణంగా సీట్లు మిగిలిపోతాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది.నేషనల్ మెడికల్ కమిషన్ ( వాదన..ఈ కేసులో ఎన్ఎంసీ తన నివేదికను సమర్పిస్తూ కౌన్సెలింగ్ పొడిగింపును తీవ్రంగా వ్యతిరేకించింది. మిగిలిపోయిన సీట్లలో అత్యధికం ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు చెందినవేనని, ప్రభుత్వ సీట్లు దాదాపు భర్తీ అయ్యాయని వివరించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం, నిర్దేశించిన తేదీ దాటిన తర్వాత అడ్మిషన్లు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో సీటు వస్తుందని ఆశపడిన వందలాది మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరానికి అవకాశం కోల్పోయారు.తదుపరి అవకాశం..సీటు రాని విద్యార్థులు వచ్చే ఏడాది జరిగే పరీక్షకు సిద్ధమవ్వడం తప్ప మరో మార్గం లేదు. ప్రైవేట్ కాలేజీల్లో సీట్లు మిగిలిపోవడానికి ప్రధాన కారణం అధిక ఫీజులేనని కోర్టు వ్యాఖ్యానించడం గమనార్హం. వైద్య విద్యలో క్రమశిక్షణ, సమయపాలన అత్యంత ముఖ్యమని సుప్రీం కోర్టు మరోసారి స్పష్టం చేసింది. సీట్లు మిగిలి పోయాయనే కారణంతో విద్యా సంవత్సరాన్ని వృథా చేయలేమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.

# ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం



హైదరాబాద్, మార్చి 24 : విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తుంగ బాలు డిమాండ్ చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై ఇవాళ బీఆర్ఎస్వీ నాయకులు అసెంబ్లీని ముట్టడించారు. దీన్ని అడ్డుకున్న పోలీసులు.. వారిని నాంపల్లి, పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్, తుంగ బాలు మాట్లాడుతూ.. ఉద్యమాలను అణిచివేయాలని చూడటం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యం అనిపించుకోదని అన్నారు. ఇది రాజ్యాంగ హక్కులను హరించడమే అని స్పష్టం చేశారు. ఇవాళ రాష్ట్రంలో రేవంత్ సర్కార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని మండిపడ్డారు. గురుకులాలను పట్టించుకోవడం లేదని.. ప్రభుత్వ బడులను గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.యూనివర్సిటీల్లో అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలన్న సోయి కూడా ఈ ప్రభుత్వానికి లేదని వారు విమర్శించారు. నిరుద్యోగుల, విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం సమీక్ష నిర్వహించాలని సూచించారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# మొయినాబాద్ డ్రగ్స్ కేసు: సిట్ విచారణలో సంచలన విషయాలు

హైదరాబాద్ , మార్చి 24 : బీఆర్ఎస్ తాండూరు మాజీ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డికి చెందిన మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంపై శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కేంద్రంగా సిట్ విచారణ ముమ్మరంగా సాగుతోంది. నిందితుల వాంగ్మూలాలు ఈ కేసును మరో మలుపు తిప్పాయి. ముగ్గురు నిందితులను విడివిడిగా విచారిస్తున్న సిట్ బృందం పలు సంచలన విషయాలను రాబట్టింది. ప్రధాన నిందితుడు రోహిత్ రెడ్డి గత ఏడాది కాలంగా క్రమం తప్పకుండా డ్రగ్స్ తీసుకుంటున్నట్లు సిట్ అధికారులు గుర్తించారు.తప్పుదోవ పట్టించిన కౌశిక్ రవి.ఈ కేసులో డ్రగ్స్ సరఫరా చేసిన అభిషేక్ సింగ్ అత్యంత కీలకంగా మారాడు. రోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు అతని డ్రైవర్ సిలివేరి శరత్, అవుటర్ రింగ్ రోడ్ వద్ద అభిషేక్ నుంచి డ్రగ్స్ సేకరించినట్లు సిట్ విచారణలో తేలింది. నిందితుల్లో ఒకరైన కౌశిక్ రవి, డ్రగ్స్ సిమ్లా నుంచి తెచ్చినట్లు పోలీసులకు చెప్పి దర్యాప్తును పక్కదారి పట్టించే ప్రయత్నం చేశాడు. అయితే, సిట్ తనదైన శైలిలో విచారించడంతో అసలు



విషయం బయటపడింది.మిస్టరీగా మారిన పెడ్లర్ అభిషేక్ సింగ్ పరారీ(డ్రగ్స్ పార్టీ వ్యవహారం బయటకు రాగానే పెడ్లర్ అభిషేక్ సింగ్ అదృశ్యమయ్యాడు. ఈ నెల 16 నుంచి తన కుమారుడు కనిపించడం లేదని అభిషేక్ తండ్రి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం అభిషేక్ పరారీలో ఉన్నాడని, అతనిని పట్టుకుంటే ఈ డ్రగ్స్ నెట్‌వర్క్‌లో ఉన్న మరికొంతమంది ప్రముఖుల పేర్లు బయటపడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. సిట్ తదుపరి చర్యలునిందితులను ఘటనా స్థలానికి తీసుకెళ్లి సీన్ రీ-కన్స్ట్రక్షన్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. నిందితుల మొబైల్ ఫోన్లలోని కాల్ డేటా, వాట్సాప్ చాట్‌లను ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపారు.

# బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డికి సీతక్క కౌంటర్

హైదరాబాద్, మార్చి 24: గత పదేళ్లుగా వికలాంగులు, వితంతువుల పెన్షన్లు పెంచలేదు కానీ. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ బీజేపీ నేతలపై తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మండిపడ్డారు. మంగళవారం తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ శాసన సభా పక్ష నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో మహేశ్వర్ రెడ్డికి సీతక్క కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కేంద్రం ఏ రకంగా మద్దతు ఇవ్వకున్నా ప్రజాసంక్షేమం కోసం తమ ప్రభుత్వం అధికంగా నిధులు వెచ్చిస్తుందన్నారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా.. కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తెచ్చే బాధ్యత మీకు లేదా? అంటూ వారిని సూటిగా ప్రశ్నించారు. వ్యవసాయంపై కేంద్రం నల్ల చట్టాలు తీసుకువస్తే.. దీనిపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాటం చేశారన్నారు. దాంతో కేంద్రం వెనక్కి తగ్గిందని సీతక్క గుర్తు చేశారు. దేశంలో బడా పారిశ్రామికవేత్తలకు చెందిన రూ.16 లక్షల కోట్లను రుణమాఫీ చేశారు కానీ రైతు



రుణమాఫీ మాత్రం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త రేషన్ కార్డు ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు. వడ్డీ లేని రుణాల మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ బీజేపీ నేతల వైఖరిని ఈ సందర్భంగా ఎండగట్టారు. బ్యాంకింగ్ రుణాల కింద రూ.58 వేల కోట్ల మంజూరు చేశామని సీతక్క గుర్తు చేశారు. అలాగే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్, సన్న వడ్లతోపాటు రూ. నాలుగున్నర లక్షల కోట్లతో ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నామని తెలిపారు. మీ ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలకు పని లేదన్నారు. రైతులకు ప్రతి నెల పెన్షన్స్ ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చిందన్నారు. అదే విధంగా విదేశాల్లోని నల్లధనాన్ని తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామని ప్రకటించారని చెప్పారు.రూ. 50కే లీటర్ పెట్రోల్ ఇస్తామన్నారని సీతక్క గుర్తు చేశారు. కానీ పెట్రోల్ ధరలు ఇష్టారాజ్యంగా పెంచారంటూ కేంద్రంపై నిప్పులు చెరిగారు. విభజన హామీలు నెరవేర్చకుండా వట్టిగా ప్రసంగిస్తే ఏం ఉపయోగం అంటూ బీజేపీ నేతలకు ఈ సందర్భంగా సీతక్క చురకలంటించారు. తెలంగాణ ప్రజలు చెల్లించే పన్నులు కావాలి కానీ.. ఆ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు మాత్రం పట్టవా అంటూ బీజేపీ నేతలను ఈ సందర్భంగా నిలదీశారు.గత ప్రభుత్వ తీరు వల్ల ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని సీతక్క స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆర్థిక చేయూతతో నాలుగు లక్షల 70 వేల మంది మహిళలు వ్యాపారాలు చేసుకుంటున్నారని వివరించారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేస్తామని సంకల్పంతో తాము పని చేస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఎగతాళి చేయడం మీకే చెల్లిందంటూ బీజేపీ శాసన సభ పక్ష నేత మహేశ్వరరెడ్డి తీరును ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఎండగట్టారు.

# పారిశ్రామిక రంగంలో మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ది చారిత్రాత్మక ఘట్టం




**అనకాపల్లి, మార్చి 24 :** అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ఏపీ పారిశ్రామిక రంగంలో చారిత్రాత్మక ఘట్టమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ( వ్యాఖ్యానిచారు. అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పా టుపై హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర తలరా తను మార్చునున్న మెగా స్టీల్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఇదని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద ఇంటి గ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌గా ఏపీ ప్రాజెక్ట్ రికార్డు సృష్టించనుందని తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.లక్షలాదివ ంందికి పైగా నిరుద్యోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనుం దని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. ఏటా 17 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగను ందని వివరించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఈ ప్రాజెక్ట్ కీలక మైలురాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషితో ఈ భారీ ప్రాజెక్ట్ సాకారమైందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఆర్సెలార్ మిట్టల్ – నిప్పన్ స్టీల్ ఇండియా ప్లాంట్ ఇంజిన్‌గా మారనుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# కేంద్రం ప్రత్యేక చొరవతో ఆర్డీటీపై తొలగిన అడ్డంకులు

**అమరావతి, మార్చి 24:** తెలుగు రాష్ట్రాల్లోని వేలాది గ్రామాల్లో ఆర్డీటీ (రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్) పేదలకు వివిధ రకాల సేవలు అందిస్తోందని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ కింద స్వచ్ఛంద సంస్థలకు విదేశాల నుంచి వస్తున్న నిధులను నిలిపివేస్తూ గతంలో తీసుకున్న నిర్ణయంతో ఈ సంస్థ సేవలకు అంతరాయం కలిగిందని ప్రస్తావించారు. పేదల కోసం అద్భుతమైన సేవలు అందిస్తున్న ఆర్డీటీకి విదేశీ నిధుల అంశంలో ఉన్న సమస్య పరిష్కరించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ పెట్టారు.ఆర్డీటీ సంస్థ అందిస్తున్న సేవలను వివరించి, ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర హోం మంత్రికి విజ్ఞప్తి చేయగా.. ఆయన చూపిన ప్రత్యేక చొరవతో నేడు అడ్డంకులు తొలగిపోయాయని తెలిపారు. ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ కింద నిధుల సేకరణకు ఆర్డీటీని కేంద్రం అనుమతించడం ద్వారా నిధుల రాకకు మార్గం సుగమం అయ్యిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ విన్నపాలను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ ట్రస్ట్ ద్వారా లబ్ధి పొందుతున్న లక్షలాది మంది పేద ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.కేంద్రంతో మంత్రి లోకేశ్ సంప్రదింపులు..ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యశాఖల మంత్రి నారా లోకేశ్ ఆర్డీటీ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ.. కేంద్ర హోం మంత్రిత్వ శాఖతో తాను జరిపిన సంప్రదింపుల గురించి వివరించారు. 'ఆర్డీటీకి విదేశీ నిధుల సేకరణలో ఉన్న సాంకేతిక ఇబ్బందులు తొలగిపోయాయి. కేంద్ర ప్రభుత్వం ఈ సంస్థ లైసెన్స్‌ను రెన్యువల్ చేసింది'. అని లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, అధికారులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేవారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా లోకేశ్ ట్వీట్ పెట్టారు.ఎన్నికల సమయంలో, ఆ తర్వాత కూడా ఆర్డీటీ సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూస్తానని మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీని నెరవేరుస్తూ, కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. ఈ నిర్ణయం వల్ల రాయల సీమ జిల్లాల్లో సామాజిక అభివృద్ధి మరింత వేగవంతం కానుంది. ప్రభుత్వాలు, సేవా సంస్థలు కలిసి పనిచేసినప్పుడు పేదలకు ఎంతటి మేలు జరుగుతుందో ఈ ఘటన ఒక నిదర్శనంగా నిలుస్తుంది.




# తెలుగు రాష్ట్రాలకు శుభవార్త.. ఆర్డీటీ సేవలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్




**అమరావతి, మార్చి 24 :** తెలుగు రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న ఆర్డీటీ కార్యకలాపాలు ఇకపై నిరంతరాయంగా కొనసాగనున్నాయి. ఆర్డీటీ సేవలు ఆగిపోకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వంతో ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ ప్రకారం ఆర్డీటీకి అవసరమైన అనుమతులు మంజూరయ్యాయి. దీంతో సంస్థకు ఎదురైన పరిపాలనా అడ్డంకులు తొలగిపోయాయి. ఆర్డీటీ డైరెక్టర్ మంచో ఫెర్రర్ స్థాపించిన ఈ సంస్థ ద్వారా దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాల్లో అందుతున్న సేవలు వెలకట్టలేనివి. 2031 వరకు ఎఫ్‌సీఆర్‌ఏ అనుమతి.. అనంతపురం జిల్లాతో పాటు యావత్ రాయలసీమ ప్రాంత అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ( కు కేంద్ర ప్రభుత్వం నుంచి పునరుద్ధరణ లభించడం ఒక చారిత్రాత్మక విజయంగా నిలిచింది.ఆర్‌డీటీకి ఊపిరిపో సిన కేంద్రం నిర్ణయం.

అనంతపురం జిల్లా సామాజిక, ఆర్థిక చిత్రపటాన్ని మార్చేసిన ఆర్డీటీ సంస్థకు ఉన్న అతిపెద్ద అడ్డంకి తొల గిపోయింది. విదేశీ నిధుల సేకరణకు అవస^రమైన ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం మార్చి 22, 2031 వరకు పొడిగిస్తూ అధికా రికంగా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. ముఖ్యమంత్రి చొరవ .ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, రాయలసీమతో పాటూ వెనుకబ డిన ప్రాంతాల అభివృద్ధికి ఆర్డీటీ ఎంత అవసరమో వివరించారు. నిలిచిపోతాయను కున్న అనేక సంక్షేమ పథకాలు ఇప్పుడు రెట్టింపు ఉత్సాహంతో కొనసాగనున్నాయి.కంద్ర ప్రభుత్వం నుంచి పునరుద్ధరణ లభించడం ఒక చారిత్రా త్మక విజయంగా నిలిచింది.మంత్రి నారా లోకేశ్ దౌత్యం..ఈ లైసెన్స్ పునరుద్ధరణ వెనుక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కృషి అనితరసాధ్యమైనది. ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యశాఖల మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా ఢిల్లీకి వెళ్లి, కేంద్ర హోం శాఖాధికారులు, మంత్రులతో భేటీ అయ్యారు. ఆర్డీటీ దశాబ్దాలుగా చేస్తున్న నిరుపమాన సేవలను వారికి వివరించి, సాంకేతిక ఇబ్బందులను తొలగించేలా ఒప్పించారు.

# రాయపూడి ఘటన.. ప్రమాదమా, కుట్రకోణమా.. విచారణ చేయండి

**అమరావతి, మార్చి 24 :** రాజధాని అమరావతిలోని ప్రాంతం రాయపూడిలో సోమవారం) రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు) సచివాలయంలో (మంగళవారం) రివ్యూ నిర్వహించారు. రాయపూడిలో హెచ్‌వోడీ టవర్ల నిర్మాణం వద్ద మెగా సంస్థకు చెందిన ప్లాస్టిక్ పైపులు రాత్రి దగ్ధమైన ఘటనపై ప్రాథమిక సమాచారాన్ని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. రాజధాని ప్రాంతంలో తరుచూ అగ్రిప్రమాదాలు జరగడంపై సీఎం అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రమాదమా, కుట్రకోణం ఉందా అనే విషయంలో సమగ్ర విచారణ జరపాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే మూడు ఘటనల్లో వివిధ కాంట్రాక్టు సంస్థలకు చెందిన నిర్మాణ సామగ్రి దగ్ధమైందని తెలిపారు. ఈరోజు సాయంత్రం సీఆర్డీఏ అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తామని సీఎం



చంద్రబాబు పేర్కొన్నారు.ఏం జరిగిందంటే..రాజధాని అమరావతిలోని రాయపూడి వద్ద నూతనంగా నిర్మిస్తున్న అఖిల భారత సర్వీస్ అధికారుల టవర్ల సమీపంలో పైపులు కాలిపోయాయి. ఇది ప్రమాదమా లేక కుట్రకోణమా అనే దానిపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఇటీవల వెలగపూడి సమీపంలో సీడ్ యాక్సిస్ రోడ్ వద్ద కొందరు ఉద్దేశపూర్వకంగా పైపులకు నిప్పుపెట్టినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# నంద్యాలలో ఫుడ్ పాయిజన్.. 60 మందికి అస్వస్థత

**నంద్యాల, మార్చి24:** నంద్యాలలోని వైఎస్ఆర్ నగర్ బుడగ జంగాల కాలనీలో ఫుడ్ పాయిజన్ కలకలం రేగింది. వివాహంలో మిగిలిన ఆహారాన్ని బుడగ జంగాల కాలనీ వాసులకు పెళ్లి తరపు వారు పంచిపెట్టారు. ఈ ఆహారాన్ని తిన్న కాలనీలోని 60 మంది అస్వస్థతకు గురయ్యారు. దీంతో వారిని చికిత్స నిమిత్తం నంద్యాలలోని ఆసుపత్రికి తరలించారు. వారిలో 10 మంది చిన్నారులు ఉన్నారు. బాధితుల్లో ఒక మహిళ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే మున్సిపల్ కమిషనర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు ఆసుపత్రికి చేరుకుని, పరిస్థితిని సమీక్షించారు.ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. ఇది ఫుడ్ పాయిజనా? లేకుంటే..



తాగు నీటిలో ఏమైనా తేడా ఉందా? అనే కోణంలో పరీక్షలు నిర్వహిస్తున్నామని అధికారులు వివరించారు. ఈ ఘటనపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బాధిత కుటుంబ సభ్యులకు అధికారులు స్పష్టం చేశారు. బాధితులకు మరింత మెరుగైన వైద్యం అందిస్తామనిసం దర్భంగావారికిఅధి కారులు భరోసా ఇచ్చారు

# వైసీపీని వీడని నంబర్-11 బలాబలాల ఆధారంగా నంబర్ల కేటాయింపు

**ఢిల్లీ, మార్చి 24 :** ఢిల్లీలోని పార్లమెంటు భవనంలో గదుల కేటాయింపు వ్యవహారం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 11 అనే సంఖ్యకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధం ఈ ఘటనతో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది.కొత్త పార్లమెంటు భవనంలో ఆయా పార్టీల బలాబలాలను చూసి స్పీకర్ కార్యాలయం గదులను కేటాయిస్తుంది. అయితే వైసీపీ ఎంపీలకు కేటాయించిన గది నంబర్ వారిని తీవ్ర కలవరానికి గురిచేసింది. స్పీకర్ కార్యాలయం మొదట వైసీపీకి మొదటి అంతస్తులో 11వ నంబర్ గదిని కేటాయించింది. ఈ నంబర్ చూడగానే వైసీపీ ఎంపీలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ కేవలం 11 స్థానాలకే పరిమితమైంది. సోషల్ మీడియాలో నెటిజన్లు వైసీపీని 11 అంటూ ఎద్దేవా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు పార్లమెంటులో కూడా అదే నంబర్ రావడం ఫ్యాన్ పార్టీ నేతలను విస్మయానికి




గురిచేసింది.స్పీకర్‌తో భేటీ.. స్పీకర్ ఆశ్చర్యం. తమకు ఇచ్చిన గది నంబర్ మార్చాలని కోరుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ ఎంపీలు హుటాహుటిన స్పీకర్‌ను కలిశారు. 11వ నంబర్ గదిని ఎందుకు వద్దంటున్నారని స్పీకర్ ప్రశ్నించగా.. ఆ నంబర్ తమకు కలిసి రావడం లేదని, ఏపీలో తమ పార్టీ గెలిచిన సీట్ల సంఖ్య కూడా అదే కావడంతో అందరూ హేళన వివరించారు.గది నంబర్ మార్పు.ఆ పార్టీ ఎంపీల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న స్పీకర్, వారికి 12వ నంబర్ గదిని కేటాయించారు. దీంతో వైసీపీ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. రాజకీయాల్లో సంఖ్యాశాస్త్రం సెంటిమెంట్లకు ఎంత ప్రాధాన్యం ఉంటుందో ఈ ఘటన మరోసారి నిరూపిస్తోంది. ఒకప్పుడు 151 సీట్లతో రికార్డు సృష్టించిన పార్టీ, ఇప్పుడు 11 అనే అంకెను చూసి భయపడటం విచిత్రమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.టీడీపీకి 9వ నంబర్.మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ (ంఞా)కి పార్లమెంటు మొదటి అంతస్తులో 9వ నంబర్ గదిని కేటాయించారు. కూటమి ప్రభుత్వంలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోండటంతో, ప్రధానమైన ఒకటి వారికి దక్కింది.

# ఏప్రిల్‌లో గృహ నిర్మాణ లబ్ధిదారుల అర్హుల జాబితా.. ఒక్కో ఇంటికి రూ.2.39 లక్షలు:




**అమరావతి, మార్చి 24 :** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతల్లోని పేదల ఇళ్ల నిర్మాణానికి సంబంధించి మంత్రి కొలుసు పార్థసారథి కీలక ప్రకటన చేశారు. ప్రధాన మంత్రి ఆవాస యోజన 2.0 పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల కోసం మొత్తం 10 లక్షలమంది దరఖాస్తు చేసుకున్నారని.. వీరిలో 6.50లక్షలమందిని అర్హులుగా గుర్తించామన్నా రు. ఈ జాబితాలను కేంద్రానికి పంపించామని. వచ్చే నెలలో ఆమోదం లభించే అవకాశం ఉందన్నారు. కేంద్రం కూడా ఈ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే లబ్ధిదారుల్ని ఫైనల్ చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆర్టీజీఎస్‌పై సమీక్షలో పాల్గొన్న తర్వాత మంత్రి మాట్లాడారు. పీఎంఏవై కింద ఎంపికైన లబ్ధిదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రూ.2.39 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందుతుందన్నారు. పీఎంఏవై పథకం కింద పట్టణ ప్రాంతాల్లో పేదలు ఇళ్ల కోసం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షలు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరా, అకాల వర్షాలతో సంభవించిన పంట నష్టంపైనా సమీక్ష చేశారు. యుద్ధం కారణంగా గ్యాస్ కొరత ఉందని.. కేంద్రం ప్రధానమంత్రి ఆవాస యోజన 2.0 పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో పేదల ఇళ్ల నిర్మాణ కోసం దరఖాస్తుల్ని స్వీకరించింది. ఏపీలో మొత్తం 10 లక్షల మంది ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు.. వీరిలో 6.50 లక్షలమందితో ప్రభుత్వం జాబితాను కేంద్రానికి పంపింది. అయితే కేంద్రం తుది జాబితాకు వచ్చే నెలలో ఆమోదం తెలుపుతుందని మంత్రి పార్థసారథి అంటున్నారు.ప్రత్యామ్నాయ ఇంధనాల వైపు మళ్లడమే సరైన పరిష్కారమ్నారు సీఎం. పీఎన్జీ (పైప్డ్ నేచురల్ గ్యాస్), ఇండక్షన్ స్టవ్‌లు, విద్యుత్ పరికరాల వినియోగం పెరిగేలా చూడాలని సూచనలు చేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ప్రతి ఇంటికి పీఎన్జీ కనెక్షన్లు ఇచ్చేలా కార్యాచరణ చేపట్టా ఓలన్నారు. శ్రీకాకుళం – కాకినాడ పైప్ లైన్ పునరుద్ధరణపై కేంద్ర మంత్రికి లేఖ రాయాలని ఆదేశించారు. వచ్చే మంత్రివర్గ సమావేశానికి 'నేచురల్ గ్యాస్ పాలసీ ఫర్ ప్రమోషన్ ఇన్ కమర్షియల్ సెక్టార్' విధానాన్ని తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా నష్టాలపై ఈ నెల 26వ తేదీ నాటికి నివేదికలు రూపొందించాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ నెల 29 వరకు రైతు సేవా కేంద్రాల్లో జాబితాలను ప్రదర్శించాలన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లు 31 నాటికి తుది జాబితాలు ప్రభుత్వానికి పంపాలన్నారు. తిరుమల, టీటీడీపై కూడా చంద్రబాబు సమీక్ష చేశారు. ఇటీవల కాలంలో టెక్నాలజీ వినియోగించడంతో తిరుమలలో దర్శనాల సంఖ్య పెరిగిందన్నారు సీఎం. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా.. ఏఐ సాయంతో తిరుమలలో క్యూలైన్లు, భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో భక్తులు క్యూలైన్లలో వేచి ఉండే సమయం తగ్గిందన్నారు. 20 శాతం వరకు భక్తులు అదనంగా దర్శనాలు చేసుకునే అవకాశం లభించిందన్నారు. శ్రీవారి భక్తులు ప్రసాదం పవిత్రత, రుచి పెరగడంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. తిరుమలలో అందుబాటులోకి వచ్చిందని.. తిరుమల ప్రసాదాల్లో న్యూట్రిషినల్ విలువలు, పదార్థాల క్వాలిటీ చెక్ ద్వారా కల్తీకి ఆస్కారం ఉండదన్నారు చంద్రబాబు.

# విజయవాడలో భారీ ఉగ్ర కుట్ర భగ్నం ఐసిస్ నెట్‌వర్క్ గుట్టురట్టు




**విజయవాడ, మార్చి 24 :** విజయవాడలో ముగ్గురు యువకుల అరెస్టుతో దేశవ్యాప్త ఉగ్రవాద నెట్‌వర్క్ గుట్టురట్టయింది. ఇది కేవలం స్థానిక అంశం మాత్రమే కాక, అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న భద్రతాపరమైన విషయమని పోలీసులు గుర్తించారు. విజయవాడ వంటి ప్రశాంతమైన నగరంలో ఇలాంటి నెట్‌వర్క్ బయటపడటం భద్రతా సంస్థలను అప్రమత్తం చేసింది. ప్రస్తుతం 42 మంది సభ్యుల కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. విజయవాడలో పట్టుబడిన ముగ్గురు యువకులను విచారించగా, వారు సామాన్య నేరస్థులు కాదని, దేశవ్యాప్త, అంతర్జాతీయ ఉగ్రవాద సానుభూతిపరులతో సంబంధాలు కలిగి ఉన్నారని తేలింది. వీరి వెనుక ఉన్న భారీ నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు ఏడు రాష్ట్రాల్లో పోలీసులు సోదాలు నిర్వహిస్తున్నారు. వీరిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో సంచలన అంశాలు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దేశంలోని 7 రాష్ట్రాలు(ఢిల్లీ, రాజస్థాన్, బీహార్, తెలంగాణ) వంటి ప్రాంతాలకు చెందిన సుమారు 42 మంది యువకులతో ఒక రహస్య సోషల్ మీడియా గ్రూప్ నడుస్తోంది. ఈ గ్రూప్ ద్వారా ఐసిస్ , కిలాఫత్ ఐడియాలజీని వ్యాప్తి చేస్తున్నారు. వీరంతా ఆల్ మాలిక్ ఇస్లామిక్ యూత్ పేరుతో కార్యకలాపాలు సాగిస్తున్నారు. భారతదేశాన్ని ఇస్లామిక్ స్టేట్‌గా మార్చాలనేది వీరి ప్రధాన సంభాషణల సారాంశమని పోలీసులు గుర్తించారు. జాతీయ జెండా స్థానంలో ఐసిస్ జెండాను పెట్టి ఫొటోలు దిగడం వీరి తీవ్రవాద ధోరణికి నిదర్శనమని పోలీసులు తెలిపారు.అంతర్జాతీయ సంబంధాలు, శిక్షణ..పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్ వంటి దేశాల్లో ఉన్న ఉగ్రవాద సంస్థలతో వీరు నిరంతరం సంప్రదింపుల్లో ఉన్నారు. భారతీయ యువతను జిహాదీ వైపు మళ్లించి, శిక్షణ కోసం విదేశాలకు పంపేందుకు ఈ ముగ్గురు యువకులు ప్రోత్సహిస్తున్నట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. వీరి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లలో కీలకమైన ఆడియో క్లిప్పింగ్‌లు, జిహాదీ మెసేజ్‌లు లభించాయి.

## క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు: సుప్రీంకోర్టు సంచలన తీర్పు




**న్యూఢిల్లీ:** మతం మారిన వారి ఎస్సీ హోదాకు సంబంధించి సుప్రీం కోర్టు తాజాగా కీలక తీర్పు వెలువరించింది. క్రిస్టియన్ మతంలోకి మారాక ఎస్సీ హోదా ఉండదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలు కాకుండా ఇతర మతాల్లోకి మారితే ఎస్సీ (రాజ) హోదా వర్తించదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. గుంటూరు జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్‌గా పనిచేస్తున్న వ్యక్తిపై దాడికి సంబంధించి ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసులో సుప్రీం కోర్టు ఈ తీర్పు వెలువరించింది. ఫిర్యాదుదారుడు దశాబ్ద కాలంగా పాస్టర్‌గా ఉంటున్నారని, ఘటన జరిగిన సమయంలోనూ ప్రార్థనలు చేస్తున్నారని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతంలో కుల వ్యవస్థకు తావులేదని, కాబట్టి అట్రాసిటీ చట్టం కింద ఫిర్యాదు చేసే హక్కు ఉండదని పేర్కొంది. ఫిర్యాదుదారుడికి తహశీల్దార్ ఇచ్చిన కుల ధ్రువీకరణ పత్రం ఉన్నప్పటికీ, మత మార్పిడి తర్వాత ఆ రక్షణ పొందేందుకు అర్హత ఉండదని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. క్రైస్తవ మతంలోకి మారి, ఆ ఆచారాలను పాటిస్తున్న వ్యక్తి షెడ్యూల్డ్ కుల సభ్యుడిగా కొనసాగలేరని స్పష్టం చేసింది. రాజ్యాంగం (షెడ్యూల్డ్ కులాలు) ఆర్డర్, 1950 ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందని సుప్రీం కోర్టు ధర్మాసనం పేర్కొంది. క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తికి ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీ నిరోధక) చట్టం కింద రక్షణ లభించదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అధికారికంగా ఒక మతంలో కొనసాగుతూ మరొక మతాన్ని ఆచరించే వారిపై చర్యలు సాధ్యం కావని.. 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' డైరెక్టర్ కోగంటి భానుప్రకాష్.. ఎక్స్ వేదికగా తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## మళ్లీ జేడీయూ చీఫ్‌గా నీతీశ్ కుమార్ ఎన్నికవరుసగా నాలుగోసారి


**న్యూ ఢిల్లీ :** జేడీయూ జాతీయ అధ్యక్షుడిగా నీతీశ్ కుమార్ మళ్లీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కీలకమైన పార్టీ పదవి కోసం కేవలం ఆయన ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారం (మార్చి 24న) ఉదయం 11 గంటలకు ముగిసింది. దీంతో ఆయనే మళ్లీ జేడీయూ జాతీయ అధ్యక్షుడు కావడం ఖరారైంది. ఈమేరకు వివరాలతో జేడీయూ ఓ పత్రికా ప్రకటనను విడుదల చేసింది. మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు నీతీశ్‌కు ఎన్నిక పత్రాన్ని అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. జేడీయూ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మాజీ రాజ్యసభ ఎంపీ అనీల్ ప్రసాద్ హెగ్డే ఎన్నిక పత్రాన్ని నీతీశ్‌కు ప్రదానం చేస్తారని తెలిపింది. ఈ కార్యక్రమంలో జేడీయూ పార్లమెంటరీ పార్టీ నేత సంజయ్ కుమార్ ఝా, కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లలన్ సింగ్), రాష్ట్ర మంత్రి శ్రవణ్ కుమార్, ఇతర సీనియర్ నేతలు పాల్గొంటారని పేర్కొంది. వరుసగా నాలుగోసారి జేడీయూ చీఫ్ పదవిజేడీయూ జాతీయ అధ్యక్ష పదవికి నీతీశ్ ఎన్నిక కావడం వరుసగా ఇది నాలుగోసారి. ఆయన తొలిసారిగా 2016లో శరద్ యాదవ్ స్థానంలో జేడీయూ అధ్యక్ష బాధ్యతలను చేపట్టారు. ఇక 2019లో రెండోసారి




ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2023 డిసెంబర్‌లో లలన్ సింగ్ రాజీనామా తర్వాత మూడో సారి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పుడు 2026 మార్చిలో నాలుగోసారి పార్టీ చీఫ్‌గా ఎన్నికయ్యారు. ఈ కొత్త పదవీకాలం 2028 వరకు కొనసాగుతుంది. 20 ఏళ్ల సీఎం పదవికి వీడ్కోలు : ఇక జాతీయ రాజకీయాల్లోకిమార్చి 16నే రాజ్యసభ ఎంపీగా నీతీశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజ్యసభకు ఎన్నికైనప్పటికీ, నిబంధనల ప్రకారం మరో ఆరు నెలల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగొచ్చు. కానీ ఆయన ఈ నెలాఖరులోగా సీఎం పదవికి రాజీనామా చేసి, ఏప్రిల్ 10న రాజ్యసభ సభ్యుడిగా బాధ్యతలను స్వీకరించే అవకాశాలు ఉన్నాయి. దీంతో నీతీశ్ 20 ఏళ్ల ముఖ్యమంత్రి పదవీకాలం ముగియనుంది. రాజ్యసభ ఎంపీ పదవిని స్వీకరించడం ద్వారా నీతీశ్ కుమార్ లోక్‌సభ, రాజ్యసభ, విధానసభ, విధాన పరిషత్ ఇలా నాలుగు సభల్లోనూ సభ్యునిగా పనిచేసిన అరుదైన గౌరవాన్ని పొందుతారు.మా విన్నపం వల్లే నీతీశ్ నామినేషన్ : సంజయ్ కుమార్ ఝాఇటీవలే జేడీయూ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్ ఝా కీలక వ్యాఖ్యలు చేశారు. జేడీయూ జాతీయ అధ్యక్ష పదవి కోసం నీతీశ్ కుమార్ తరఫున తామే నామినేషన్‌ను దాఖలు చేశామని ఆయన వెల్లడించారు. కేవలం పార్టీ నేతల విన్నపం మేరకే మళ్లీ పార్టీ పగ్గాలను చేపట్టేందుకు నీతీశ్ సిద్ధమయ్యారని స్పష్టం చేశారు. బిహార్ వికాసం కోసం జేడీయూను నీతీశ్ నడపాలి : రామ్‌నాథ్ ఠాకూర్నీతీశ్ కుమారే తమ పార్టీ అధినేత అని జేడీయూ రాజ్యసభ ఎంపీ రామ్‌నాథ్ ఠాకూర్ తెలిపారు. పార్టీ కార్యకర్తల అభీష్టం మేరకే మళ్లీ పార్టీ పగ్గాలను ఆయన చేపడుతున్నారని చెప్పారు. బిహార్ వికాసం కోసం జేడీయూను జాతీయ స్థాయిలో నీతీశ్ నడపాల్సిన అవసరం ఉందన్నారు. జేడీయూకు కేసీ త్యాగి గుడ్‌బైజేడీయూ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన సీనియర్ నేత కేసీ త్యాగి మార్చి 17న పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయన మార్చి 22న రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్‌డీ) పార్టీలో చేరారు. కేసీ త్యాగికి ఆర్ఎల్‌డీ చీఫ్, కేంద్ర మంత్రి జయంత్ చౌదరి స్వాగతం పలికారు. తాజాగా కేసీ త్యాగి మీడియాతో మాట్లాడుతూ తనకు, నీతీశ్ కుమా ర్‌కు ఎలాంటి వ్యక్తిగత గ్యాప్ లేదని తేల్చి చెప్పారు.

## మిడిల్ ఈస్ట్‌లో వార్ ఆపేందుకు పాక్ మధ్యవర్తిత్వం!- 'విశ్వగురు' మోదీకి తిరస్కారమన్న కాంగ్రెస్

**న్యూ ఢిల్లీ :** అమెరికా- ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు పాకిస్థాన్ మధ్యవర్తిగా వ్యవహరిస్తోందని వచ్చిన కథనాలపై కాంగ్రెస్ స్పందించింది. ఈ నివేదికలు నిజమైతే భారత్‌కు తీవ్రమైన ఎదురుదెబ్బ అని పేర్కొంది. అలాగే స్వయం ప్రకటిత విశ్వగురు అయిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి తీవ్రమైన తిరస్కారమని ఎద్దేవా చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్) జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇదంతా మోదీ వల్లే జరిగింది : జైరాం రమేశ్ పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంఘర్షణను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తీరును, భారతదేశ దౌత్య వైఖరిని కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ తీవ్రంగా తప్పుపట్టారు. ఇటీవలి పరిణామాలు దేశానికి తీవ్రమైన ఎదురుదెబ్బ అని తెలిపారు. "ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థలు అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య యుద్ధాన్ని ఆపేందుకు మధ్యవర్తిత్వం వహిస్తున్న దేశాల్లో పాకిస్థాన్ ఒకటి అని కథనాలు రాసుకొచ్చాయి. ఈ కథనాలు నిజమైతే ఇదంతా స్వయం ప్రకటిత విశ్వగురు భారత ప్రధాని నరేంద్ర మోదీ వల్లే జరిగింది" అని జైరాం రమేశ్



పేర్కొన్నారు. "ఆపరేషన్ సింధూర్‌లో పాక్‌పై భారత్ సైన్యం విజయం సాధించింది. ఆ తర్వాత పాకిస్థాన్ దౌత్య సంబంధాలు, కథన నిర్వహణ మోదీ ప్రభుత్వం కంటే చాలా మెరుగ్గా ఉందనేది సుస్పష్టం. 2025 ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడులు తర్వాత రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన వ్యక్తిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆప్యాయంగా పదే పదే ఆలింగనం చేసుకున్నారు. అంతేకాకుండా ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌కు వైట్ హౌస్‌లో రెండుసార్లు ఆతిథ్యం ఇచ్చారు. పాకిస్థాన్ పాలకవర్గం యూఎస్ అధ్యక్షుడు ట్రంప్ సన్నిహిత వర్గంతో సౌకర్యవంతమైన సంబంధాన్ని పెంచుకుంది."-- జైరాం రమేశ్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్)'మోదీ అనాలోచిత ఇజ్రాయెల్ పర్యటన కారణంగానే'అలాగే ప్రధాని మోదీ ఇటీవలే చేసిన ఇజ్రాయెల్ పర్యటనలపై కూడా జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడులు ప్రారంభం కావడానికి కేవలం రెండు రోజుల ముందు నరేంద్ర మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించారని పేర్కొన్నారు. ఇదొక అనాలోచిత పర్యటన అని ఎద్దేవా చేశారు. మన దేశ రాజకీయ చరిత్రలో ఈ పర్యటన ఒక అత్యంత వినాశనకరమైన ఎంపికగా నిలిచిపోతుంద న్నారు. భారత్ మధ్యవర్తిత్వం వహించగలిగిన, వహించాల్సిన స్థితి నుంచి ఈ పర్యటన మనల్ని వెనక్కి తగ్గించిందని ఆరోపించారు. ఇజ్రాయెల్ పర్యటనతో ప్రధాని మోదీ అతి చనువు దారు ణంగా బట్టబయలైందని, అందుకు దేశం మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందన్నారు. పాక్ మధ్యవర్తిత్వం కథనాలను ఖండించిన వైట్‌హౌస్‌కాగా ఇరాన్-యూఎస్ శాంతి చర్చలు కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జారెడ్ కుష్నె ర్‌లు త్వరలో ఇరాన్ ప్రతినిధులతో ఇస్లామా బాద్‌లో భేటీ కానున్నట్లు అంతర్జాతీయ మీడి యాలో వచ్చిన కథనాలపై అమెరికా అధ్యక్షుడి కార్యాలయం శ్వేతసౌధం స్పందించింది. ఈ వార్తలను వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ ఖండించారు. ప్రస్తుతం అస్థిర పరిస్థితులు కొనసాగుతున్నందున ఇరాన్ ప్రతినిధులతో చర్చలపై అమెరికా ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. దౌత్య చర్చలు సున్నితమైన అంశమని దీనిపై తప్పుడు వార్తల ప్రచారం సరికాదన్నారు. తాము అధికారికంగా ప్రకటించేవరకు చర్చలపై వచ్చే యుద్ధాన్ని పూర్తిగా నిలిపివేసే విషయమై ఇరాన్‌తో రెండు రోజులుగా చర్చలు ఫలప్రదంగా సాగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం ప్రకటించారు. ఈ క్రమంలో ఇరాన్ ఇంధన మౌలిక సదుపాయాలు, విద్యుత్ కేంద్రాలపై దాడులను ఐదు రోజుల వరకు వాయిదా వేయాలని తమ బలగాలను ఆదేశించినట్లు తెలిపారు. ని, వాటి ఫలితంపై ఆధారపడి భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని అన్నారు. ఇరాన్‌పై దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు భారీగా తగ్గాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 13 శాతం మేర పతనమై 96 డాలర్లకు చేరుకుంది.

## లోక్‌సభ సీట్ల పెంపు.. తెలంగాణలో ఎన్ని సీట్లు.. ఏ రాష్ట్రంలో ఎన్ని సీట్లు పెరుగుతాయంటే

**న్యూ ఢిల్లీ:** త్వరలో అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానలను, అలాగే పార్లమెంట్ స్థానాలను కేంద్రం పెంచ బోతున్న సంగతి తెలిసిందే. అటు అసెంబ్లీలలో, ఇటు పార్లమెంట్‌లో 50 శాతం సీట్లను కేంద్రం పెంచబోతుంది. అలాగే, 2029 ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ కోటాను కూడా అమలు చేయనున్నారు. ఇక ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 ఎంపీ సీట్లు 816 సీట్లుగా మారుతాయి. తెలంగాణ అసెంబ్లీకి సంబంధించి 119 స్థానాలుండగా, ఈ సంఖ్య 2029లో 179కి చేరుతుంది. అలాగే తెలంగాణలో ప్రస్తుతం 17 ఎంపీ స్థానాలుండగా, వీటి సంఖ్య 26కు చేరనుంది. ఎంపీ సీట్లకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఎన్ని స్థానాలు దక్కుతాయో చూద్దాం. యూపీలో ప్రస్తుతం ఉన్న 80 ఎంపీ సీట్లు 120కి, మహారాష్ట్రలో 48 నుంచి 72కు, పశ్చిమ బెంగాల్‌లో 42 నుంచి 63కు, బిహార్‌లో 40 నుంచి 60కి, మధ్యప్రదేశ్‌లో 29 నుంచి 44కు, రాజస్థాన్‌లో 25 నుంచి 38కి, గుజరాత్‌లో 26 నుంచి 39కి, ఒడిశాలో 21 నుంచి 32కి, ఝార్ఖండ్‌లో 14 నుంచి 21కి, అసోంలో 14 నుంచి 21కి, పంజాబ్‌లో 14 నుంచి 21కి, ఛత్తీస్‌గడ్‌లో 11 నుంచి 17కు, హరియాణాలో 10 నుంచి 15కు, ఢిల్లీలో 7 నుంచి 11కు, జమ్మూ-కాశ్మీర్‌లో 5 నుంచి



8కి, ఉత్తరాఖండ్‌లో 5 నుంచి 8కి సీట్లు, హిమాచల్ ప్రదేశ్‌లో 4 నుంచి 6కు, గోవాలో 2 నుంచి 3 సీట్లకు పెరగనుండగా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, మిజోరం, మణిపూర్, త్రిపుర, మేఘాలయ రాష్ట్రాలు అన్నింట్లో రెండేసి సీట్లుండగా, ఇప్పుడు 3 సీట్లు అవుతాయి. అంటే కేంద్ర పాలిత ప్రాంతాలు, చిన్న రాష్ట్రాల్లో ఇప్పటిదాకా 20 ఎంపీ సీట్లుండగా, ఇకపై 30 సీట్లు అవుతాయి. ఇక దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించి తెలంగాణలో 17 నుంచి 26కు, తమిళనాడులో 39 సీట్లుండగా 59కి, కర్ణాటకలో 28 సీట్లుండగా 42కు, ఏపీలో 25 సీట్ల నుంచి 38కి, కేరళలో 20 నుంచి 30కి పెరుగుతాయి. అలాగే నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు కూడా వర్తిస్తాయి. ఇప్పటివరకు లోక్‌సభలో 84 ఎస్సీ రిజర్వుడ్ సీట్లుండగా వీటి సంఖ్య 126కు పెరగనుంది.

## మోదీ, అమిత్ షా సహా ప్రముఖులకు బాంబు బెదిరింపు మెయిల్



**న్యూ ఢిల్లీ :** దేశంలోని ప్రముఖులను హతమారుస్తామంటూ ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు ఒక బెదిరింపు ఈ మెయిల్ వచ్చింది. దీంతో ఈ అంశంపై భద్రతా సిబ్బంది, అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు చేపట్టారు. మంగళవారం తనకు బెదిరింపు మెయిల్ వచ్చిందని స్పీకర్ విజేందర్ గుప్తా అధికారులకు తెలిపారు. దేశంలోని ప్రముఖులను హతమారుస్తామని పేర్కొంటూ ఆ మెయిల్ వచ్చింది. అందులో ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జై శంకర్, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఢిల్లీ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సందు వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. అలాగే ఢిల్లీ అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్‌లకు కూడా బాంబు బెదిరింపు వచ్చింది. దీనిపై సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది, అధికారులు వెంటనే అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్లలో బాంబ్ స్క్వాడ్‌తో, డిస్పోజబుల్ టీమ్స్‌తో తనిఖీలు చేపట్టారు. అసెంబ్లీ ప్రాంగణం, మెట్రో స్టేషన్ పరిసరాల్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ప్రాంతం మొత్తం హై అలర్ట్ కొనసాగిస్తున్నారు. బెదిరింపులు రావడం సహజమే అని, అలాగని వాటిని తేలిగ్గా తీసుకోలేమని, అందుకే భద్రతను కట్టుదిట్టం చేశావని ఢిల్లీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్ట్ అన్నారు. ఈ బెదిరింపులపై తామేమీ భయపడటం లేదని, అసెంబ్లీ సమావేశాలు యథావిధిగా కొనసాగు తున్నాయని ఆయన తెలిపారు. పరిస్థితి అదుపులోనే ఉందని, భద్రత విషయంలో ఎలాంటి ఆందోళనా అవసరం లేదని బీజేపీ ఎమ్మెల్యేలు అన్నారు.

## బంగాల్‌పై మోదీ లేనిపోని ఆరోపణలు- రాష్ట్రంలో మానవతా ప్రభుత్వమే ఉంది



**బంగాల్ :** బంగాల్‌ను దూషించేందుకు జాతీయ టీవీ ఛానళ్లనూ ప్రధాని మోదీ వాడుకుంటున్నారని బంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. బంగాల్‌ను, ఇక్కడ ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని దూషించేందుకు రాజకీయ సభలకే ప్రధానమంత్రి పరిమితం కావడం లేదని, జాతీయ టీవీ ఛానళ్లనూ ఇందుకు వేదికగా చేసుకుంటున్నారని ఆమె మండిపడ్డారు. ఈమేరకు సీఎం మమత ఒక ట్వీట్ చేశారు. సారీ మిస్టర్ మోదీ, మీరు అనుకుంటున్న విధంగా బంగాల్‌లో నిరంకుశ ప్రభుత్వం లేదని దీదీ తేల్చి చెప్పారు. తమ రాష్ట్రంలో మానవతా భావన కలిగిన ప్రభుత్వమే ఉందని స్పష్టం చేశారు. బీజేపీకి చెందిన డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ద్వేషాన్ని ప్రాతిపదికగా చేసుకుంటుందని, కానీ బంగాల్ ప్రభుత్వం రాష్ట్ర ఆత్మగౌరవం ప్రాతిపదికగా పనిచేస్తుందని మమతా బెనర్జీ పేర్కొన్నారు. మోదీకి దీదీ 3 ప్రశ్నలివీ' 'బంగాల్‌లో ఆయుష్మాన్ భారత్, ఆవాస్ యోజన, తేయాకు తోటల కార్మికుల సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని ప్రధాని మోదీ తాజాగా ఆరోపించారు. నేను దీనిపై ప్రధానిని మూడు సింపుల్ ప్రశ్నలు అడుగుతున్నాను. ఆయుష్మాన్ భారత్ స్కీం ద్వారా ప్రజలు వైద్యసేవలను పొందడానికి చాలా రకాల అర్హతలను కలిగి ఉండాలి. పూర్తిస్థాయిలో బంగాల్ ప్రభుత్వ బడ్జెట్‌తో అమలవుతున్న స్వాస్థ్య సాథీ స్కీం 8.51 కోట్ల మంది ప్రజలు, 2.45 కోట్ల కుటుంబాలను కవర్ చేస్తున్నప్పుడు, ఆయుష్మాన్ భారత్‌ను అమలు చేయాల్సిన అవసరం ఏముంది ? ఆవాస్ యోజన కింద విడుదల చేయాల్సిన రూ.24,275 కోట్లను కేంద్ర ప్రభుత్వం ఎందుకు నిలిపివేసింది ? దీనివల్ల బంగాల్‌లోని 12 లక్షల కుటుంబాలు ఇళ్లను నిర్మించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఒకవేళ మీ(ప్రధాని) వాదనే నిజమైతే, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి నప్పటి నుంచి ఇప్పటిదాకా బంగాల్‌కు విడుదల చేసిన నిధుల వివరాలతో శ్వేతపత్రాన్ని ఎం దుకు రిలీజ్ చేయలేదు ? బంగాల్‌లోని తేయా కు కార్మికుల సంక్షేమం కోసం 2021లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన రూ.1000 కోట్ల ప్యాకేజీకి ఏమైందో చెప్పండి ? వాటిలో ఒక్క రూపాయిని కూడా ఎందుకు రిలీజ్ చేయలేదో క్లారిటీ ఇవ్వండి" అని సీఎం మమతా బెనర్జీ ప్రశ్నలు సంధించారు. "మోదీజీ ఇతరులను ద్వేషించడం, తిరస్కరించడం అనే ప్రాతిపదికలపై మీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం నడుస్తుంది. , ఆత్మగౌరవం ప్రాతిపదికన పనిచేసే ప్రభుత్వం ఉంది" అని మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్ తర్వాత తొలి సప్లిమెంటరీ ఓటర్ల జాబితా విడుదలఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ తర్వాత బంగాల్‌లో తొలి సప్లిమెంటరీ ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం సోమవారం రాత్రి విడుదల చేసింది. ఇందులో పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల జాబితాలను పొందుపరిచారు. ఈ జాబితాను ఈసీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఫిబ్రవరి 28న ప్రచురించిన తుది ఓటర్ల జాబితాలోని దాదాపు 60 లక్షల మంది ఓటర్ల పేర్లపై దర్యాప్తు జరుగుతోందని ఈసీ తెలిపింది. వీటిపై విచారణ కోసం అప్పట్లో 705 మంది జ్యుడీషియల్ అధికారులను నియమించింది. ఈ అధికారులు క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేసి నకిలీ, అసలైన ఓటర్ల వివరాలను గుర్తించారు. స్క్రీనింగ్ పరిధిలో ఉన్న ఆ 60 లక్షల మంది ఓటర్లలో 29 లక్షల మందిపై విచారణ పూర్తయిందని బంగాల్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి (సీఈఓ) మనోజ్ కుమార్ అగర్వాల్ సోమవారం సాయంత్రం వెల్లడించారు. అయితే వీరిలో ఎంతమంది పేర్లను తొలి సప్లిమెంటరీ ఓటర్ల జాబితాలో చేర్చారు, ఎంతమంది పేర్లను డిలీట్ చేశారు అనేది తెలియరాలేదు. ఈ ఓటర్ల జాబితాలను డౌన్‌లోడ్ చేసుకోలేకపోతున్నామని పలువురు అంటున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై అధికార టీఎంసీ పార్టీ నుంచి విముఖ వ్యక్తమవుతోంది. ఈనేపథ్యంలో బంగాల్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

## సైన్యంలోని మహిళా అధికారులకు పూర్తి పింఛన్ ప్రయోజనాలు



**న్యూ ఢిల్లీ :** త్రివిధ దళాల్లోని మహిళా అధికారులకు పూర్తి పెన్షన్ ప్రయోజనాలు కల్పించాలని సుప్రీం కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. సైన్యం, నౌకాదళం, వాయుసేనలోని మహిళా షార్ట్ సర్వీస్ కమిషన్ అధికారులకు పూర్తి పింఛన్ ప్రయోజనాలు పొందటానికి హక్కు ఉందని పేర్కొంది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. ఈ క్రమంలోనే మహిళలపై ఉన్న వ్యవస్థాగత పక్షపాతాన్ని సుప్రీం కోర్టు తీవ్రంగా ఖండించింది. మహిళా అధికారులు ముందే పదవీ విరమణ చేస్తే పెన్షన్‌కు అవసరమైన 20ఏళ్ల సర్వీస్‌ను పూర్తి చేసినట్లుగా పరిగణిస్తారని ధర్మాసనం పేర్కొంది. 2019నాటి విధానపరమైన మార్పులు, సాయుధ దళాల ట్రిబ్యునల్ తీర్పుల ఆధారంగా 'శాశ్వత కమిషన్' నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ వింగ్ కమాండర్ సుచేత ఎడన్, ఇతరులు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరిపిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు ఇచ్చింది. 2025 నవంబర్ ఒకటి నుంచి అమలులోకి వస్తుందన్న సుప్రీంరాజ్యాంగంలోని 142 అధికరణ ప్రకారం కోర్టుకు సంక్రమించిన అసాధారణ అధికారాలతో ఈ తీర్పు ఇచ్చినట్లు తెలిపింది. 2019, 2020, 2021 సెలక్షన్ బోర్డుల్లో శాశ్వత కమిషన్ కోసం పరిగణించిన అందరూ ఈ ప్రయోజనానికి అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మహిళా అధికారుల వార్షిక రహస్య నివేదికలను చాలా సాధారణంగా రాశారని, వారు తమ కెరీర్‌లో ముందుకు వెళ్లరనే ముందస్తు ఊహతో ఇలా వ్యాఖ్యానించారు. ఈ పింఛన్ 2025 నవంబర్ ఒకటి నుంచి అమలులోకి వస్తుందని సుప్రీం కోర్టు తెలిపింది. ప్రస్తుతం విధుల్లో లేనివారికి స్కేల్ ప్రమోషన్లు ఇవ్వాలనే విన్నపాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది. వాయుసేన, నౌకాదళం, సైన్యంలో అనుసరించిన మూల్యాం కన నమూనాల్లో లోపాలు ఉన్నాయని, వాటిని వెల్లడించకపోవడం వల్ల అధికారులపై ప్రతికూల ప్రభావం చూపిందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. జరిగింది. ఫలితంగా ఎందరో అధికారిణులపై ప్రభావం పడింది."

## ఇరాన్ సంక్షోభం పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మధ్యవర్తిత్వం



**న్యూఢిల్లీ:** ఇరాన్‌పై ప్రస్తుతం అయిదు రోజుల పాటు దాడుల్ని నిలిపివేస్తున్నట్లు సోమవారం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే గత రెండు రోజుల నుంచి ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నాయని, అవి నిర్మాణాతంగా సాగుతున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఓ కీలక అంశం వెలుబడింది. అమెరికా, ఇరాన్ మధ్య శాంతి నెలకొల్పేందుకు.. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఇరాన్, అమెరికా మధ్య ఉన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు పాకిస్థాన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు బ్రిటన్‌కు చెందిన ఫైనాన్షియల్ టైమ్స్ ఓ కథనాన్ని రాసింది. ఇటీవల ట్రంప్‌తో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ చర్చలు జరిపారని, అమెరికా-ఇజ్రాయెల్ దళాలు ఇరాన్‌లో జరుగుతున్న దాడుల్ని నివారించే ఉద్దేశంతో అసిమ్ మునీర్ ఆ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ట్రంప్ సర్కారులోని ఉన్నతాధికారులు, ఇరాన్ ఉన్నతాధికారులతో మునీర్ చర్చలు నిర్వహించారని, శాంతి నెలకొల్పే ఉద్దేశంతో ఆ చర్చలు జరిగినట్లు ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొన్నది.

# సీట్లు పెరిగితే రాజకీయ పార్టీలకు పండగే !

రాజకీయ పార్టీలు కోరుకున్నట్లుగానేడిలీమిటేషన్‌కు రంగం సిద్ధం అవుతోంది. దీంతో పార్లమెంట్ సీట్లు, అసెంబ్లీ సీట్లు పెరగడం ద్వారా రాజకీయ పార్టీలకు బహుళ ప్రయోజనం కలుగనుంది. ఆయా పార్టీలకు మరికొందరు ఎంపిలు, ఎమ్మెల్యేలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పునర్విభజన జరితే బాగా ఆనందించేది రాజకీయ పార్టీలు తప్ప ప్రజలు కాదు. ఈ విభజన ద్వారా సీట్లు పెకిగితే ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రాజకీయ నాయకుల్లో రిజర్వేషన్లు పెట్టాలి. గతంలో ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన వారు మరోమారు ఆ పదవులకు అనర్హులుగా ప్రకటించాలి. ఈ బిల్లులో అలాటి ప్రతిపాదన ఏదైనా పెడితే మంచిది. కేవలం రెండు టర్మ్‌లే పదవి అన్న రూల్ రావాలి. కానీ ఈ చట్టం తెస్తున్నవారు, తేవాలని కోరుకుంటున్న వారంతా పదవులకు అతుక్కుపోయిన వారే. అందువల్ల ఇప్పట్లో ఇది సాధ్యం కాదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు పెరిగితే దేశం మీద మరింత ఆర్థిక భారం పడనుంది. వారి జీతభత్యాలు, పెన్షన్లు తడిసి మోపెడు అవుతాయి. ఇదంతా ప్రజలు కట్టే పన్నులనుంచే చెల్లిస్తారు. కనీసం ప్రజాప్రతినిధులకు జీతభత్యాలు, పెన్షన్లు లేకుండా చేసినా మంచిదే. రెండేసి పెనషన్లు ముందుగా ఎత్తేయాలి. అదికూడా చేస్తారని అనుకోవడానికి లేదు. దేశం ఏమయినా ఫర్వాలేదు..వీరికి జీతాలు, పెన్షన్లు రావాల్సిందే. అయితే మహిళా రిజర్వేషన్ల వల్ల వారి సీట్లు పెరగడం, వారి ప్ఆరతినిధ్యం పెరగడం ఒక్కటే ఆనందించదగ్గ విషయం. ఇకపోతే దేశంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనను 2011 జనాభా లెక్కల ఆధారంగా జరిపించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే.. లోక్‌సభలో, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం కోటా కల్పించే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని కూడా 2011 జనాభా లెక్కల ఆధారంగా అమలు చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే ఈ మేరకు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఈ బిల్లుల ఆమోదం కోసం శని, ఆదివారాలు కూడా పార్లమెంట్ సమావేశాలు జరిపించాలని, అవసరమైతే సమావేశాలను ఏప్రిల్ 2 నుంచి మరో వారం వరకు పొడిగించాలని ప్రభుత్వం భావిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపును వ్యతిరేకించడంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీని ప్రకారం ప్రతి రాష్ట్రంలోనూ ఇప్పుడున్న నియోజకవర్గాల్లో 50 శాతం అదనంగా నియోజకవర్గాలు చేరే అవకాశాలున్నాయి. ఫలితంగా లోక్‌సభ సభ్యుల సంఖ్య 816కు చేరే అవకాశం ఉంది. 816 సీట్లయితే.. అందులో 273 సీట్లు మహిళలకు రిజర్వు అవుతాయి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. తెలంగాణలో లోక్‌సభ సీట్లు 25 లేదా 26కు, అసెంబ్లీ సీట్లు 178 లేదా 179కి పెరిగే అవకాశాలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 25 నుంచి 37-38కి, అసెంబ్లీ సీట్లు 262-263కు పెరగొచ్చు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దీనిపై తెలుగుదేశం, బిజూ జనతాదళ్, వైసీపీ, శివసేన (యూబీటీ), మజ్లిస్ తదితర పార్టీలతో చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో డిలిమిటేషన్ కూడా ఉంది. తెలుగు రాష్ట్రాల రాజకీయ నేతలు ఎంతో కాలంగా డీలిమిటేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజన, సీట్ల పెంపు అన్నీ కూడా 2029 సాధారణ ఎన్నికల నుండి అమలులోకి రానున్నాయి. ఈ





పరిణామంతో ఇరు రాష్ట్రాల్లోని ప్రధాన రాజకీయ పార్టీల్లో నూతనోత్సాహం నెలకొంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే లెక్కలు వేసుకుంటున్నారు. నాయకులు కూడా ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటారు. బిజెపి కూడా యా రాష్ట్రాల్లో సీట్లు పెరగాలని, తమ ప్రాతినిధ్యం కూడా పెరగాలని కోరుకుంటోంది. ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా లోక్‌సభ మరియు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను 50 శాతం మేర పెంచాలని కేంద్రం భావిస్తోంది. దీనికి సంబంధించిన బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టేలా పావులు కదుపుతోంది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా లోక్‌సభ స్థానాలు 543 నుండి 816కి పెరుగుతాయి. అన్ని రాష్టాల్లోని మొత్తం అసెంబ్లీ స్థానాలు 4,123 నుండి 6,185కి చేరుతాయి. ఇకప ఎపిలో ప్రస్తుతం ఉన్న 175 నుండి 263కి పెరుగుతాయి.ప్రస్తుతం ఉన్న 25 ఎంపి స్థానాలు 38కి పెరుగుతాయి. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 నుండి 179కి పెరుగుతాయి.లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 17 నుండి 26కి పెరుగుతాయి. నియోజకవర్గాల పునర్విభజనకు 2011 లేదా 2027 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకునే అవకాశం ఉంది. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశవ్యాప్తంగా జనగణన పక్రియ పూర్తి కానుంది. ఆ నివేదిక రాగానే పునర్విభజన పనులను వేగవంతం చేయాలని అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల పెంపులో అన్యాయం జరుగు తుందనే ఆందోళన ఉంది. అయితే, అన్ని రాష్టాల్లోనూ సమానంగా 50 శాతం సీట్లు పెంచడం ద్వారా ఈ వ్యత్యాసాన్ని తగ్గించ వచ్చని కేంద్రం అంచనా వేస్తోంది. ఈ ప్రతిపాదనపై ప్రతిపక్ష కాంగ్రెస్ మరియు ఇతర మిత్రపక్షాల స్పందన ఎలా ఉంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అయితే పెంపుదల అందరూ కోరుకుంటున్నదే కనుక ఇందులో ఏకాభిప్రాయం తప్పకుండా వస్తుంది. మిగా విషయాల్లో కానరాదు.

## కొనసాగనున్న ఆర్డీటి సేవలు

**• కేంద్రం అనుమతితో యధావిధిగా కార్యక్రమాలు**

**అమరావతి,మార్చి24:** తెలుగు రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న ఆర్డీటీ కార్యకలాపాలు ఇకపై నిరంతరాయంగా కొనసాగనున్నాయి. ఆర్డీటీ సేవలు ఆగిపోకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వంతో ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ ప్రకారం ఆర్డీటీకి అవసరమైన అనుమతులు మంజూరయ్యాయి. దీంతో సంస్థకు ఎదురైన పరిపాలనా అడ్డంకులు తొలగిపోయాయి. ఆర్డీటీ డైరెక్టర్ మంచో ఫెర్రర్ స్థాపించిన ఈ సంస్థ ద్వారా దశాబ్దాలుగా తెలుగు రాష్టాల్లో అందుతున్న సేవలు వెలకట్టలేనివి.అనంతపురం జిల్లాతో పాటు యావత్ రాయలసీమ ప్రాంత అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ కు కేంద్ర ప్రభుత్వం నుంచి ఈఅఖీం పునరుద్ధరణ లభించడం ఒక చారిత్రాత్మక విజయంగా నిలిచింది. అనంతపురం జిల్లా సామాజిక, ఆర్థిక చిత్రపటాన్ని మార్చేసిన ఆర్డీటీ సంస్థకు ఉన్న అతిపెద్ద అడ్డంకి తొలగిపోయింది. విదేశీ నిధుల సేకరణకు అవసరమైన ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం మార్చి 22, 2031 వరకు పొడిగిస్తూ అధికారికంగా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, రాయలసీమతో పాటూ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఆర్డీటీ ఎంత అవసరమో వివరించారు. నిలిచిపోతాయనుకున్న అనేక సంక్షేమ పథకాలు ఇప్పుడు రెట్టింపు ఉత్సాహంతో కొనసాగనున్నాయి. ఈ లైసెన్స్ పునరుద్ధరణ వెనుక ఆంధప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కృషి అనితరసాధ్యమైనది. ఆంధప్రదేశ్ ఐటీ, విద్యశాఖల మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా ఢిల్లీకి వెళ్లి, కేంద్ర హోం శాఖాధికారులు, మంత్రులతో భేటీ అయ్యారు. ఆర్డీటీ దశాబ్దాలుగా చేస్తున్న నిరుపమాన సేవలను వారికి వివరించి, సాంకేతిక ఇబ్బందులను తొలగించేలా ఒప్పించారు.

## నగరంలో పెట్రోల్,డీజిల్ కొరత లేదు

**బంకుల వద్ద బారులు తీరవద్దు**

**సోషల్ మీడియా పుకార్లు నమ్మొద్దు: కమిషనర్**



**హైదరాబాద్,మార్చి24:** హైదరాబాద్ నగరంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత ఉందంటూ వస్తున్న వార్తలపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు. నగరంలో ఇంధన నిల్వలు నిండుకున్నా యనేది కేవలం అపోహ మాత్రమేనని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.నగరవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల దగ్గర సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా ఎక్కడా ఆగిపోలేదని సీపీ తెలిపారు. కొరత ఉందన్న ఆందోళనతో పెట్రోల్ బంక్‌ల వద్ద భారీగా క్యూ కట్టవద్దని, అనవసరంగా ఇంధనాన్ని నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించవద్దని ఆయన పౌరులకు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సిటీ పోలీస్ యంత్రాంగం ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని, రవాణా సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను వదంతులను నమ్మవద్దని, వాటిని ఇతరులకు షేర్ చేయవద్దని సీపీ హెచ్చరించారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని సూచించారు. నగరంలో సాధారణ పరిస్థితులు కొనసాగేందుకు ప్రజలందరూ సహకరించాలని సీపీ కోరారు. రద్దీ వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, అత్యవసర మైతే తప్ప బంక్‌ల వద్ద బారులు తీరవద్దని సూచించా రు. సోషల్ మీడియా పుకార్లు నమ్మవద్దన్నారు.

## అమరావతిలో వరుస అగ్నిప్రమాదాలు

**• కుట్రకోణంపై దర్యాప్తు: హోంమంత్రి**



**అమరావతి,మార్చి24:**రాజధాని అమరావతిపై ఎవరు కుట్రలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. అమరావతిలో వరుసగా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోవడం.. అది కూడా ఒకే తరహాలో జరుగుతుండటంపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. మంగళవారం రాజధాని అమరావతిలో మంత్రి అనిత విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతిలోని రాయపూడి సమీపంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శుల బంగ్లాల వద్ద గత అర్ధరాత్రి జరిగిన భారీ అగ్నిప్రమాదాన్ని.. ఐదు అగ్నిమాపక శకటాలతో చాలా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చినట్లు వివరించారు.అమరావతిలో ఇటీవల జిల్లా కలెక్టర్ల సదస్సు నిర్వహించారన్నారు. ఆ రోజు సైతం జరిగిన అగ్నిప్రమాదం కూడా ఉద్దేశపూర్వకంగా జరిగిందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. అమరావతి ప్రాంతంలో గత కొద్ది రోజులుగా వర్షం కురిసినందున ఈ తరహా ఘటనలు జరగటానికి అవకాశాలు చాలా స్వల్పమని మంత్రి అనిత అభిప్రాయపడ్డారు. ÷రిళిమవారం అనకాపల్లి జిల్లాలో ఆర్సెల్లార్ మిట్టల్ ఉక్కు పరిశ్రమకు భూమి పూజ ఘనంగా జరిగిందని.. దీన్ని చూసి ఓర్వలేక రాజధానిలో పైపులకు నిప్పు పెట్టారా? అనే అనుమానాలు రేకెత్తుతున్నాయని మంత్రి అనిత సందేహం వ్యక్తం చేశారు. గతంలో రాజధాని అమరావతి నిర్మాణాన్ని ఓర్వలేక అరటితోటకు నిప్పు పెట్టిన ఉదాహరణలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ ప్రమాదంపై పోలీసు శాఖ అన్ని కోణాల్లో విచారణ చేస్తోందని మంత్రి అనిత వివరించారు.

## భద్రాద్రిలో కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు

**• 27న కళ్యాణం, 28న పట్టాభిషేక మహోత్సవాలు**

**భద్రాచలం,మార్చి24:** భద్రగిరిలో శ్రీరామనవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేం దుకు చురుకుగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ మేరకు జిల్లా యంత్రాంగం నిమగ్నమయ్యింది. ఉత్సవాలనువిజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం కూడా ఆదేశించింది. గవర్నర్, సిఎంలకు కూడా ఇప్పటికే ఆహ్వానాలు అందచేశారు. 27న జరిగే సీతారాముల కల్యాణం, 28న జరిగే మహా పట్టాభిషేకం కార్యక్రమాలను ఎలాంటి లోటుపాట్లు, అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పూర్తిచేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావుతో కలిసి ఆమె హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వంహించారు. ఈ వీసీకి భద్రాచలం సబ్‌కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ అంకిత్, సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ట హాజరయ్యారు. ఈ సందర్భంగా శైలజారామయ్యర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి తగిన కార్యాచరణతో పని చేయాలన్నారు. ఇక నవమి రోజున 27న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాద్రి రానున్నారని, అదేరోజు ఆయన చేతుల మీదుగా ఆలయాభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం ఉంటుందని..



ఇందుకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శిలాఫలం ఏర్పాటు పనులు పూర్తి చేయాలన్నారు. ఇక పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ , తదిత భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. మిథిలా స్టేడియంలో ప్రజాప్రతినిధులు, వీవీఐపీలు, వీఐపీలతో పాటు రామయ్య దర్శనానికి వచ్చే సాధారణ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.శిఞప3.తూణభద్రాచలంలో మిథిలా స్టేడియంలో జరుగుతున్న శ్రీరామనవమి ఏర్పాట్లను కలెక్టర్ అంకిత్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియంలో విధులు నిర్వహించే సెక్టార్ అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. 26న ఉదయం 9గంటల వరకు సబ్‌కలెక్టరు కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. సక్రమంగా విధులు నిర్వహించాలని, భక్తులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. వీవీఐపీ, వీఐపీలకు బస చేసే అతిథి గృహాలకు నియమితులైన సెక్టారల్ అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్న పిల్లలు, మహిళలు, సీనియర్ సిటిజన్లు, అనారోగ్యంతో ఉన్న వారి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీఐపీల వెంట వచ్చే సిబ్బంది ఎవరైనా గొడవలకు దిగితే పోలీసు సహకారం తీసుకొని సర్దుబాటు చేయాలని, దేవుడి దగ్గర అందరూ సమానమే అన్నారు. ఈ కార్యక్రమాల్లో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఎస్పీ రోహిత్‌రాజు, సబ్‌కలెక్టర్ మృణాల్‌శ్రేష్ట, శిక్షణ కలెక్టర్ సౌరభ్ శర్మ, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, డీఆర్‌డీవో విద్యాచందన, తదితరులు పాల్గొన్నారు.

బుధవారం,
మార్చి 25, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఆంధ్రా కాశ్మీర్ ట్రిప్ ప్లాన్ చేసేయండి.



భూమాతకు పచ్చని చీర కట్టినట్టు.. అందమైన పర్వతాలు ఓ వైపు.. పాలధారను తలపించే జలపాతాలు మరోవైపు.. మంచుతో కూడిన జల్లులు కురిసే 'లంబసింగి'లోని ఆ దృశ్యాలను చూస్తే ఎవ్వరైనా వావ్ అనాల్సిందే. డిసెంబరు మాసం వచ్చిందంటే చాలు.. ఈ ప్రాంతం టూరిస్టులతో కళకళలాడతుంది. ఆంధ్రా 'కాశ్మీర్'గా కనువిందు చేస్తున్న చింతపల్లి, లంబసింగి ప్రాంతాల్లో ఏటా 3 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత నమోదవుతుంది. లంబసింగి సముద్రమట్టానికి సుమారు 3,600 అడుగుల ఎత్తులో ఉంటుంది. అందమైన పర్వతాలు, లోయలు, మంచు వర్షాన్ని తలపించే దట్టమైన పొగమంచుతో ఆ ప్రాంతం కశ్మీంను తలపిస్తుంది. ఈ మంచు పొరలు చాటున కనిపించే పచ్చని పర్వతాల అందాల గురించి ఎంత చెప్పినా తక్కువే. అక్కడికి వెళ్లి ప్రత్యక్షంగా ఆస్వాదిస్తే వచ్చే కిక్కే వేరు. ఈ సందర్భంగా లంబసింగితో పాటు ఇంకా ఏయే ప్రాంతాలను చూడొచ్చు. అక్కడ ఎలాంటి ఫుడ్ దొరుకుతుందనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.. భూమాతకు పచ్చని చీర కట్టినట్టు. అందమైన పర్వతాలు ఓ వైపు.. పాల ధారను తలపించే జలపాతాలు మరోవైపు.. మం చుతో కూడిన జల్లులు కురిసే 'లంబసింగి'లోని ఆ దృశ్యాలను చూస్తే ఎవ్వరైనా వావ్ అనాల్సిందే. డిసెంబరు మాసం వచ్చిందంటే చాలు.. ఈ ప్రాంతం టూరిస్టులతో కళకళలాడతుంది. ఆంధ్రా 'కాశ్మీర్'గా కనువిందు చేస్తున్న చింతపల్లి, లంబసింగి ప్రాంతాల్లో ఏటా 3 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత నమోదవుతుంది. లంబసింగి సముద్రమట్టానికి సుమారు 3,600 అడుగుల ఎత్తులో ఉంటుంది. అందమైన పర్వతాలు, లోయలు, మంచు వర్షాన్ని తలపించే దట్టమైన పొగమంచుతో ఆ ప్రాంతం కశ్మీర్‌ను తలపిస్తుంది. ఈ మంచు పొరలు చాటున కనిపించే పచ్చని పర్వతాల అందాల గురించి ఎంత చెప్పినా తక్కువే. అక్కడికి వెళ్లి ప్రత్యక్షంగా ఆస్వాదిస్తే వచ్చే కిక్కే వేరు. ఈ సందర్భంగా లంబసింగితో పాటు ఇంకా ఏయే ప్రాంతాలను చూడొచ్చు.. అక్కడ ఎలాంటి ఫుడ్ దొరుకుతుందనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..విశాఖపట్నం నుంచి లంబసింగి ప్రాంతానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. లంబసింగితో పాటు, కొత్తపల్లి వాటర్‌ఫాల్స్, పాడేరు పరిసర ప్రాంతాలను ఒకే రోజులో చూపించేవిధంగా ప్రత్యేక ప్యాకేజీలను అందుబాటులో ఉన్నాయి. లంబసింగి నుంచి మరో 90 కిమీలు ప్రయాణిస్తే బొర్రాగుహలు, అరకు లోయను కూడా సందర్శించొచ్చు.విశాఖ నుంచి పాడేరు వరకు ఆర్టీసీ బస్సుల్లో వెళ్లాలి. పాడేరు నుంచి వనజంగి హిల్స్‌కు బైక్ లేదా కారు లేదా ఆటోలో వెళ్లొచ్చు. అక్కడే నైట్ క్యాంప్ ఫైర్ కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. ఒకవేళ మీరు క్యాంప్ ఫైర్ తీసుకెళ్లకపోయినా అద్దెకు దొరుకుతాయి. కానీ ధరలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఎందుకంటే ఇప్పుడు అక్కడ వింటర్ సీజన్. డిమాండ్ చాలా ఎక్కువగానే ఉంటుంది. వనజంగి హిల్స్ వీవ్ పాయింట్ చేరుకోవడానికి తెల్లవారుజామునే బయలుదేరేలా ప్లాన్ చేసుకోండి. ఎందుకంటే సూర్యోదయం తర్వాత పాలధార వంటి వీవ్ కనిపించదు. మేఘాలు కూడా కనిపించవు. కాబట్ట వీవ్ మిస్సవ్వకుండా ప్లాన్ చేస్కోండి.మీరు నాన్ వెజ్ ప్రియులైతే ఆ ప్రాంతంలో దొరికే బొంగులో బిర్యానీ కచ్చితంగా టేస్ట్ చేయండి. న్యాచురల్‌గా తయారు చేసే బిర్యానీ రుచి వేరే లెవెల్‌లో ఉంటుంది. మీ కళ్లెదుటే బొంగులో నుంచి పొగలు కక్కుతూ బయటికొచ్చే బిర్యానీ తింటే వావ్ అంటారు. బిర్యానీ తర్వాత లేదా ముందు అరకు కాఫీ కూడా ట్రై చేయండి. అది మాంచి ఎనర్జీని ఇస్తుంది. తెల్లారే అరకు కాఫీ మీకు అందుబాటులో ఉంది. ఒకటి లేదా రెండ్రోజుల్లోనే ఈ ట్రిప్ మొత్తం కంప్లీట్ చేయొచ్చు. చూశారు కదా.. ఏమేం కవర్ చేయాలి.. ఏయే ఐటమ్స్ తినాలి.. ఇదంతా బడ్జెట్ ఫ్రెండ్లీ ట్రిప్. సో ఖర్చులకు భయపడకుండా వింటర్ సీజన్‌ను మస్తుగా ఎంజాయ్ చేయండి..

# వేసవిలో పచ్చి మామిడి కాయలు తింటే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు మీకు తెలుసా?

పచ్చి మామిడి పేరు వినగానే నోరూరిపోతుంది. మామిడి పన్నా, మామిడి చట్నీ వంటి రుచికరమైన వంటకాలు దీని ద్వారా తయారు చేస్తారు. కానీ పచ్చి మామిడిలో ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు చాలా మందికి పూర్తిగా తెలియవు. పచ్చి మామిడికాయ తినడం తినడం వల్ల కలిగే లాభాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.వేసవి సీజన్ రాగానే మామిడి () ప్రియుల ఆనందానికి హద్దులు ఉండవు. వేసవి ప్రారంభం కాగానే పచ్చి మామిడికాయలు మార్కెట్‌లో కనిపించడం మొదలవుతుంది. మామిడిని "పండ్ల రాజు"గా పిలుస్తారు. అందుకే దాని కోసం ఏడాది పొడవునా ఎదురుచూస్తారు. ముఖ్యంగా ఏప్రిల్‌లో పచ్చి మామిడికాయలు విరివిగా లభిస్తాయి. అయితే, పచ్చి మామిడి రుచి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ప్రతి కాలానికి అనుగుణంగా లభించే ఆహారాలను తినడం మన శరీరానికి చాలా అవసరం. అయితే, ఏ ఆహారమైనా పరిమితంగా తీసుకోవడం మంచిది.

పచ్చి మామిడి పోషక విలువలుపచ్చి మామిడికాయలు విటమిన్ ౨ా, విటమిన్ జ, విటమిన్ జు, కాల్షియం, ఐరన్, ఫైబర్, మెగ్నీషియం, ఫాస్ఫరస్ వంటి అనేక పోషకాలతో నిండి ఉంటాయి. ఇవి శరీరాన్ని వేసవి వేడికి నుంచి రక్షించి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వేసవి సీజన్ రాగానే మామిడి (మీఅన్రశీం) ప్రియుల ఆనందానికి హద్దులు ఉండవు. వేసవి ప్రారంభం కాగానే పచ్చి మామిడికాయలు మార్కెట్‌లో కనిపించడం మొదలవుతుంది. మామిడిని "పండ్ల రాజు"గా పిలుస్తారు. అందుకే దాని కోసం ఏడాది పొడవునా ఎదురుచూస్తారు. ముఖ్యంగా ఏప్రిల్‌లో పచ్చి మామిడికాయలు విరివిగా లభిస్తాయి. అయితే, పచ్చి మామిడి రుచి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ప్రతి కాలానికి అనుగుణంగా లభించే ఆహారాలను తినడం మన శరీరానికి చాలా అవసరం. అయితే, ఏ ఆహారమైనా పరిమితంగా తీసుకోవడం మంచిది. పచ్చి మామిడి పోషక విలువలు పచ్చి మామిడికాయలు విటమిన్ ౨ా, విటమిన్ జ, విటమిన్ జు, కాల్షియం, ఐరన్, ఫైబర్, మెగ్నీషియం, ఫాస్ఫరస్ వంటి అనేక పోషకాలతో నిండి ఉంటాయి. ఇవి శరీరాన్ని వేసవి వేడికి నుంచి రక్షించి, రోగనిరోధక శక్తిని



పెంచుతాయిముఖ్యమైన ప్రయోజనాలు..

1. నిర్జలీకరణం నివారణ..పచ్చి మామిడి శరీరంలో నీటి లోటును పూడ్చడంలో సహాయపడుతుంది. వడదెబ్బ నుంచి రక్షించి, శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. అలాగే ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుతుంది. ముఖ్యమైన ప్రయోజనాలు.. 1. నిర్జలీకరణం నివారణ.. పచ్చి మామిడి శరీరంలో నీటి లోటును పూడ్చడంలో సహాయపడుతుంది. వడదెబ్బ నుంచి రక్షించి, శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. అలాగే ఎలక్ట్రోలైట్ సమతుల్య్‌ను మెరుగుదల..ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం, ఎసిడిటీ వంటి సమస్యలను తగ్గిస్తుంది. 2. జీర్ణక్రియ మెరుగుదల.. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం, ఎసిడిటీ వంటి సమస్యలను తగ్గిస్తుంది. 3. రోగనిరోధక శక్తి పెంపు.. విటమిన్‌జ సమృద్ధిగా ఉండడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. వేసవిలో రోగనిరోధక శక్తి పెంపు.. విటమిన్ జ సమృద్ధిగా ఉండడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. వేసవిలో వచ్చే వ్యాధులను దూరం చేస్తుంది. 4. బరువు నియంత్రణ.. పండిన మామిడితో పోలిస్తే పచ్చి మామిడిలో చక్కెర, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది మెటాబాలిజాన్ని పెంచి బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

4. బరువు నియంత్రణ.. పండిన మామిడితో పోలిస్తే పచ్చి మామిడిలో చక్కెర, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది మెటాబాలిజాన్ని పెంచి బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

5. కాలేయం, దంతాల ఆరోగ్యం.. కాలేయాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. అలాగే చిగుళ్ల నుంచి రక్తస్రావం, నోటి దుర్వాసన వంటి సమస్యలను తగ్గిస్తుంది. జాగ్రత్తలు: పచ్చి మామిడికాయలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ, వాటిని పరిమితంగా మాత్రమే తినాలి. ఎక్కువగా తింటే కడుపు నొప్పి, గొంతు నొప్పి వంటి సమస్యలు రావచ్చు. నెయ్యి లేదా కొద్దిగా ఉప్పుతో తీసుకుంటే మరింత ప్రయోజనం ఉంటుంది. మొత్తంగా, పచ్చి మామిడి వేసవిలో శరీరానికి సహజమైన శక్తిని అందించే ఒక అద్భుతమైన ఆహారం. 5. కాలేయం, దంతాల ఆరోగ్యం.. కాలేయాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. అలాగే చిగుళ్ల నుంచి రక్తస్రావం, నోటి దుర్వాసన వంటి సమస్యలను తగ్గిస్తుంది. జాగ్రత్తలు: పచ్చి మామిడికాయలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ, వాటిని పరిమితంగా మాత్రమే తినాలి. ఎక్కువగా తింటే కడుపు నొప్పి, గొంతు నొప్పి వంటి సమస్యలు రావచ్చు. నెయ్యి లేదా కొద్దిగా ఉప్పుతో తీసుకుంటే మరింత ప్రయోజనం ఉంటుంది. మొత్తంగా, పచ్చి మామిడి వేసవిలో శరీరానికి సహజమైన శక్తిని అందించే ఒక అద్భుతమైన ఆహారం.

# అతడు కళ్లు తెరిచేసరికి లోకం మారిపోయింది! ఇంతకీ ఏం జరిగింది



ఈ రోజు ఉదయం కళ్లు తెరవగానే.. ఏదో కొత్త ప్రపంచంలోకి వెళ్లిపోయా. నా ఇల్లు మొత్తం మారిపోయింది. నేను వేరే లోకంలో ఉన్నట్లు అనిపించింది. నాలో ఏదో తెలియని ఆనందం. జువీ×ల మెసేజ్ చూసుకోడానికి నా చేతిలో ఫోన్ లేదు. అంటే, నేను ఫోన్లు లేని ప్రపంచంలో ఉన్నట్లు అర్థమైంది. ఇక నేను , అద్దెలు కట్టక్కర్లేదని చాలా సంతోషించా. జీవితం ఇంత అందంగా ఉంటుందా అనిపించింది. నిన్నటివరకు అనుభవించిన కష్టాలు కాసేపు త్రీడీలో కనిపించాయి. కానీ, వాటిని మళ్లీ చూడాలని అనుకోలేదు. త్రీడీ గ్లాస్ పక్కన పెట్టి.. వేడి వేడి టీ తాగా. పేపరు చూస్తే.. కిలో ఉల్లి ధర రూ. 2 అని ఉంది. విదేశాల నుంచి వెనక్కి తెచ్చిన నల్లధనంతో ఇండియాలో పేదరికం పోయిందనే వార్త చదివి.. జై నమో అనుకున్నా.ఇంతలో బోరున వర్షం.. ముఖం మీద నీళ్లు కుమ్మరించిన అనుభూతి. కళ్ల ముందు అందమైన అమ్మాయి కోపంగా చూస్తోంది. ఆమెను చూడగానే.. అర్థమైంది. ఆమె నా అర్ధాంగి అని, ఇప్పటివరకు తాను కలల లోకంలో ఉన్నానని. ఇల్లూ మారలేదు, ఇల్లాలు మారలేదు. పిల్లలు కూడా అలాగే ఉన్నారు. అదేంటీ.. రాత్రి కేక్ కూడా కట్ చేశానే, మా పొరిగింటి వాళ్లు భూమి దద్దరిల్లేలా పటాసులు కూడా పేల్చారే. మా ఫ్రెండ్సయితే.. కరువొచ్చినట్లు బీర్లు తాగేస్తుంటే, రేపటి నుంచి స్టాకు ఉండదేమో, ప్రపంచమంతా మారిపోతుందని అనుకున్నా. కానీ, అంతా అలాగే ఉందేంటి అనుకున్నా. ఈ విషయం మా ఆవిడకు చెప్పా. నా వెటకారానికి ఒళ్లు మండిందో ఏమో.. ఆమె చేతిలో ఉన్న చన్నీళ్లు వేడెక్కి పొగలుగక్కాయి.

మొత్తానికి నిద్రలేచా.. తెల్లవారుజామున కలలు నిజమవుతాయనే సంతోషం నా ముఖంలో అలాగే ఉంది. ఇంతలో నా ఫోన్ రింగైంది. నేను హాయ్ చెప్పేలోపే పెద్ద గొంతు బిగ్గరగా వినిపించింది. ' హ్యాపీ న్యూ ఇయర్ ' అని అవతలి వ్యక్తి నుంచి అరుపు. చెవిలో తుప్పు వదిలింది. ఇయర్ ఇప్పుడే కదా ఏమిటా అని రోజు నుంచి నేటి వరకు నా మదిలో ఇదే సందేహం. దేవుడి దయవల్ల నెలలను నెంబర్లలో చెప్పలేదు. 12 వరకు వచ్చి మళ్లీ రిపీట్ అవుతాయి. లేకపోతే.. 'హ్యాపీ న్యూ మంత్' అంటూ ప్రతి నెల 31న జనాలు పీపాల్లా తాగి పడిపోయేవారు అనుకున్నా. లిఫ్టులో దెయ్యం? నిఘా కెమేరాలో యువతి ఆఖరి క్షణాలు, మరణానికి ముందు వింత చేష్టలుకానీ, ఇప్పటికీ కొత్త సంవత్సరం రాగానే ఏదో అద్భుతం జరుగుతుందనే ఆశ అలాగే ఉంది. అంతా ఇంతగా సెలబ్రేట్ చేసుకుంటున్నారంటే.. ఏదో విషయం ఉండే ఉంటాదనిపించింది. కానీ, ప్రతిసారి నాకు తెలిసేది ఒక్కటే.. కొత్త ఏడాది అంటే, మారేది తేదీ మాత్రమే.. జీవితం కాదు అని. ఇలా ఏవేవో.. రకరకాల ఆలోచనలు మైండ్ బ్లాక్ చేస్తుంటే. నా మొబైల్ 'టింగ్' అంది. బ్యాంకు నుంచి మెసేజ్. "నూతన సంవత్సర శుభాకాంక్షలు.. ఈ నెల 7వ తేదీన సైకిల్ లోనుకు ఈఎంఐ కట్టాలి. తగిన నగదును మీ అకౌంట్లో ఉంచండి" అంటూ. ఈ కుర్చీ చంపేస్తుంది.. 200 ఏళ్లలో ఎన్నో మరణాలు, 'డెత్ ఛైర్' వెనుక థ్రిల్లింగ్ హిస్టరీ!ఆ తర్వాత మొబైల్ డాటా ఆన్ చేసి వాట్సాప్ తెరిచా.. సునామీలా శుభాకాంక్షల వెల్లువ. ప్రతి ఒక్కరు, నేను.. నా కుటుంబం బాగుండాలని కోరుతూ శుభాకాంక్షలు చెప్పారు. అప్పుడు అనిపించింది. కొత్త ఏడాది జీవితాలను మార్చకపోవచ్చు. కానీ, నీ మంచిని కొరుకొనేవారు.. ఆ ఏడాది మొత్తం శుభం జరగాలని ఆకాంక్షిస్తూ ఇచ్చే సందేశం ఆత్మవిశ్వాసం పెంచుతుందని, కొత్త ఆశలు చిగురింపజేస్తుందని. సంతోషాన్ని పంచుకోడానికి ఏదైనా ఒక రోజు ఉంటే బాగుంటుందనే ఉద్దేశంతో.. ఈ న్యూ ఇయర్ కనిపెట్టి ఉండవచ్చు అనిపించింది. ఈ విషయం తెలుసుకోడానికి నాకు ఇంత టైమ్ పట్టింది. అందరికీ కాస్త ఆలస్యంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు."

# లిఫ్టులో దెయ్యం నిఘా కెమేరాలో యువతి ఆఖరి క్షణాలు, మరణానికి ముందు వింత చేష్టలు



యువతి హోటల్‌లో రూమ్ తీసుకుని ఉంటోంది. అకస్మాత్తుగా ఆమె కనిపించకుండా పోయింది. వారం రోజులవుతున్నా ఆమె ఆచూకీ తెలియలేదు. ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఆ హోటల్‌లో సోదాలు చేసిన పోలీసులకు ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె ఆ హోటల్‌కు వచ్చిన రోజు సీసీటీవీ కెమేరాల్లో రికార్డైన వీడియోలను పరిశీలి చారు. ఆమె కనిపించకుండా పోయిన రోజు చివరిగా లిఫ్టులో కనిపించింది. ఆమె ఎవరినో చూసి లిఫ్టులోకి వచ్చి దాక్కుంది. లిఫ్టులోని అన్ని ఫ్లోర్ బటన్లు నొక్కింది. మధ్య మధ్యలో భయంగా బయటకు చూసింది. తన ఎదుట ఎవరో ఉన్నట్లుగా ప్రవర్తించింది. చివరికి అదే హోటల్ వాటర్ ట్యాంకులో శవమై తేలింది. ఇంతకీ ఆమెను ఎవరు చంపారు? ఆమె దేన్ని చూసి భయపడింది. అసలు ఏం జరిగింది?అది 2013. కెనడా కాలేజ్‌లో చదువుతున్న 21 ఏళ్ల ఎలిసా లామ్ అనే విద్యార్థిని జనవరి 31న లాస్ ఏంజిల్స్‌లోని సెసిల్ హోటల్ (జవషఱశ్రీ ఎశీవశ్రీ)లో రూమ్ తీసుకుంది. ఆ తర్వాత ఏమైందో ఏమో ఆమె అకస్మాత్తుగా మాయమైంది. హోటల్‌లో లిఫ్టులోని ఓ సీసీటీవీ కెమేరాను పరిశీలించిన పోలీసులకు ఆమె ఆఖరి క్షణాల్లో వింతగా ప్రవర్తించడం చూశారు. ఆమె ఎవరినో చూసి భయపడతున్నట్లుగా కనిపించింది. లిఫ్టులో అన్ని బటన్లు నొక్కడం.. బయటకు తొంగి చూడటం, లిఫ్టు నుంచి బయటకు లోపలికి రావడం వంటి పనులు చేసింది. చిత్రంగా ఆ లిఫ్టు కూడా వెంటనే మూసుకోకుండా తెరుచుకునే ఉన్నాయి. చివరికి ఆమె బయటకు వచ్చి ఎవరితోనో మాట్లాడుతున్న సమయంలో లిఫ్టు తలుపులు మూసుకున్నాయి. ఆ తరువాత ఏం జరిగిం దనేది ఎవరికీ తెలియదు. ఎలిసా లిఫ్టులోకి వెళ్లిన దృశ్యాలను ఈ కింది వీడియోలో చూడండి.ఎలిసా మిస్సయిన కొద్ది రోజుల తర్వాత హోటల్‌లో నీళ్లు కుళ్లు కంపు కొట్టడం మొదలైంది. నీటి ప్రెజర్ కూడా తగ్గింది. కస్టమర్లు కూడా దీనిపై హోటల్ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. దీంతో మెయింటెనెన్స్ వర్కర్ శాంటియగో లోపెజ్ హోటల్‌పై ఉన్న నాలుగు వాటర్ ట్యాంకులను పరిశీలించాడు. అందులో ఓ ట్యాంకు మూత తెరిచి ఉండటంతో లోపల ఏముందా అని పరిశీలించాడు. అంతే.. అతడి గుండె ఆగినంత పనైంది. ఆ ట్యాంకులో ఉబ్బిపోయి భయానక స్థితిలో ఉన్న ఎలిసా నిర్జీవంగా తేలుతూ కనిపించింది. ఈ విషయం తెలియగానే హోటల్ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆమె శవం వాటర్ ట్యాంకులో చూసిన పోలీసులు ఆశ్చర్యపోయారు. వాటిపైకి ఎక్కాలంటే ఒకరి వల్ల కాదని, మరొకరి సాయం ఉండాలని డిటెక్టీవ్‌లు తెలిపారు. ఒక వేళ ఆమె ఆత్మహత్యే చేసుకోవాలంటే.. ఆ భవనం మీద నుంచి దూకి కూడా చనిపోవచ్చు. కానీ, నీటి ట్యాంకులోకే ఎందుకెళ్లిందనేది చిక్కు ప్రశ్నగా మారింది. అయితే, లిఫ్టు వీడియోలను దృష్టిలో పెట్టుకుని ఆలోచిస్తే.. ఆమెను వెంటాడుతున్న వ్యక్తికి భయపడి ఆమె నీటి ట్యాంకులోకి వెళ్లి ఉండవచ్చని భావించారు. కానీ, అలాంటి వ్యక్తులెవరూ సీసీటీవీ కెమేరాకు చిక్కలేదు. కానీ, ఆమె దేన్నో చూసి భయపడటం ఒక్కటే స్పష్టంగా తెలుస్తోంది. దీంతో కొందరు ఆమెను ఆత్మ వెంటాడి ఉండవచ్చని అంటున్నారు.ఎలిసాను ఆఖరిసారి చూసిన వ్యక్తి కాటీ ఆర్పాన్, ఆయన ఆ హోటల్ పక్కన ఉన్న బుక్ స్టోర్ యజమాని. ఆమె తన బుక్ స్టోర్‌కు రావడం చూశానని, తన ఇంట్లోవారి కోసం కొన్ని పుస్తకాలు, మ్యూజిక్ సీడీలను కొనుగోలు చేసిందని పోలీసులకు తెలిపాడు. ఈ నేపథ్యంలో ఆమె ఆత్మహత్య చేసుకోడానికి అవకాశాలైతే లేవని నిర్ణయానికి వచ్చారు. కానీ, ఆమె డిప్రెషన్ కోసం మందులు వాడుతోందని, వాటి వల్ల మతిస్థిమితం కోల్పోయి ఇలా చేసి ఉంటుందా అనే కోణంలోనూ ఆలోచించారు.ఎలిసా బైపోలార్ డిజార్డర్‌తో బాధపడుతోందని, దాని నుంచి బయటపడేందుకు ఆమె కొన్ని మందులు తీసుకొనేందని పోస్టుమార్టం రిపోర్టులో పేర్కొన్నారు. చనిపోయిన రోజు ఆమె ఎలాంటి మద్యం, డ్రగ్స్ తీసుకోలేదని స్పష్టం చేశారు. దీన్ని మరింత లోతుగా అన్వేషించిన నిపుణులు.. ఆమె తన మానసిక స్థితిని కంట్రోల్‌లో ఉంచే మందును చనిపోయే రోజు తీసుకుని ఉండకపోవచ్చని, దానివల్లే ఆమె ఎవరో తనని వెంటాడుతున్నట్లు భావించి లిఫ్టులో దాక్కోడానికి ప్రయత్నించి ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆమె హోటల్ నీటి ట్యాంకుల మీదకు ఎక్కి నీటిలోకి దూకి ఉండవచ్చని, పైకి రాలేక అందులోనే మునిగి చనిపోయి ఉండవచ్చని తెలిపారు. దీంతో లాస్ ఏంజెల్స్ కోర్టు ఇది కనీవినీ ఎరుగని కేసు అని పేర్కొంది.

# పేటలో వైభవంగా సీతారాముల పల్లకి సేవ



**నారాయణఖేడ్** పెద్ద శంకరం పేట. శ్రీరామనవమి ఉత్సవాల లో పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలో రామాలయం నుండి పట్టణ పురవీధుల గుండా సీతారాముల పల్లకి సేవ వైభవంగా నిర్వహిస్తు న్నారు. మంగళవారం ఉత్సవా లలో భాగంగా రామాలయం నుండి పట్టణ పురవీధుల గుండా ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిపై సీత రామ లక్ష్మణుల ఆంజనేయ స్వామి విగ్రహాల నుంచి భక్తులు భజనలు కీర్తనలు చేస్తూ పలికి సేవ నిర్వహించారు. మహిళలు భక్తులు సీతారాముల పల్లకి సేవకు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు బాధ్యులు రాగం సిద్దేశ్వర్ కందుకూరి రవీందర్ అన్నారం సత్యనారాయణ అనిల్ సాయిలు సుభాష్ గౌడ్ అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు రుణ లక్ష్యాన్ని చేరుకోవాలి

### ఆర్బీఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లక్ష్మీశ్రావ్య




**(మెదక్):** బ్యాంకర్లు నిర్దేశించిన రుణ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆర్బీఐ అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మీశ్రావ్య అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అల్లాదుర్గం, రేగోడ్, టేక్మాల్, పెద్దశంకరంపేట మండలాలకు చెందిన పలు బ్యాంకర్లతో పాటు ఐకెపి సిబ్బంది. వ్యవసాయ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. యువతకు, మహిళలకు, రైతులకు, ప్రజలకు సంభందించిన రుణాలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ, ఇతర రుణాలను సక్రమంగా అందించా లని సూచించారు. రుణాల మంజూరుతో పాటు రికవరీ కూడా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్డీఎం బాపూజీ,ఎంపీడీఓ క్రాంతికుమార్,ఎస్బీఐ మేనేజర్ చైతన్య, యూనియన్ బ్యాంకు మేనేజర్ వెంకటేశం, ఏఓలు కృష్ణ, రాజేశ్, ఏపియంలు, సీసీలు పాల్గొన్నారు.

# పురపాలక సంఘ బకాయి వసూళ్లకు మోసగాళ్లు వస్తున్నారు తస్మా జాగ్రత్త..




**సూర్యాపేట** సూర్యాపేట వ్యాపార, వాణిజ్య సంస్థల వారికీ తెలుపునది ఏమనగా మున్సిపాలిటీ ట్రేడ్ లైసెన్స్ లకు సంబంధిచిన కొంత మంది గుర్తు తెలియని వారు ట్రేడ్ లైసెన్స్ బకాయి ఉన్నట్లు అట్టి బకాయిని వెంటనే చెల్లించమని ఫోన్ చేసి స్కానర్స్ ఫోటోలు పంపి వెంటనే చెల్లించమని మెస్సెజ్ లు పెట్టు చున్నారు, ఎవరు కూడ అలాంటి మెస్సెజ్ లకు రెస్పాన్స్ కావొద్దు అని తెలియజేయండము జరిగింది.మరియు మీ వొద్దకు వొచ్చే మా మున్సిపల్ వార్డు అధికారులకు ట్రేడ్ లైసెన్స్ చెల్లించ గలరు, ట్రేడ్ లైసెన్స్ విషయంలో ఎలాంటి సమాచారం కావాలి అన్న మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ యాదగిరి సెల్ నెంబర్ 955006127 ను సంప్రదించగలరు..ఇట్లు మొరిశెట్టి నివేదిత లక్షాధి ఛైర్పర్సన్ సియేచ్. హన్మంత రెడ్డి.కమీషనర్ సూర్యాపేట మున్సిపాలిటీ

# నాన్ వెజ్ కంటే 1000 రెట్ల ప్రోటీన్ దీనిలో దాగి ఉంది.. ఈ విషయం చాలా మందికి తెలియదు

ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా యువతలో ఎముకల సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయి. ఇవి కేవలం కీళ్ల నొప్పి, కండరాల పట్టేయడం వంటి వాటికే పరిమితం కాకుండా, ఎముకల సాంద్రత తగ్గడానికి కూడా దారితీస్తున్నాయని వైద్యులు తెలుగుపుతున్నారు. ఈ సమస్యలన్నింటికీ మూలకారణం జీర్ణవ్యవస్థలో ఏర్పడే లోపాలేనట.కీళ్ల నుండి వచ్చే శబ్దాలు, కండరాల పట్టేయడం వంటివి సాధారణంగా గ్యాస్ట్రిక్ సమస్యల వల్లే వస్తాయట. మనం తినే ఆహారంలో కొంత భాగం జీర్ణం కాకపోవడం వల్ల శరీరంలో "వాతం" లేదా గ్యాస్ పేరుకు పోతుందని, ఇది కండరాలు, కీళ్లలో బిగుతుగా మారి, నొప్పిని కలిగేలా చేస్తాయట. ఈ వాతం బయటకు వెళ్ళినప్పుడు కీళ్లలో శబ్దాలు వస్తాయని, ఇది జీర్ణక్రియ సరిగా లేదనే దానికి సంకేతవ ని వైద్యులు చెప్తున్నారు.ఆధునిక వైద్య విధానాలు తరచుగా విటమిన్ డి, బి12 లోపాలు వంటి సమస్యలకు సప్లిమెంట్లను సూచిస్తాయని, అయితే ఇది తాత్కాలిక పరిష్కారం మాత్రమే. మూలకారణమైన జీర్ణవ్యవస్థను సరిదిద్దకపోతే సమస్య మళ్లీ వస్తుంది.జీర్ణక్రియను మెరుగు పరచుకోవడానికి మొదట ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండాలి. ఎందు కంటే అవి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడతాయి. కేవలం ఉడకబెట్టిన కూరగాయలను మాత్రమే తీసుకోవడం ద్వారా జీర్ణవ్యవస్థకు విశ్రాంతిని ఇవ్వవచ్చు.ఉదయం పూట భారీ ఆహారం తీసుకోవచ్చు. మధ్యాహ్నం సులభంగా జీర్ణమయ్యే కూరగాయలు తినాలి. రాత్రిపూట ఘనమైన ఆహారాన్ని పూర్తిగా మానేసి, కూరగాయల సూప్‌లు, పండ్ల రసాలు వంటి ద్రవ పదార్థాలను మాత్రమే తీసుకోవాలి. రాత్రి పూట ఫైబర్ అధికంగా ఉండే ఘన పదార్థాలు జీర్ణం కావడం కష్టం కాబట్టి, పల్ప్ తీసివేసిన సూప్‌లు, రసాలు ఉత్తమమని తెలుపుతున్నారు నిపుణు లు300 గ్రాముల చిక్కుడుకాయలో అత్యధిక ప్రోటీన్, ఫైబర్ ఉంటాయని, ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, ఎముకల సాంద్రతను పెంచుతుందని, కిడ్నీ సమస్యలను కూడా తగ్గిస్తుందని నిపుణులు తెలుపుతున్నారు. ఇది ఔషధంలా పనిచేస్తుందని ఆయన తెలిపారు.మంచి జీర్ణవ్యవస్థ తో, శరీరానికి అవసరమైన విటమిన్‌లు, ప్రోటీన్‌లు, కాల్షియం అన్నీ సమృద్ధిగా అంది, ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. విటమిన్ డి, బి12 వంటి లోపాలు రాకుండా నిరోధించ బడతాయి.సరైన అవగాహనతో ఎలాంటి మందులు వాడకుండానే ఆరోగ్యంగా ఉండవచ్చు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి







### జిల్లా కలెక్టర్ హరిత

**మార్చి:** 24 వైద్యం కొరకు వచ్చేవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిస్టరు, మందుల నిల్వల గదిని, ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి వైద్యం కొరకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సమయపాలన, అనుమతి, లేకుండా గైర్ హాజరు అయ్యే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించి విద్యార్థుల హాజరు పట్టిక, మెను పట్టిక, సరుకుల నిల్వల గది,వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని మెను ప్రకారం పెట్టాలన్నారు. విద్యాలయ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన బోధనను అందించి, విద్యార్థుల ఆరోగ్యం పై దృష్టి సారించాలని





విద్యార్థులకు అర్థమయ్యే పద్ధతిలో బోధించాలన్నారు. అంతకుముందు మండలంలోని బొంబాయి గూడా గ్రామంలో గల ఆదర్శ అంగన్వాడి కేంద్రాన్ని, ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అంగన్వాడి ఉపాధ్యాయు రాలిని ఎంతమంది గర్భిణీ స్రీలు వున్నారు. వారిలో డెలివరీకి ఎంతమంది ఉన్నారు. వారికి క్రమం తప్పకుండా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని ఉపాధ్యాయురాలిని ఆదేశించారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా శ్యాం, మామ్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎంపీ యు పి ఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు రిజిస్టరును పరిశీలించారు. విద్యార్థులు 100% పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మెను ప్రకారం అందించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే పద్దతిలో బోధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థు లు,వైద్య సిబ్బంది,అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి చే జారీ చేయునైనది.

# క్షయ (టీబీ)ను జిల్లా నుంచి పూర్తిగా నిర్మూలించి టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు

**సూర్యాపేట మార్చి 24:** ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో క్షయ వ్యాధి నిర్మూలన పై గాంధీ పార్క్ నుండి ప్రభుత్వ వైద్య కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జెండా ఊపి ప్రారంభించారు.. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ, సామాజిక వ్యాప్తి జరగకుండా ఉండేందుకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పూర్తిస్థాయి నిర్ధారణ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్నీ పరికరాలు, పూర్తి స్థాయి చికిత్స తగిన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రూ.20 లక్షల వ్యయంతో మొబైల్ ఎక్స్ రే మిషన్ కొనుగోలు చేసి వాటి ద్వారా జనవరి 2025నుండి జిల్లా వ్యాప్తంగా 52, 901 మందికి టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందని వీరిలో 1741 మందికి రోగ నిర్ధారణ కాగా 1356 మందికి చికిత్స పూర్తి అయిందని ప్రస్తుతం 385మందికి చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. 21 గ్రామ పంచాయితీలను టీబీ ముక్తి గ్రామ పంచాయితీలుగా గుర్తించడం జరిగిందని జిల్లాలో కొత్త కేసులు నమోదవకుండా






21 నుండి 100 టిబి ముక్తి జిపిలుగా, టిబి ముక్తి మండలాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు టిబి వారియర్ లుగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో అవగాహన, అనుమానితులకు పరీక్షలు నిర్వహించి లక్ష్య సాధన చేరిన పిహెచ్సీ లకు రూ.లక్ష ప్రోత్సాహకాన్ని, జిల్లాలోని మూడు టీబీ యూనిట్ల అభివృద్ధి కొరకై రూ.3లక్షల చొప్పున కలెక్టర్ ప్రకటించారు. అనంతరం టిబి ముక్తి జీపీలుగా తీర్చిదిద్దిన సర్పంచులను, గ్రామ కార్యదర్శులను, వైద్య సిబ్బందిని ప్రశంసా పత్రాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, ప్రస్తుత ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసిద్, డాక్టర్ నాజియా తబస్సుమ్, హెచ్వోడిలు డాక్టర్ గురు రాజు, డాక్టర్ ఈశ్వరమ్మ, డాక్టర్ శ్రీకాంత్ భట్, డాక్టర్ జనార్ధన్, పల్మనాలజిస్ట్ డాక్టర్ వెంకట పాపిరెడ్డి, డిప్యూటీ డియంహెచ్ఓలు డాక్టర్ జి చంద్రశేఖర్, డాక్టర్ మాధవ్ కుమార్, ఆర్డిఓ వేణు మాధవ్, వైద్యాధికారులు, ఇతర వైద్య సిబ్బంది. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిలో పది మందికి ఒక రోజు కమ్యూనిటీ సర్వీస్ పనిష్మెంట్ మరియు జరిమానా

### ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు తనిఖీలు పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

**సూర్యాపేట జిల్లా** మద్యం సేవించి వాహనాలు నడిపిన పది మందికి ఒక రోజు కమ్యూనిటీ సర్వీస్ పనిష్మెంట్ మరియు జరిమానా సూర్యాపేట కోర్టు విధించినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం తెలిపారు. సూర్యాపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన పది మందిని ఈరోజు 24-03-2026 నాడు కోర్టులో హాజరుపర్చగా పది మందికి ఒక రోజు కమ్యూనిటీ సర్వీస్ పనిష్మెంట్ మరియు అందరికి కలిపి రూ.15,000/-




జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి గోపు రజిత తీర్పు వెల్లడించినట్లు ఎస్సై తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ, గారి ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.పోలీసులు చేసే వాహన తనిఖీలు ప్రజల ప్రాణరక్షణ కోసమే అని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు....

# ఒంటెల నానోబాడీలతో డెంగ్యూకు చికిత్స.. కనుగొన్న శాస్త్రవేత్తలు..

దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల్లో డెంగ్యూ ఒకటి. ప్రతి ఏడాది లక్షలాది మంది ఈ వ్యాధికి గురవుతున్నారు. World Health Organization ప్రకారం ఇటీవల దశాబ్దాల్లో డెంగ్యూ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. చాలా మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో డెంగ్యూ నివారణకు మెరుగైన చికిత్సలు, టీకాలు అభివృద్ధి చేయడానికి శాస్త్రవేత్తలు తీవ్రంగా పరిశోధనలు కొనసాగిస్తున్నారు. ఇలాంటి సమయంలో Indian Institute of Science Education and Research Mohali పరిశోధకులు డెంగ్యూ వ్యాధి నివారణలో ఒక కొత్త ఆశాకిరణాన్ని కనుగొన్నారు. ఒంటెల శరీరంలో ఉత్పత్తి అయ్యే ప్రత్యేక యాంటీబాడీలు, అంటే నానోబాడీలు డెంగ్యూ వైరస్‌ను నిరోధించే సామర్థ్యం కలిగి ఉన్నాయని వారి అధ్యయనం సూచిస్తోంది. భవిష్యత్తులో ఈ నానోబాడీలు చికిత్సలు, టీకాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే అవకాశముంది. ఒంటెల యాంటీబాడీలు మనుషుల యాంటీబాడీలతో పోలిస్తే నిర్మాణ పరంగా భిన్నంగా ఉంటాయి. ఇవి చాలా చిన్న పరిమాణంలో ఉండటంతో పాటు అధిక స్థిరత్వాన్ని కలిగి ఉంటాయి. ఈ కారణంగా సాధారణ యాంటీబాడీలు చేరలేని వైరస్ భాగాలను కూడా ఇవి లక్ష్యంగా చేసుకోవచ్చు. జీవశాస్త్రంలో అసాధారణ వ్యవస్థలను అధ్యయనం చేయడం ద్వారా వైద్యరంగంలో కొత్త మార్గాలు తెరుచుకుంటాయని ఈ పరిశోధన మరోసారి రుజువు చేసింది.ఇన్‌ఫెక్షన్ మార్గాలను అడ్డుకునే సామర్థ్యం..ఒంటెల నుంచి పొందిన నానోబాడీలు డెంగ్యూ వైరస్ నాలుగు ప్రధాన రకాలపై ప్రభావవంతంగా పనిచేస్తాయని గుర్తించారు. ఇది డెంగ్యూ టీకా అభివృద్ధిలో ఒక పెద్ద సవాలుగా ఉన్న అంశం కావడంతో ఈ పరిశోధనకు ప్రాధాన్యత పెరిగిందని చెప్పవచ్చు. డెంగ్యూ వైరస్ నాలుగు వేర్వేరు రకాలుగా ఉండటం వల్ల ఒక రకానికి వచ్చిన రోగనిరోధక శక్తి మరో రకానికి పనిచేయదు. ఈ కారణంగా సమగ్ర రక్షణ కలిగిన టీకా తయారు చేయడం ఇప్పటివరకు కష్టంగా మారింది. అయితే ఒంటెల నానోబాడీలు వైరస్ ప్రోటీన్లకు బలంగా కట్టుబడి, ఇన్ఫెక్షన్ మార్గాలను అడ్డుకునే సామర్థ్యం చూపించడం ఆశాజనకంగా భావిస్తున్నారు. సాధారణ యాంటీబాడీలకు భిన్నంగా ఒంటెలు హెవీ-చైన్ యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తాయి. వీటి యాంటీజెన్‌ను గుర్తించే భాగాన్ని నానోబాడీ అంటారు. ఇవి చిన్న పరిమాణం, అధిక స్థిరత్వం, కఠిన పరిస్థితుల్లో కూడా పనిచేసే లక్షణాలు కలిగి ఉండటం వల్ల వైద్య పరిశోధనలో ఎంతో విలువైనవిగా భావిస్తున్నారు. డెంగ్యూ వ్యాధి ప్రధానంగా ఈడెస్ ఈజిప్టి దోమల ద్వారా వ్యాపిస్తుంది. ఇది సాధారణ జ్వరంగా ప్రారంభమై, తీవ్రస్థాయిలో డెంగ్యూ హీమరాజిక్ ఫీవర్, డెంగ్యూ షాక్ సింద్రోమ్ వంటి ప్రమాదకర పరిస్థితులకు దారి తీస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది సుమారు 390 మిలియన్ కేసులు నమోదవుతున్నాయి. వీటిలో దాదాపు 100 మిలియన్ కేసుల్లో లక్షణాలు కనిపిస్తాయి.యాంటీ వైరల్ చికిత్సలలో కీలక పాత్ర పోషించే అవకాశం..ప్రస్తుతం డెంగ్యూ చికిత్స ప్రధానంగా లక్షణాల నియంత్రణపైనే ఆధారపడి ఉంది. జ్వరం, డీహైడ్రేషన్, రక్తస్రావం వంటి సమస్యలను నియంత్రించడం ద్వారా రోగిని కాపాడే ప్రయత్నం జరుగుతుంది. టీకాలు ఉన్నప్పటికీ అన్ని రకాల వైరస్‌లపై సమగ్ర రక్షణ ఇవ్వలేకపోవడం వల్ల కొత్త పరిష్కారాల కోసం పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే నానోబాడీలు ఇతర వైరస్‌లపై కూడా ప్రభావవంతంగా పనిచేసిన ఉదాహరణలు ఉన్నాయి. ముఖ్యంగా జూఎ×ఱ-19 కు కారణమైన ూూ=ూ-జశీఎ-2 వైరస్‌ను నిరోధించడంలో ఒంటెల నానోబాడీలు ఉపయోగపడినట్లు గత పరిశోధనలు నిరూపించాయి. ఇవి వైరస్ ప్రోటీన్లకు గట్టిగా కట్టుబడి, మనిషి శరీర కణాలకు వైరస్ సోకకుండా అడ్డుకుంటాయి. ల్యాబ్‌లలో సులభంగా తయారు చేయగలగడం, అవసరానికి అనుగుణంగా మార్చుకోవడం వంటి లక్షణాల వల్ల నానోబాడీలు భవిష్యత్తు యాంటీవైరల్ చికిత్సలలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. డెంగ్యూ విషయంలో కూడా ఇవి వైరస్ పెరుగుదల, వ్యాప్తిని అడ్డుకునే విధంగా ఉపయోగపడవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.సమర్థవంతమైన టీకాలను రూపొందించే అవకాశం..ఈ పరిశోధన భవిష్యత్తులో డెంగ్యూ టీకా అభివృద్ధిపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. నానోబాడీలు గుర్తించిన వైరస్ లక్ష్యాలను ఆధారంగా చేసుకుని మరింత సమర్థవంతమైన టీకాలను రూపొందించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ పరిశోధన ఇంకా ప్రారంభ దశలోనే ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మనుషులపై ఉపయోగించే ముందు ల్యాబ్ పరీక్షలు, జంతువులపై ప్రయోగాలు, క్లినికల్ ట్రయల్స్ వంటి దశలను పూర్తి చేయాలి. ఈ ప్రక్రియకు కొన్ని సంవత్సరాలు పట్టే అవకాశం ఉంది. ఆధునిక ఇమ్యూనాలజీ రంగంలో అసాధారణ జీవ వ్యవస్థలపై పరిశోధనలు పెరుగుతున్నాయి. పాముల విషం నుంచి లామాల యాంటీబాడీలు వరకు, ప్రకృతిలోని ప్రత్యేక అణువులు కొత్త ఔషధాల అభివృద్ధికి దోహదపడుతున్నాయి.

# అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- గుడ్లు తూకం వేసి పరిశీలన
- అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు
- గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్ ,మార్చి24 :** నాగర్‌కర్నూల్ మండలంలోని తూడుకుర్తి గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా చిన్నారులకు అందిస్తున్న గుడ్లు,బాలామృతం ఇతర పౌష్టికాహార సామగ్రిని పరిశీలించారు.కాలం చెల్లిన వాటి తేదీలను స్వయంగా చెక్ చేసి గడువు ముగిసేలోపు వినియోగించుకోవాలని సిబ్బందికి సూచించారు. కలెక్టర్ గుడ్లను స్వయంగా తూకం వేసి తూకం తక్కువగా ఉన్న గుడ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించవద్దని స్పష్టంగా ఆదేశించారు.వంటగది వంట సామగ్రిని పరిశీలించి,గర్భిణీలు,చిన్నారులకు అందిస్తున్న ఆహారం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పోషక విలువలు కలిగిన ఆహారం అందించడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల కోసం ఉన్న ఆట వస్తువులను పరిశీలించిన కలెక్టర్,కేంద్రంలో ఉన్న పిల్లలు,గర్భిణీల సంఖ్యపై ఆరా తీశారు. అవసరమైన ఆట వస్తువులు ఇంకా ఉంటే ఏర్పాటు చేయాలని తెలిపారు. చిన్నారులు చదివి వినిపించిన పద్యాలు,పాటలను కలెక్టర్ ఆసక్తిగా విన్నారు.పిల్లల అభివృద్ధికి విద్యతో పాటు ఆటలు,సృజనాత్మక కార్యకలాపాలు కూడా అవసరమని,అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలు నాణ్యతతో ఉండేలా సిబ్బంది అంకితభావంతో పని చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు అప్రజాస్వామికం

- ఉద్యోగ క్యాలెండర్,ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేసిన దారమోని గణేష్




**నాగర్ కర్నూల్ ,మార్చి24 :** ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ కల్వకుర్తి యూత్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్,బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బుషిపాకుల రామకృష్ణ,బిఆర్ఎస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఐల శేఖర్ గౌడ్,బిఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు వీరాపాకుల నాగరాజు,కంతం రవి లను అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.
మొన్నటి రాష్ట్ర బడ్జెట్లో నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం ఎన్నికల సమయంలో 6 గ్యారెంటీ లలో మహిళా యువతకు ఇస్తామని స్కూటీలను బడ్జెట్ కేటాయింపు జరగకపోవడం పట్ల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పైన యువత అసహనాన్ని వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్వి రాష్ట్ర పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా అడ్డుకోవడం విడ్డూరం.అదేవిధంగా రాష్ట్రంలో వేల కోట్లు పేరుకుపోయిన విద్యార్థుల ఫీజు బకాయిలకు బడ్జెట్లో అంతంత మాత్రం కేటాయించడం పట్ల కళాశాలల యాజమాన్యం అధ్యాపకులు తీవ్ర ఒత్తిడికి లోనవడంతో విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందక విద్యకు దూరమవుతున్నటువంటి సందర్భాన్ని ప్రశ్నిస్తూ అసెంబ్లీ ముట్టడి చేయడం కోసం వెళ్ళే కల్వకుర్తి బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కల్వకుర్తి యూత్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్,బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బుషిపాకుల రామకృష్ణ,బిఆర్ఎస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఐల శేఖర్ గౌడ్,బిఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు వీరాపాకుల నాగరాజు,కంతం రవి లను కల్వకుర్తి పోలీసు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.

# శ్రీరామ నవమి సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

- శ్రీ రామనవమి,పట్టాభిషేక మహోత్సవానికి విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు
- కలగకుండా పటిష్టమైన చర్యలు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం, మార్చి 24 :** ఈ నెల(మార్చి) 27,28 తారీఖులలో భద్రాచలంలో జరగనున్న శ్రీరామనవమి,పట్టాభిషేక మహోత్సవానికి ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.ఇందులో భాగంగానే పార్కింగ్ స్థలాలు,కళ్యాణ మంటపం,సెక్టార్లు మరియు లడ్డూ,తలంబ్రాల కౌంటర్ల వద్దకు భక్తులు సులభంగా కనుగొని అక్కడికి చేరుకునే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒక కోడ్ ను మరియు ఆన్లైన్ లింకును రూపొందించడం జరిగిందని తెలిపారు. ఆన్లైన్ లింకు ద్వారా రామనవమి మరియు పట్టాభిషేక మహోత్సవ తేదీలలో భద్రాచలంలో భక్తులు సులభంగా వారు చేరుకోవాల్సిన స్థలాలకు చేరుకోవచ్చని తెలిపారు.అదేవిధంగా సుమారుగా 2000 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరుగుతుందని తెలిపారు.కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు వారికి సహకరించగలరని కోరారు.అదే విధంగా ఆ రెండు రోజులు పాటు భక్తులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసు వారు విధించే ఆంక్షలకు భద్రాచలం పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ విచారణ చేపట్టాలి అక్రమ వెంచర్ పై చర్యలు అవసరం



**హుస్నాబాద్ మార్చి 24 :** ఇటీవల ఒక పత్రికలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయ్యిందని వచ్చిన కథనం నేపథ్యంలో సంబంధిత భూమిపై తక్షణమే సమగ్ర విచారణ జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వానికి చెందిన భూమి అయితే అది మున్సిపల్ లేదా రెవెన్యూ శాఖ ఆధీనంలో ఉండాలి గానీ, ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉండటం పట్ల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.అదే భూమిపై అనుమతి లేకుండా ఒక వ్యక్తి వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్లు అమ్ముతున్నట్లు సమాచారం. ఆ వెంచర్‌కు మున్సిపల్ అనుమతులు తీసుకున్నాడా? తీసుకున్నట్లయితే మున్సిపల్ నిబంధనల ప్రకారం సరైన విధంగా అనుమతులు ఇచ్చారా? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.
అనుమతులు లేకుండా లేఔట్ అభివృద్ధి చేసి ప్లాట్లు విక్రయిస్తుంటే, మున్సిపల్ అధికారులు ఎందుకు ముందస్తుగా నోటీసులు జారీ చేయలేదు? అనేది కూడా ప్రశ్నగా మారింది. అనుమతులు ఉన్నాయంటూ ప్రజలను నమ్మించి అడ్వాన్స్‌లు తీసుకుంటున్నట్లు తెలిసిన నేపథ్యంలో సాధారణ ప్రజలు మోసపోకుండా ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉంది. కాబట్టి, సంబంధిత భూమిపై పూర్తి స్థాయి విచారణ జరిపి, అక్రమంగా ప్లాట్లు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఇప్పటికే ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలకు న్యాయం చేయాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# హుస్నాబాద్ డిపో కీలక నిర్ణయం రాత్రి ప్రయాణానికి ఊతం


- డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు




**సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ :** హుస్నాబాద్ ,పరిసర ప్రాంత ప్రయాణికులకు తెలియజేయునది ఏమనగా ప్రయానికుల కోరిక మేరకు హుస్నాబాద్ డిపో బస్సు రాత్రి 9.00 గంటలకు హన్మకొండ నుండి హుస్నాబాద్ కి ఏర్పాటు చేశామని, ఈ బస్సు ఖశ్రీతీఘుఎఎ ఆపరేట్ అవుతుందని,కావున ప్రయాణికులందరు ఈ బస్సు సౌకార్యాన్ని వినియోగించుకోగలరని హుస్నాబాద్ డిపో మేనేజర్ తెలియజేశారు . అలాగే కరీంనగర్ నుండి రాత్రి 10 గంటలకు మరియు సిద్దిపేట్ నుండి చివరి బస్సు రాత్రి 9.30 గంటలకు హుస్నాబాద్ కి కలదు. అలాగే గత 20 రోజుల ముందు హుస్నాబాద్ నుండి ఆదిలాబాద్ కు 03 సర్వీస్లు సౌకర్యం ఉంది. ఆ సర్వీస్ల టైమింగ్ ఈ క్రింద తెలియజేయడమైనది.హుస్నాబాద్ నుండి ఉదయం 8.20, 13.10 మరియు 15.30 గంటలకు బయలుదేరుతుంది .అలాగే ఆదిలాబాద్ నుండి ఉదయం. 5.30,8.00 మరియు 17.00 గంటలకు మూడు బస్సులు కలవు.వీటితో పాటుగా భద్రాచలం కి గతంలో ఒక బస్ నైట్ సర్వీస్ ఉండగా ఇప్పుడు మరొక అదనపు బస్సును ఉదయం 5 గంటలకు హుస్నాబాద్ నుండి బయలుదేరు విధంగా ఏర్పాటు చేయడమైనది.కాబట్టి ఈ యొక్క అవకాశాన్ని హుస్నాబాద్ మరియు పరిసర ప్రాంత ప్రయాణికులు వినియోగించుకోగలరు అని హుస్నాబాద్ డిపో మేనేజర్ తెలియజేశారు.

# వేసవి కాలంలో అధికమయ్యే జీర్ణ సమస్యలు.. ఈ పండ్లను తింటే మేలు జరుగుతుంది..

వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు పొట్ట ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. వేడి కారణంగా శరీరం త్వరగా డీహైడ్రేషన్‌కు గురవడం, జీర్ణక్రియ మందగించడం వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీజనల్ పండ్లను ఆహారంలో చేర్చుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా భారతదేశంలో వాతావరణం, ఆహారపు అలవాట్లు, జన్యు లక్షణాల ఆధారంగా ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితి భిన్నంగా ఉండటంతో పొట్ట సమస్యలు మరింత పెరుగుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం దేశంలో ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్, ఆమ్లత్వం (ఆసిడిటీ), మలబద్ధకం వంటి జీర్ణ సంబంధిత సమస్యలు విస్తృతంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఉష్ణమండల ప్రాంతాల్లో నివసించే ప్రజలు హీట్ స్ట్రోక్, డీహైడ్రేషన్, హీట్ స్ట్రెస్ వంటి సమస్యలకు ఎక్కువగా గురవుతున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో గట్ (జీర్ణాశయ) ఆరోగ్యాన్ని కాపాడటానికి సరైన ఆహారపు మార్పులు కీలకంగా మారాయి. ఇలాంటి సమయంలో కొన్ని వేసవి పండ్లు గట్ ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. వేసవికాలంలో ఆహారంలో చేర్చుకోదగిన వివిధ రకాల పండ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.పుచ్చకాయ, బొప్పాయి, మామిడి..
వేసవిలో తీసుకోదగిన ముఖ్యమైన పండ్లల్లో పుచ్చకాయ ఒకటి. ఇది నీటితో ఎక్కువగా నిండి ఉంటుంది కనుక శరీరాన్ని త్వరగా చల్లబరుస్తుంది. పుచ్చకాయలోని తెల్లని పొరలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే ఇందులో ఉండే లైకోపీన్, విటమిన్ సి వంటి పోషకాలు శరీరానికి రక్షణ ఇస్తాయి. అలాగే బొప్పాయి కూడా పొట్ట ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులో ఉన్న పెపైన్, కైమోపైన్ అనే ఎంజైములు ప్రోటీన్ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఇది గట్ బ్యాక్టీరియా సమతుల్యతను కాపాడటంలో సహాయపడుతుంది. జీర్ణ సమస్యలతో బాధపడేవారికి బొప్పాయి మంచి ఔషధంగా పని చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. మామిడి కూడా వేసవిలో గట్ ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో ఒకటి. ఇందులో ఉన్న ఫైబర్, పాలీఫినాల్స్ గట్‌లో మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. అయితే మామిడిని పరిమితంగా తీసుకోవడం అవసరం. అధికంగా తీసుకుంటే రక్తంలో చక్కెర పెరగడం, జీర్ణ సమస్యలు రావడం వంటి ప్రమాదాలు ఉన్నాయని వైద్యులు సూచిస్తున్నారు.
అరటి, పైనాపిల్..వేసవిలో గట్ ఆరోగ్యానికి అత్యంత ఉపయోగకరంగా ఉండే పండ్లలో అరటి ఒకటి. ఇందులో సమృద్ధిగా ఉండే పొటాషియం, ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. అరటిపండును నిరంతరం తీసుకోవడం వల్ల గట్ బ్యాక్టీరియా సమతుల్యత మెరుగవుతుంది. అలాగే దీర్ఘకాలిక జీర్ణ సమస్యలను తగ్గించడంలోనూ ఇది సహాయపడుతుంది. అదేవిధంగా అనాస( పైనాపిల్) లో ఉండే బ్రోమెలైన్ అనే ఎంజైమ్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కలిగి ఉండి గట్‌లో చెడు బ్యాక్టీరియాను తగ్గిస్తుంది. వేసవిలో తాజా



అనాసను తీసుకోవడం ద్వారా శరీరానికి చల్లదనం లభిస్తుంది. ఇటువంటి పండ్లు వేసవిలో పొట్ట ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, వేసవి కాలంలో గట్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సీజనల్ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. సరైన నీరు, పోషకాహారం, తగిన జాగ్రత్తలతో పొట్ట సమస్యలను తగ్గించుకోవచ్చునని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు వేసవిలో శరీరాన్ని కాపాడే ముఖ్యమైన ఆయుధంగా మారుతాయని వైద్యులు సూచిస్తున్నారు.

# నిరంతర యజ్ఞంలా సీఎం కప్

**తెలంగాణ మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తాం**
**క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తాం**
**రాష్ట్ర స్థాయి ముగింపు వేడుకల్లో క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి**





**హైదరాబాద్,మార్చి24:** తెలంగాణ మట్టి లోని మాణిక్యాల క్రీడా ప్రతిభను సానపెట్టేందుకే సీఎం కపూర్ పోటీ నిర్వహించామని ఇది ఒక నిరంతర కార్యక్రమంలో గా కొనసాగిస్తామని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఎల్బీ ఇండోర్ స్టేడియంలో రెండవ విడత సీఎం కప్ పోటీల ముగింపు ఉత్సవాలు రాష్ట్ర స్థాయి వివరాలు ఛాంపియన్షిప్ టీమ్లకు ప్రొసీల బహుకరణ మంగళవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న మట్టిలో మాణిక్యాలను గుర్తించేందుకే రెండు విడతలుగా సీఎం క పోటీలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఒక నిరంతర పక్రియ లాగా దీనిని ప్రతి సంవత్సరం కొనసాగిస్తామని తెలిపారు. క్రీడల్లో విజయం సాధించాలంటే కేవలం ప్రభుత్వ ప్రోత్సాహం మాత్రమే క్రీడాకారులకు కృషి పట్టుదల ఉండాలని అప్పుడు మాత్రమే క్రీడాకారులు చాంపియన్లుగా తీర్చిదిద్దబడతారని తెలిపారు.యువ క్రీడాకారులకు సైనా నెహ్వాల్ వంటి క్రీడాకారుల జీవితం స్ఫూర్తి కావాలని ఆయన అన్నారు.÷ఖఎం క పోటీలో పాల్గొన్న క్రీడాకారుల ప్రతించి వారికి స్పోర్ట్స్ స్కూల్లో అకాడమీ లలో అవసరమైతే ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు.

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ క్రీడా ప్రతిభ గుర్తింపు కొరకే సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఇది నిరంతరం జరిగే పక్రియ లాగా ముందుకు వెళ్తామని తెలిపారు. ÷-రమశిక్షణ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు. ÷ాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు, ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం కప్ పోటీల విజయవంతంలో క్రీడా సంఘాల భాగస్వామ్యం ఎంతో ఉందని, ఎన్నో ప్రభుత్వ శాఖలు విభాగాలు సహకారం వల్లనే పోటీలు విజయవంతంగా కొనసాగాయని తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి మాట్లాడుతూ, సీఎం క పోటీలలో దాదాపు 5 లక్షల 40 వేల మంది క్రీడాకారులు ఆ÷-లనైన్లో నమోదు చేసుకోగా, వారి సంపూర్ణ సమాచారాన్ని క్రీడా అవసరాలకు అనుగుణంగా క్రోడీకరిస్తున్నామని తెలిపారు. వరాల్ ఛాంపియన్ గా అదిలాబాద్ గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా రాష్ట్రస్థాయి ఐదుఅంచల్లో కొనసాగిన ఈ పోటీల్లో అది ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జట్టు ఓవరాల్ ఛాంపియన్ గా నిలబడగా, రెండో స్థానంలో రంగారెడ్డి జిల్లా మూడో స్థానంలో కరీంనగర్ జిల్లా నిలిచాయి. విజేతలకు మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి సైనా నెహ్వాల్ సోని బాలాదేవిలు ట్రోఫీలు అందజేశారు. సీఎం కప్ పోటీల విజయవంతంకి కృషిచేసిన వివిధ ప్రభుత్వ ప్రైవేటు సంస్థలకు స్పోర్ట్స్ అథారిటీ ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికలను బహూకరించింది. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల డివైఎస్ఓ లు, క్రీడా సంఘాల ప్రతినిధులు స్పోర్ట్స్ అథారిటీ కోచులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిడే మహిళల టోర్నమెంట్‌కు దూరం

**● వైదొలగుతున్నట్లు హంపి పోస్ట్**




**విజయవాడ,మార్చి24:** భారత చెస్ క్రీడాకారిణి కోనేరు హంపి కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతిష్టాత్మకమైన ఫిడే మహిళల క్యాండిటేట్స్ టోర్నమెంట్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. యుద్ధం కారణంగా భద్రతపై ఆందోళనగా ఉందని, బాంబుల మోతల మధ్య చెస్ పై శ్రద్ధ పెట్టడం సాధ్యం కాదని వాపోయింది. ఇదివరకే టోర్నీ వేదికపై అసంతృప్తి వ్యక్తం చేసిన హంపి చివరకు టోర్నీని బాయ్ కాట్ చేస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించింది. 'చాలా సమయం ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నాను. ఫిడే మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్ నుంచి । వైదొలుగుతున్నా. వ్యక్తిగత భద్రత, సురక్షితంగా ఉండడం కంటే ఏ ఈవెంట్ ముఖ్యమైనది కాదు. భరోసా నిర్వాహకులు కల్పించినప్పటికీ ప్రస్తుతం అక్కడి పరిస్థితుల్లో నేను సురక్షితంగా ఉంటానని అనిపించడం లేదు. ఈ నిర్ణయం బాధతో కూడినదే. కానీ, తప్పనిసరిగా తీసుకో వాల్సి వచ్చింది. నేను నా నిర్ణయానికి కట్టుబడి ఉన్నాను' అని హంపి తన పోస్ట్లో వెల్లడించింది. దుబాయ్లో చిక్కుకొని ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్ షిప్ పోటీలకు బ్యాడ్మింటన్ స్టార్÷ువి సింధు దూరంగా ఉండగా.. కోనేరు హంపి సైతం మెగా ఈవెంట్ నుంచి వైదొలిగింది. మార్చి 28 నుంచి ఫిడే మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. హంపి వైదొలగడంతో ఆమె స్థానంలో ఉక్రెయిన్ అమ్మాయి అన్నా ముజిచుక్ క్యాండిడేట్స్ టోర్నీకి ఎంపికైంది. అయితే.. టోర్నీలో ఆడనందుకు హంపి పై భారీ జరిమానా పడింది. నిబంధనల ప్రకారం టోర్నీని బాయ్కట్ చేసినందుకు ఆమె భారత కరెన్సీలో రూ.1.50కోట్లు జరిమానా పడే ఛాన్స్ ఉంది.



# దక్షిణాఫ్రికా పర్యటనకు టీమిండియా మహిళా జట్టు ప్రకటన

త్వరలో దక్షిణాఫ్రికాలో భారత మహిళల జట్టు పర్యటించనుంది. ఈ పర్యటనలో ఆతిథ్య దక్షిణాఫ్రికాతో భారత మహిళలు 5 మ్యాచ్ల టీ20 సిరీస్ ఆడనున్నారు. ఏప్రిల్ 17న ఈ సిరీస్ ప్రారంభం కానుంది. కాగా.. ఈ సిరీస్‌లో పాల్గొనే భారత మహిళా జట్టును బీసీసీఐ ప్రకటించింది.ఇక 15 మంది సభ్యులు గల బృందానికి హర్మన్ ప్రీత్ కౌర్ నాయకత్వం వహించనుంది. వైస్ కెప్టెన్‌గా స్మృతి మంధాన వ్యహరించనుంది. ఆల్‌రౌండర్ అనుష్క శర్మకు తొలిసారి జాతీయ జట్టులో చోటు దక్కింది. అలాగే కాష్వీ గౌతమ్ టీ20 అరంగ్రేటానికి సిద్ధమైంది. ఇటీవల ఆసీస్‌తో సిరీస్‌కు ఎంపికైన వైష్ణవి శర్మ, స్నేహ్ రాణా, జి.కమలినీ, అమన్‌జోత్ కౌర్‌లకు దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు చోటు దక్కలేదు. **దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌కు టీమిండియా ఉమెన్స్ టీమ్ ఇదే..** హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన, షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ , రిచా ఘోష్, అరుంధతి రెడ్డి , రేణుకా ఠాకూర్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి, శ్రేయాంక పాటిల్, కష్వీ గౌతమ్, భారతీ ఫుల్మాలి, ఉమా ఛెత్రి, అనుష్క శర్మ.

# తిలక్ వర్మ ముంబై ఇండియన్స్ పెద్ద దిక్కు

**● టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్**



ఐపీఎల్ చరిత్రలో ఐదు టైటిల్స్ నెగ్గిన తొలి జట్టు ముంబై ఇండియన్స్ ). తొలి ఐదేళ్లలో ఒక్క టైటిల్ కూడా నెగ్గని ముంబై.. 2013లో తొలిసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఆ తర్వాత 2015, 2017, 2019, 2020లలో మరో నాలుగు టైటిల్స్ నెగ్గింది. ఈ ఐదు టైటిల్స్ కూడా రోహిత్ శర్మ కెప్టెన్సీలోనే రావడం విశేషం. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ సమీపిస్తున్న తరుణంలో జట్ల బలాబలాలు, ఆటగాళ్ల ప్రదర్శనపై విశ్లేషణలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ముంబై ఇండియన్స్ జట్టు గురించి చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ముంబై జట్టులో రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ వంటి దిగ్గజ బ్యాటర్లు ఉన్నప్పటికీ, రాబోయే సీజన్‌లో ఆ జట్టుకు అత్యుత్తమ బ్యాటర్‌గా మరో ప్లేయర్‌ను ఎంపిక చేశాడు. తన యూట్యూబ్ ఛానెల్‌లో ఐపీఎల్ 2026 అంచనాల గురించి మాట్లాడుతూ అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముంబై ఇండియన్స్ జట్టులో ఎంతోమంది మ్యాచ్ విన్నర్లు ఉన్నారని, కానీ తిలక్ వర్మ ఒక 'కంప్లీట్ ప్యాకేజీ' అని ఆయన కొనియాడారు. "చాలామంది రోహిత్ శర్మ విధ్వంసం గురించి లేదా సూర్యకుమార్ యాదవ్ 360 డిగ్రీల ఆట గురించి మాట్లాడుకుంటారు. కానీ నా దృష్టిలో ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ తరఫున అత్యధిక పరుగులు చేసే ఆటగాడిగా, అత్యంత ప్రభావ వంతమైన బ్యాటర్‌గా తిలక్ వర్మ నిలుస్తాడు" అని అశ్విన్ పేర్కొన్నారు. తిలక్ వర్మ గత కొన్ని సీజన్ల నుండి ముంబై ఇండియన్స్ జట్టులో కీలక సభ్యుడిగా ఎదిగారు. ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఆడుతూ జట్టును ఆదుకోవడంలో తిలక్ చూపించే పరిణతి అద్భుతమని అశ్విన్ విశ్లేషించారు. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై జట్టులో మిడిల్ ఆర్డర్‌కు తిలక్ వర్మ వెన్నెముకగా మారాడని, అతడి బ్యాటింగ్ శైలి జట్టుకు అవసరమైన సమతుల్యతను ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ అద్భుతమైన ఆటగాళ్లు అనడంలో సందేహం లేదని, అయితే తిలక్ వర్మ ఇన్నింగ్స్‌ను నిర్మించే తీరు, అవసరమైనప్పుడు గేర్ మార్చి భారీ షాట్లు ఆడే సామర్థ్యం అతడిని ప్రత్యేకంగా నిలబెడతాయని అశ్విన్ వివరించారు. ముఖ్యంగా స్పిన్నర్లను ఎదుర్కో వడంలో తిలక్ వర్మకు ఉన్న పట్టు, మైదానం నలుమూలలా బంతిని తరలించే టెక్నిక్ అతడికి అదనపు బలాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. 2022లో ముంబై ఇండియన్స్ జట్టులోకి ప్రవేశించినప్పటి నుండి తిలక్ వర్మ వెనక్కి తిరిగి చూడలేదు.

# ఎడ్వర్డ్స్ స్థానంలో డేవిడ్ పేన్



సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ 2026కి ముందు కీలక నిర్ణయం తీసుకుంది. గాయంతో ఈ సీజన్ ప్రారంభానికి ముందే తప్పుకున్న ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ స్థానంలో మరో పేసర్‌ను తీసుకుంది. ఎడ్వర్డ్స్ స్థానంలో ఇంగ్లాండ్ సీనియర్ బౌలర్ డేవిడ్ పేన్‌ను తీసుకుంది. ఈ విషయాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. 35 ఏళ్ల డేవిడ్‌ను సన్‌రైజర్స్ 1.5 కోట్లకు దక్కించుకుంది. ఇంగ్లాండ్ తరుపున డేవిడ్ కేవలం ఒకే ఒక వన్డే మ్యాచ్ ఆడాడు. అయితే.. టీ20 ఫార్మాట్‌లో డేవిడ్‌కి అపారమైన అనుభవం ఉంది. 233 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 8.03 ఎకానమీతో 304 వికెట్లు పడగొట్టాడు. ఇటీవల బిగ్ బాష్ లీగ్‌లోనూ డేవిడ్ అద్భుతమైన ప్రదర్శన చేశాడు. ఆరు మ్యాచ్‌ల్లో 11 వికెట్లు పడగొట్టి తన జట్టు పెర్త్ స్కార్చర్స్ టైటిల్ అందుకోవడంలో డేవిడ్ కీలక పాత్ర పోషించాడు. ఫైనల్ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సైతం అందుకున్నాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో 18 పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు తీశాడు. ఇక ఐపీఎల్ 2026 మార్చి 28న ప్రారంభం కానుంది. కాగా.. ఆరంభ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తలపడనుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం ఈ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది.

# ఆటగాళ్లకు రికీ పాంటింగ్ దిశానిర్దేశం



ఐపీఎల్ 2026 వేట మొదలైంది. గత సీజన్‌లో తృటిలో చేజారిన టైటిల్‌ను ఈసారి ఎలాగైనా ముద్దాడాలని పంజాబ్ కింగ్స్కంకణం కట్టుకుంది. ఈ క్రమంలోనే జట్టు కొత్త హెడ్ కోచ్, ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ రంగంలోకి దిగారు. చండీగఢ్ వేదికగా జరుగుతున్న ప్రాక్టీస్ క్యాంప్‌లో చేరిన పాంటింగ్, అడుగు పెట్టడమే ఆలస్యం ఆటగాళ్లకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. నెట్స్‌లో కేవలం బంతులు విసరడం, బ్యాట్ ఊపడం మాత్రమే సరిపోదని, మానసికంగా, శారీరకగా యుద్ధానికి సిద్ధం కావాలని కుండబద్దలు కొట్టారు. మార్చి 31న న్యూ చండీగఢ్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో పంజాబ్ కింగ్స్ తన తొలి మ్యాచ్ ఆడబోతుంది. ఈ నేపథ్యంలో రికీ పాంటింగ్ ఆటగాళ్లకు దిశానిర్దేశం చేశారు. "కేవలం నెట్స్‌లో సమయం గడపడం వల్ల ఎలాంటి ప్రయోజనం అనేది ఉండదు. టెక్నికల్ గా, ఫిజికల్ గా, అంతకంటే ముఖ్యంగా మెంటల్ గా మ్యాచ్‌కి సిద్ధంగా ఉండాలి" అని ఆయన తేల్చి చెప్పారు. ట్రైనింగ్ సెషన్లు అంటే కేవలం అలవాటు కోసం చేసేవి కాదని, మనల్ని మనం ఒక విజేతగా మలచుకునే సమయం అని గుర్తు చేశారు. జట్టులో ఐక్యత ఉంటేనే అద్భుతాలు జరుగుతాయని గతేడాది ప్రదర్శనను ఉదాహరణగా చూపారు. క్రికెట్‌లో తప్పులు చేయడం సహజమని, కానీ పక్కా ప్రణాళికతో ఆడటం ముఖ్యమని పాంటింగ్ ప్లేయర్లకు హితబోధ చేశారు. ఎవరైనా క్యాచ్ వదిలేయవచ్చు లేదా బౌలర్ వైడ్ బాల్ వేయవచ్చు, అంత మాత్రాన కంగారు పడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ఒక ఆటగాడు తన గేమ్ ప్లాన్ మీద నమ్మకంతో ఉండి, సరైన ఆలోచనతో ఆడుతున్నప్పుడు పొరపాట్లు జరిగితే అది పెద్ద సమస్య కాదని ఆయన అభిప్రాయపడ్డారు. టోర్నమెంట్ ఫలితాల మీద ఒత్తిడి పెంచుకోకుండా, ప్రతి రోజూ అనుసరించే పద్ధతి మీద దృష్టి పెడితే సక్సెస్ ఆటోమేటిక్ గా వస్తుందని పాంటింగ్ భరోసా ఇచ్చారు. గత ఐపీఎల్ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ఫైనల్ వరకు దూసుకెళ్లింది. కానీ, నిర్ణయాత్మక పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) చేతిలో కేవలం 6 పరుగుల తేడాతో ఓడిపోయింది.



# రూ. 15 వేల కోట్లకు అమ్ముడైన రాజస్థాన్ రాయల్స్!


రాజస్థాన్ రాయల్స్ అమ్మకం ప్రక్రియ ఎట్టకేలకు పూర్తయింది. కల్ సోమాని నేతృత్వంలోని కన్సార్టియం 1.63 బిలియన్ డాలర్లకు జట్టును కొనుగోలు చేసింది. ఈ క్రమంలో 1 బిలియన్ డాలర్లకు అమ్ముడైన తొలి ఐపీఎల్ జట్టుగా ఆర్ఆర్ నిలిచింది. కల్ సోమాని కన్సార్టియానికి వాల్‌మార్ట్ కుటుంబానికి చెందిన అమెరికన్ వ్యాపారవేత్త రాబ్ వాల్టన్, అలాగే ఎంఎఫ్ఎల్ జట్టు డెట్రాయిట్ లయన్స్‌లో మెజారిటీ వాటాలు కలిగిన హాంప్ కుటుంబం నుంచి ఆర్థిక మద్దతు లభించింది. ఐపీఎల్ చరిత్రలోనే ఇది అత్యంత ఖరీదైన డీల్. ఈ డీల్‌తో రాజస్థాన్ రాయల్స్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఫ్రాంచైజీగా నిలవనుంది.ఐపీఎల్ 2026 ముగిసిన తరువాత కొత్త యాజమాన్యం బాధ్యతలను స్వీకరించనుంది. గతంలో సంజీవ్ గోయెంకాకు చెందిన ఆర్‌పిఎస్‌జి గ్రూప్ లక్నో సూపర్ జెయింట్స్‌ను 940 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయగా.. టొరెంట్ గ్రూప్ గుజరాత్ టైటాన్స్‌లో 67 శాతం వాటాను 575 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. అమెరికాకు చెందిన పారిశ్రామికవేత్త అయిన సోమాని ఇప్పటివరకు రాజస్థాన్ రాయల్స్‌లో మైనారిటీ వాటాను కలిగి ఉన్నారు.

## ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన మోహన్‌లాల్



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ తన వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా తన పేరు, గొంతు, ఫోటోలు, సంతకం లేదా తన నటనకు సంబంధించిన ప్రత్యేకమైన హావభావాలను వాణిజ్య ప్రయోజనాల కోసం ఏ ఒక్కరూ వాడుకోకుండా చూడాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించి తన రూపాన్ని మార్చడం , తన గొంతును అనుకరిస్తూ తప్పుడు ప్రకటనలు చేయడం వంటివి తన గౌరవానికి భంగం కలిగిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిజిటల్ ఎ÷-లాట్‌ఫారమ్‌లు, అనామక వ్యక్తులు తన 'మోహన్ లాల్' అనే బ్రాండ్‌ను అక్రమంగా వాడుకోకుండా వెంటనే స్టే ఇవ్వాలని ఆయన న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అయితే జస్టిస్ జ్యోతి సింగ్ నేతృత్వంలోని బెంచ్ ఈ పిటిషన్‌ను విచారించనుంది. గతంలో బాలీవుడ్ దిగ్గజాలు అమితాబ్ బచ్చన్, అనిల్ కపూర్, సోనాక్షి సిన్హాతో పాటు టాలీవుడ్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ కూడా తమ ఇమేజ్ దుర్వినియోగం కాకుండా ఇదే తరహాలో ఢిల్లీ హైకోర్టు నుండి రక్షణ పొందిన విషయం తెలిసిందే. కోర్టు గనుక మోహన్ లాల్‌కు అనుకూలంగా తీర్పునిస్తే, ఆయన అనుమతి లేకుండా ఆయన బొమ్మలతో టీ-షర్టులు అమ్మడం, మీమ్స్‌లో వాణిజ్య ప్రకటనలు జోడించడం లేదా ఆయన గొంతుతో ఎఐ వీడియోలు సృష్టించడం వంటివి చట్టరీత్యా నేరాలుగా పరిగణించబడతాయి. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'దృశ్యం 3' సినిమా కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

## పెద్ది టీజర్ కోసం అభిమానుల ఆసక్తి



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది' పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో చరణ్ రఫ్ అండ్ మాస్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇటీవల విడుదలైన ఈ సినిమా రెండో సింగిల్ 'రై రై రా రా' సోషల్ మీడియాలో సంచలనం సృష్టించగా.. ముఖ్యంగా రామ్ చరణ్ ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. మరోవైపు ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం గచ్చిబౌలి స్టేడియంలో క్రూషియల్ షెడ్యూల్‌తో బిజీగా ఉంది చిత్ర యూనిట్. నాలుగు రోజుల పాటు ఈ షెడ్యూల్ షూటింగ్ జరగనుందని సమాచారం. ఇక పెద్ది సినిమా నుంచి టీజర్ రిలీజ్‌కు రెడీ అవుతున్నారు మేకర్స్. అఫీషియల్ కన్ఫర్మేషన్ లేకపోయినా, రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27న పెద్ది టీజర్ విడుదలయ్యే అవకాశం ఉంది. అయితే, చరణ్ బర్త్ డేకి మరో మూడు రోజుల సమయం మాత్రమే ఉంది. కానీ, ఇప్పటి వరకు పెద్ది టీమ్ నుంచి టీజర్ గురించి ఎలాంటి అప్డేట్ లేదు. మెగాభిమానులు మాత్రం ఈసారి తమ అభిమాన హీరో బర్త్ డేని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకోబోతున్నారు. మార్చి 26 సాయంత్రం నుంచి హైదరాబాద్ శిల్పకళా వేదికలో గ్రాండ్ ఈవెంట్ ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు రామ్ చరణ్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని గ్రాండ్ సక్సెస్ చేయడానికి సిద్ధమవుతున్నారు. పెద్ది చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా.. నార్త్ అమెరికాలో మార్చి 26 నుంచి అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. ఇక్కడి నుంచి పెద్ది సౌండ్ గట్టిగా ఉంటుందని నమ్ముతున్నారు

## అట్లీ-అల్లు అర్జున్ కాంబోపై భారీ అంచనాలు సోషల్ మీడియాలో లయన్ పోస్టర్‌పై ఆసక్తి



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు మాస్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ఎఎ22'పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా సౌత్‌తో పాటు నార్త్ ఇండియాలోనూ భారీ హైప్‌ను క్రియేట్ చేసింది. అయితే ఇప్పటివరకు ఈ చిత్రానికి సంబంధించిన ఎలాంటి అధికారిక ప్రమోషనల్ కంటెంట్ విడుదల చేయకుండా మేకర్స్ గట్టి సీక్రసీని మెయింటైన్ చేస్తున్నారు. ఇటీవల అట్లీ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన లయన్ పోస్టర్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆ పోస్టర్‌లో సింహం ముఖం రెండు వేర్వేరు భాగాలుగా కనిపించడం విశేషం. దీనితో సినిమాలో అల్లు అర్జున్ డ్యూయల్ రోల్‌లో కనిపించనున్నారా? లేక ఒక క్లిష్టమైన, మల్టీ-లేయర్డ్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారా? అన్న సందేహాలు అభిమానుల్లో మొదలయ్యాయి. అట్లీ పోస్టర్‌కు జతచేసిన 'నీలా ఎవరూ ఉండలేరు, అదే నీ శక్తి' అనే క్యాప్షన్ మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇది హీరో పాత్రలో ఉన్న విభిన్న కోణాలను సూచిస్తోందని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ సుమారు రూ.600 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తోంది. ఈ స్థాయి వ్యయంతో రూపొందుతున్న ఈ సినిమా భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలిచే అవకాశముంది. అల్లు అర్జున్ ఇప్పటికే పాన్-ఇండియా స్టార్‌గా తన స్థాయిని నిరూపించుకోగా, అట్లీ తన మాస్ కమర్షియల్ టేకింగ్‌తో వరుస విజయాలు అందుకున్న దర్శకుడు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో, ట్రేడ్ వర్గాలు ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు పెట్టుకున్నాయి. బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని భావిస్తున్నారు. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ 8న ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ విడుదల చేసే అవకాశముందని సమాచారం.

దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, అభిమానులు మాత్రం ఆ తేదీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే అట్లీ షేర్ చేసిన లయన్ పోస్టర్ నిజంగానే అల్లు అర్జున్ పాత్రపై హింట్ ఇస్తుందా? లేక ఇది కేవలం ఆసక్తి రేకెత్తించే ప్రమోషనల్ స్టాటజీనా? అన్నది తెలియాలంటే టీజర్ రిలీజ్ వరకు వేచి చూడాల్సిందే.

## విశాఖలో నటి శ్రుతి హాసన్ సందడి..




విశాఖపట్నంలో నటి శ్రుతి హాసన్ సందడి చేశారు. ఓ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను ఆమె ప్రారంభించారు. ఇక, తమ అభిమాన నటి షోరూం ప్రారంభోత్సవానికి రావడంతో ఆమెను చూసేందుకు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. షోరూం ప్రారంభోత్సవం అనంతరం శ్రుతి హాసన్ అభిమానులతో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో శ్రుతి హాసన్‌తో పాటు ఎమ్మెల్యేలు సి.హెచ్. వంశీ కృష్ణ, వి. రామకృష్ణ బాబు కూడా పాల్గొన్నారు.

## డెతడి గ్లింప్స్.. ఘనీ భాయ్ ఎనర్జీతో ఆకట్టుకున్న ఆశిష్!

దిల్ రాజు.. శిరీష్ కలిసి కొత్తగా డెతడి అనే సినిమా తీసుకొస్తున్నారు. ఈ సినిమాలో యంగ్ హీరో ఆశిష్ నటిస్తున్నారు. ఆయన ఇప్పటికే రౌడీ బాయ్స్, లవ్ మీ సినిమాలతో గుర్తింపు పొందారు. ఈ సినిమాతో ఆదిత్య రావు గంగసాని దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కథ హైదరాబాద్ నేపథ్యంలో సాగుతుంది. నగర సంస్కృతి, జీవన శైలి, ఉత్సాహాన్ని ఈ సినిమా చూపించబోతోంది. ఈరోజు ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ విడుదలైంది. ఇది చూసిన ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి పెరిగింది. గ్లింప్స్‌లో ప్రధాన పాత్ర ఘనీ భాయ్ (ఘన్ను భాయ్)ను ఒక స్ట్రీట్ డ్రమ్ ఆర్టిస్ట్ గా పరిచయం చేశారు. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో జరిగే పండుగలు, వేడుకల్లో డ్రమ్స్ వాయిస్తూ అందరిని అలరిస్తూ ఉంటాము అని హీరో డైలాగులు చెబుతూ స్టైల్ గా నరుస్తూ కనిపించారు.ఘనీ భాయ్.. నా పేరు.. సుమారు ఏడు కిలోల బరువు ఉన్న డ్రమ్స్ మోసుకుంటూ గంటల పాటు ఆగకుండా ప్రదర్శన ఇస్తూ ఉన్న నా మొహం లో చిరునవ్వు చెరగదు," అంటూ.. హీరో డైలాగులు హైలైట్ గా నిలిచాయి . ఈ పాత్రలో ఆశిష్ చాలా బాగా నటించారు. అతని రఫ్ లుక్, గడ్డం, స్టైల్ పాత్రకు సరిగ్గా సరిపోయాయి. ఆయన బాడీ లాంగ్వేజ్, హైదరాబాద్ స్లాంగ్ మాట్లాడే విధానం సహజంగా అనిపించింది. ఇక చివరిలో బ్యాండ్ వాళ్ళం కదా అన్న గట్టిగా వాయిస్తాము అన్న డైలాగ్ కూడా హైలెట్గా నిలిచింది. ! దర్శకుడు ఆదిత్య రావు గంగసాని కొత్తవాడైనా కథను బాగా చూపించినట్టు ఈ చిన్న గ్లిమ్స్ చూస్తే అర్థమవుతుంది. విజువల్స్ చాలా కలర్‌ఫుల్‌గా, ఎనర్జీతో కనిపిస్తున్నాయి. ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ మరియు దిల్ రాజు ప్రొడక్షన్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నాయి. ప్రసన్న కుమార్ బెజవాడ కథ, మాటలు బలంగా రాశారు. జునైద్ కుమార్ సంగీతం డ్రమ్స్ బీట్‌తో మంచి ఉత్సాహాన్ని ఇవ్వబోతోంది. ఈ గ్లింప్స్ లాంచ్ కూడా గ్రాండ్‌గా జరిగింది. 500కి పైగా డ్రమర్స్ కలిసి లైవ్‌లో ప్రదర్శన ఇచ్చారు. ఆ ఈవెంట్ మొత్తం ఎనర్జీతో నిండిపోయింది. డెతడి ఒక కలర్‌ఫుల్, ఎనర్జీతో నిండిన సినిమా అవుతుందని అనిపిస్తోంది. త్వరలో "జాతర" ప్రారంభమవుతుందని మేకర్స్ చెప్పడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది.




## జాన్వీ.. టాలీవుడ్ లో ఇలా..

టాలీవుడ్ లో అతిలోక సుందరిగా చిరస్థాయిగా నిలిచిన శ్రీదేవి రేంజ్ కు ఆమె కుమార్తె, యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ చేరుకుంటుందా? అనే చర్చ ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఒకప్పుడు తెలుగు సహా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీని తన అందం, అభినయంతో శాసించిన శ్రీదేవి వారసత్వాన్ని జాన్వీ కపూర్ కొనసాగించగలదా అనే ప్రశ్న అభిమానుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. శ్రీదేవి 1970లో మా నాన్న నిర్దోషి చిత్రంతో తెలుగు తెరకు పరిచయమై, 1978లో వచ్చిన పదహారేళ్ల వయసుతో స్టార్ డమ్ అందుకున్నారు. అనంతరం ఆమె వెనక్కి తిరిగి చూసుకోకుండా వరుస విజయాలతో టాప్ ప్లేస్ లో నిలిచారు. తెలుగులో దాదాపు 100కి పైగా చిత్రాల్లో నటించిన ఆమె.. నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు వంటి దిగ్గజాల సరసన సందడి చేశారు. చిరంజీవి, నాగార్జున, వెంకటేష్ సహా పలువురు సీనియర్ స్టార్ హీరోలతో నటించి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆమె నటించిన జగదేక వీరుడు అతిలోక సుందరి, వేటగాడు, ప్రేమాభిషేకం, కార్తీక దీపం, క్షణం క్షణం వంటి చిత్రాలు ఆమెను టాప్ ప్లేస్ కు చేర్చాయి. ఇక ఇప్పుడు జాన్వీ కపూర్ తన కెరీర్‌ను అదే స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. ఆ విషయంపైనే ఇప్పుడు చర్చ జరుగుతోంది. బాలీవుడ్ లో ఇప్పటికే తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఇప్పుడు టాలీవుడ్ పై పూర్తి దృష్టి సారించినట్లు అర్థమవుతోంది. తెలుగులో ఆమె తొలి చిత్రం దేవర కాగా.. అందులో జూనియర్ ఎన్టీఆర్ సరసన నటించి మంచి గుర్తింపు అందుకుంది. డెబ్యూతో హిట్ కూడా సాధించారు. ఇప్పుడు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న పెద్ది చిత్రంలో కూడా జాన్వీ హీరోయిన్ గా ఎంపిక కావడం విశేషం. దేవర షూటింగ్ లోనే ఆఫర్ రావడం గమనార్హం.పెద్ది మూవీ ఇప్పుడు విడుదలకు సిద్ధమవుతుండగా, టాలీవుడ్ లో ఆమెకు అవకాశాలు మరింత పెరగనున్నట్లు తెలుస్తోంది. అయితే జాన్వీ కపూర్ భవిష్యత్తులో మరిన్ని పాన్ ఇండియా స్టార్ హీరోలతో పని చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ముఖ్యంగా అల్లు అర్జున్, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో నటించాలని ఆమె ఆసక్తి చూపుతున్నట్లు సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతోంది. ఇప్పటికే అల్లు అర్జున్ తో ఓ ప్రాజెక్ట్ పై చర్చలు జరుగుతున్నాయని, దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న చిత్రంలో జాన్వీ కనిపించనుందని టాక్ వినిపిస్తోంది.



Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com